RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: బులకమర్రి రాంరెడ్డి

LGTV

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,199 | పేజీలు -12 | శుక్రవారం - 14 - ఆగష్టు - 2026 | వెల రూ.2/-



## కేసీఆర్ పేరుందని పథకాలను పక్కన పెట్టడం బాధాకరం

- ప్రభుత్వాలు మారినా... సంక్షేమ పథకాలను కొనసాగించడమే నిజమైన పరిపాలన లక్షణం
- భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్
- "అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. వైఎస్ హయాంలో ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను భారాస అధికారంలోకి వచ్చాక రద్దు చేయలేదు
- వెంకటేశం కుటుంబానికి రూ.3 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్‌ను అందిస్తున్న కేటీఆర్

# కాంగ్రెస్ ఉన్నంతకాలం సెక్యులర్ వర్గాలకు మనుగడ

## హిందూ, ముస్లింలను రెండు కళ్లలా కాంగ్రెస్ చూస్తోంది

- "రాష్ట్రంలో మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ ఇచ్చింది
- గుజరాత్‌లో మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేసి చూపాలని సవాల్ విసిరాం
- బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 నియామకాల ఊసే లేదు
- గత ప్రభుత్వం ఆర్ఎంపీ వైద్యుడిని పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో సభ్యుడిని చేసింది



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ ఉన్నంతకాలం దేశంలో సెక్యులర్ వర్గాలకు మనుగడ ఉంటుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హిందూ, ముస్లింలను రెండు కళ్లలా కాంగ్రెస్ చూస్తోందని చెప్పారు. నగరంలోని కొమురం భీమ్ ఆదివాసీ భవన్‌లో మైనారిటీస్ మిగతా 2 లో

## బంగ్లాదేశ్‌లో కరెంట్ కష్టాలు.. భారత్ సహకారం కోరిన పొరుగుదేశం



- బంగ్లాదేశ్‌లో తీవ్ర విద్యుత్ సంక్షోభం
- గ్రామీణ ప్రాంతాల్లో 10 గంటల వరకు కరెంట్ కోతలు
- రాత్రి 8 గంటలకే దుకాణాలు మూసివేయాలని ప్రభుత్వ ఆదేశం



## శ్రీరామకుంట వైకుంఠధామాన్ని ఆహ్లాదకరమైన పార్కు తరహాలో తీర్చిదిద్దుతున్నాం: హరీశ్ రావు

- సిద్దిపేట శ్రీరామకుంట వైకుంఠధామం పనులను పర్యవేక్షించిన హరీశ్
- పనులు జరుగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన మాజీ మంత్రి
- సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశం

# ప్రపంచ టాప్ 5 నగరాల్లో ఒకటిగా అమరావతిని తీర్చిదిద్దుతాం

## ఇది ఆరంభం మాత్రమే.. గ్రాఫిక్స్ అన్నవాళ్ల కళ్లు తెరిపించేలా అమరావతి

- అమరావతిలో సీడ్ యాక్సెస్ రోడ్ ప్రారంభోత్సవం
- హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు
- రాజధాని నిర్మాణానికి ఐదు కీలక సూత్రాలను ప్రకటించిన ముఖ్యమంత్రి
- భూములిచ్చిన రైతుల త్యాగాన్ని కొనియాడిన చంద్రబాబు
- మూడు రాజధానుల విధానంతో గత ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని విమర్శ
- 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని స్ఫూర్తిదాయకంగా జరుపుకోవాలని ప్రజలకు పిలుపు




అమరావతి: మూడు రాజధానుల పేరుతో గత ప్రభుత్వం ఆడిన 'మూడు ముక్కల ఆట'తో అమరావతి, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు పూర్తిగా విధ్వంసానికి గురయ్యాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసెంబ్లీలో అమరావతికి సంపూర్ణ మద్దతు తెలిపి, 30 వేల ఎకరాలు అవసరమని చెప్పిన ఆనాటి ప్రతిపక్ష నేత, అధికారంలోకి వచ్చాక మాట మార్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిలో కీలకమైన సీడ్ యాక్సెస్ రహదారి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, గత ఐదేళ్లలో అమరావతిపై జరిగిన కుట్రలను, విధ్వంసాన్ని మిగతా 2 లో




## 'సర్' పేరుతో కాల్స్, ఎస్సెమ్మెస్‌లు.. ఓటర్లకు తెలంగాణ సీఈవో హెచ్చరిక

- ఓటరు జాబితా సవరణ పేరుతో జరిగే మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్న సీఈఓ
- ఫారం తిరస్కరణకు గురైందంటూ రూ.5 కట్టాలని మోసపూరిత సందేశాలు
- బ్యాంకు వివరాలు, పాస్‌వర్డ్‌లు చెప్పొద్దని అధికారుల సూచన
- ఎన్నికల సంఘం ఇలాంటి కాల్స్ చేయదని, డబ్బులు అడగదని స్పష్టీకరణ
- అనుమానిత సందేశాలపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి



## ఏనుగులు జీవవైవిధ్యానికి కాపలాదారులు.. వాటి సంరక్షణ ప్రజా ఉద్యమంగా మారాలి

- ప్రపంచ ఏనుగుల దినోత్సవంలో పాల్గొన్న పవన్ కల్యాణ్
- దేశంలో ఏనుగుల రిజర్వుల సంఖ్య 26 నుంచి 33కి పెరిగిందన్న డిప్యూటీ సీఎం
- మానవ-ఏనుగుల సంఘర్షణను అరికట్టేందుకు కర్ణాటక ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నామని వెల్లడి

అమరావతి: ఏనుగులు కేవలం అడవులకే పరిమితం కాకుండా జీవవైవిధ్యానికి కాపలాదారులుగా, దేశ సంస్కృతి, వారసత్వానికి



## పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు చేతబడులు చేయిస్తారా?: సీఎం రేవంత్

హైదరాబాద్: పదేళ్ల బీఆర్ఎస్ .. రెండేళ్ల కాంగ్రెస్ పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. గతంలో ఉన్న పథకాలకు అదనంగా సంక్షేమాన్ని అందిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ కాలనీలో క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల టవర్ల నిర్మాణానికి సీఎం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పేదల రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని.. ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మిగతా 2 లో

## చంచల్‌గూడ స్టీల్ బ్రిడ్జ్‌కు సంగం లక్ష్మీబాయి పేరు పెట్టాలి సీఎం రేవంత్ రెడ్డికి వీహెచ్ లేఖ



- చంచల్‌గూడ నుంచి సంతోష్‌నగర్ వరకు కొత్త స్టీల్ బ్రిడ్జ్
- సంగం లక్ష్మీబాయి సేవలు చరిత్రలో మరువరానివన్న వీహెచ్
- మూడుసార్లు ఎంపీగా గెలిచిన తొలి మహిళగా రికార్డు సృష్టించారని కితాబు

## రాంచీలో అసెంబ్లీ ముట్టడికి యత్నం.. తీవ్ర ఉద్రిక్తత.. 600 మంది విద్యార్థులపై కేసులు నమోదు



- జేపీఎస్సీ, జేఎస్ఎస్సీ పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ విద్యార్థుల ఆందోళన
- పాత అసెంబ్లీ నుంచి కొత్త అసెంబ్లీ వైపు ర్యాలీ

# కూటమి పాలనలో కుట్ర రాజకీయాలు

## రెడ్‌బుక్ రాజ్యాంగంతో వెన్నుపోటు పార్టీ రెచ్చిపోతుంది

- కుట్ర రాజకీయాలు చేస్తూ.. విరూపాక్షిని అరెస్ట్ చేయించారు
- చంద్రబాబు అధికార దుర్వినియోగం చేస్తున్నారు
- చంద్రబాబు డైరెక్షన్‌లో వందల మంది పోలీసులు.. దొంగల మాదిరి విరూపాక్షి ఇంటి కిటికీలను ధ్వంసం చేశారు



కర్నూలు జిల్లా: రెడ్‌బుక్ రాజ్యాంగంతో వెన్నుపోటు పార్టీ రెచ్చిపోతుందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు కూటమి ప్రభుత్వ అక్రమ కేసులో అరెస్టై జైలులో ఉన్న ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షిని ఆయన మిగతా 2 లో



## మోదీ, రాహుల్ గాంధీ సభలో ఉండగా.. పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం!

- ఆరు చరణాల జాతీయ గేయం ఆలాపన
- ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ సహా సభ్యుల హాజరు
- 'వందేమాతరం'కు చట్టబద్ధ రక్షణ వచ్చిన కొద్ది రోజులకే ఘటన
- రాజ్యసభ కూడా 'వందేమాతరం'తోనే ముగింపు
- చివరి రోజు సైతం విపక్షాల నిరసనలు

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## చంచల్‌గూడ స్టీల్ బ్రిడ్జ్‌కు సంగం లక్ష్మీబాయి పేరు పెట్టాలి

హైదరాబాద్: హైదరాబాద్ నగర పరిధిలోని చంచల్‌గూడ నుంచి సంతోష్‌నగర్ వరకు నూతనంగా నిర్మించిన స్టీల్ బ్రిడ్జ్‌కు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, విద్యావేత్త సంగం లక్ష్మీబాయి పేరుతో నామకరణం చేయాలని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి.హనుమంతరావు కోరారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా లేఖ రాశారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో, ఆ తర్వాత సమాజ సేవలో సంగం లక్ష్మీబాయి అందించిన నిరుపమాన సేవలు చరిత్రలో మరపురానివని వీహెచ్ తన లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ నేలకు చెందిన వీరనారిగా, నిజాం నిరంకుశత్వానికి, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా ఉద్యమించడమే కాకుండా, ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలు శిక్ష కూడా అనుభవించారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా అల్వాల్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, ఉప విద్యామంత్రిగా సేవలు అందించారని, మెదక్ స్థానం నుంచి వరుసగా మూడుసార్లు ఎంపీగా గెలిచి పార్లమెంట్‌లో అడుగుపెట్టిన తొలి మహిళగా రికార్డు సృష్టించారని వివరించారు. సైదాబాద్‌లో 'ఇందిరా సేవా సదన్' నెలకొల్పి వేలాది మంది పేద బాలికలకు ఆశ్రయం, విద్య అందించిన మహోన్నత వ్యక్తి ఆమె అని తెలిపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దే విద్యాశాఖ ఉన్నందున, గతంలో విద్యాశాఖ మంత్రిగా సేవలందించిన సంగం లక్ష్మీబాయి పేరును చంచల్‌గూడ - సంతోష్‌నగర్ స్టీల్ బ్రిడ్జ్‌కు నామకరణం చేస్తే ప్రజామోదం లభించడంతో పాటు ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని వీహెచ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విజ్ఞప్తిపై తెలంగాణ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తగిన నిర్ణయం తీసుకోవాలని సీఎంను కోరారు.

### 'సర్' పేరుతో కాల్స్, ఎస్సెమ్మెస్‌లు..

## ఓటర్లకు తెలంగాణ సీఈవో హెచ్చరిక

హైదరాబాద్: ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి గురువారం హెచ్చరించారు. నగదుతో పాటు సున్నితమైన బ్యాంకింగ్ వివరాలను దొంగిలించేందుకు కొందరు మోసపూరిత ఫోన్ కాల్స్, సందేశాలు పంపుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. ఈ నేరగాళ్లు అనుసరిస్తున్న మోసపూరిత విధానాల గురించి సీఈఓ కార్యాలయం సవివరంగా వెల్లడించింది. "ఓటరు గుర్తింపు కార్డులోని వివరాలు, 'సర్' ఫారంలోని వివరాలతో సరిపోలడం లేదని, అందుకే మీ దరఖాస్తు తిరస్కరణకు గురైందంటూ ఓటర్లకు సందేశాలు పంపుతున్నారు. సవరణ కోసం ఒక నంబర్‌కు కాల్ చేయాలని లేదా వాట్సాప్ లింక్‌పై క్లిక్ చేయాలని వారు సూచిస్తున్నారు. ఆ తర్వాత, నామమాత్రంగా రూ.5 చెల్లించాలని కోరుతూ, నెట్ బ్యాంకింగ్, క్రెడిట్/డెబిట్ కార్డుల లాగిన్ వివరాలు, పాస్‌వర్డ్‌లు, సీవీవీ నంబర్లు, ఏటీఎం పిన్‌ల వంటి అత్యంత రహస్య సమాచారాన్ని కాజేసే ప్రయత్నం చేస్తున్నారు" అని సీఈవో వివరించారు. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) కానీ, తెలంగాణ సీఈఓ కార్యాలయం కానీ ఓటర్లకు ఇటువంటి సందేశాలు పంపదని, ఫోన్ కాల్స్ చేయదని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఇటువంటి మోసపూరిత సమాచారాన్ని నమ్మవద్దని, ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత, ఆర్థిక వివరాలను పంచుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరగాళ్ల బారిన పడితే వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పూర్తిగా ఉచితమని, దీనికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేశారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లోనూ ఇటువంటి మోసాలు జరుగుతున్నట్లు నివేదికలు అందుతున్నాయని, ముఖ్యంగా వృద్ధులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే అధికారిక ఈసీఐ ప్లాట్‌ఫారమ్‌లను సంప్రదించాలని లేదా నేరుగా తమ బూత్ స్థాయి అధికారులను కలవాలని అధికారులు సూచించారు.

### శ్రీరామకుంట వైకుంఠధామాన్ని ఆహ్లాదకరమైన

## పార్కు తరహాలో తీర్చిదిద్దుతున్నాం: హరీశ్ రావు

హైదరాబాద్: సిద్దిపేట శ్రీరామకుంట వైకుంఠధామాన్ని సరికొత్త రీతిలో ఒక ఆహ్లాదకరమైన పార్కు తరహాలో తీర్చిదిద్దుతున్నామని మాజీ మంత్రి, స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. సిద్దిపేట పట్టణ పరిధిలోని శ్రీరామకుంట శ్మశానవాటికలో సాగుతున్న సుందరీకరణ పనులను ఆయన ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనుల తీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన... మిగిలిన పెండింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. శ్మశానవాటిక ప్రాంగణంలో పచ్చదనం పెంచేలా మరిన్ని మొక్కలు నాటాలని హరీశ్ సూచించారు. ప్రజల రాకపోకలకు వీలుగా సీసీ రోడ్లు, భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో దహన సంస్కారాల కోసం వచ్చే ప్రజలు వెలుతురు లేక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా... వెంటనే సరైన లైటింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. వీటితో పాటు టాయిలెట్లకు తక్షణమే మరమ్మతులు చేపట్టి శుభ్రత ఉండేలా చూడాలన్నారు. పర్యావరణహిత పద్ధతిలో బయోగ్యాస్ ద్వారా దహన సంస్కారాలు నిర్వహించేలా చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు.

### 'పంచధారల' వారసత్వ సంపదకు ముప్పు.. కేంద్రం జోక్యం చేసుకోవాలి

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని పంచధారల వారసత్వ ప్రాంతం సమీపంలో మైనింగ్ కార్యకలాపాలు జరుగుతున్నాయంటూ వైసీపీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంపై పార్టీ సీనియర్ నేత, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి గురువారం రాజ్యసభలో గళం విప్పారు. ప్రాచీన బౌద్ధ స్థూపాలు, ఆలయాలను పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని, మైనింగ్‌ను వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. మినరల్స్ సవరణ బిల్లు, 2026పై జరిగిన చర్చలో వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. పంచధారలలోని బౌద్ధ క్షేత్రం, పురాతన ధర్మలింగేశ్వర స్వామి ఆలయానికి అతి సమీపంలో మైనింగ్ జరుగుతోందని సభ దృష్టికి తీసుకెళ్లారు. ఆలయ ప్రాంగణం గుండా ప్రవహించే ఐదు సహజ నీటి ప్రవాహాల వల్లే ఆ ప్రాంతానికి 'పంచధారల' అని పేరు వచ్చిందని, ప్రస్తుత మైనింగ్ కార్యకలాపాలతో ఆ పవిత్ర జలధారలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ప్రాంతంలో వెంటనే తనిఖీలు చేపట్టాలని, పర్యావరణ ప్రభావంపై సమగ్ర అధ్యయనం చేయాలని, అన్ని అనుమతులను పునఃపరిశీలించాలని కోరారు. ఈ అధ్యయనాలు పూర్తయ్యే వరకు మైనింగ్‌ను నిలిపివేయాలని ఆయన స్పష్టం చేశారు. ఖనిజ సంపద ప్రజలదని, దాని నిర్వహణలో పారదర్శకత ఉండాలని సుబ్బారెడ్డి అన్నారు. మైనింగ్ విధానాలను రూపొందించేటప్పుడు రాష్ట్రాల ఆదాయానికి, స్థానిక ప్రజల జీవనోపాధికి, పర్యావరణానికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని గుర్తుచేశారు. అంతకుముందు, ఇదే అంశంపై వైసీపీ ఎంపీలు గొల్ల బాబూరావు, గుమ్మ తనూజారాణి, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తదితరులు ఢిల్లీలో కేంద్ర గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. మైనింగ్, బ్లాస్టింగ్ వల్ల పవిత్ర జలధారలు దెబ్బతింటున్నాయని అధికారిక విచారణలో తేలినట్లు వారు మంత్రులకు వివరించారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రులు.. పది రోజుల్లోగా ఒక కేంద్ర బృందాన్ని పంపి మైనింగ్ కార్యకలాపాలను పరిశీలిస్తామని, నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఎంపీ తనూజారాణి తెలిపారు. ఈ వ్యవహారంలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ పాత్రపై సీబీఐ విచారణ జరపాలని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ డిమాండ్ చేశారు. కింది స్థాయి అధికారులను సస్పెండ్ చేస్తే సరిపోదని, అక్రమ తవ్వకాలకు నిబంధనల ప్రకారం సుమారు రూ. 250 కోట్ల జరిమానా విధించాల్సి ఉందని పేర్కొన్నారు. సీఎం రమేశ్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరగాలని ఆయన కోరారు.

### బంగ్లాదేశ్‌లో కరెంట్ కష్టాలు..

## భారత్ సహకారం కోరిన పొరుగుదేశం

ఢిల్లీ: పొరుగు దేశమైన బంగ్లాదేశ్ ప్రస్తుతం తీవ్ర విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. దేశవ్యాప్తంగా, ముఖ్యంగా రాజధాని ఢాకా మినహా ఇతర గ్రామీణ ప్రాంతాల్లో రోజుకు 9 నుంచి 10 గంటల పాటు విద్యుత్ కోతలు అమలవుతున్నాయి. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. విద్యుత్ పొదుపులో భాగంగా రాత్రి ఎనిమిది గంటలకే షాపింగ్ మాల్స్, దుకాణాలు, మార్కెట్లు మూసివేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇంధన కొరతను అధిగమించేందుకు అదనపు డీజిల్ సరఫరా చేయాలని భారత్‌ను అభ్యర్థించింది. దేశంలో విద్యుత్ డిమాండ్ 18,000 మెగావాట్లకు చేరగా, సరఫరా మాత్రం 13,000 మెగావాట్లకే పరిమితమైంది. సహజవాయువు కొరత కారణంగా సుమారు 1,500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. గత నెలలో ఒక టెర్మినల్‌లో సంభవించిన అగ్నిప్రమాదం వల్ల ఎల్ఎన్‌జీ సరఫరాకు తీవ్ర అంతరాయం కలగడం ఈ సంక్షోభానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. దీనికి తోడు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల రెండు ఎల్ఎన్‌జీ నౌకలు కూడా సరుకును అన్‌లోడ్ చేయలేకపోయాయి. మైమెన్‌సింగ్, బరిశాల్, రంగ్‌పూర్, సిల్హెట్ వంటి ప్రాంతాల్లో విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిచోట్ల ఆగ్రహానికి గురైన స్థానికులు విద్యుత్ కార్యాలయాలపై దాడులకు పాల్పడిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. ఈ సంక్షోభం పరిశ్రమలు, రైతులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా రొయ్యల సాగులో ఏరేటర్లు పనిచేయకపోవడంతో రైతులు భారీగా నష్టపోతుండగా, వస్త్ర పరిశ్రమ ఉత్పత్తికి కూడా తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో, ఇండియా-బంగ్లాదేశ్ ఫ్రెండ్‌షిప్ పైప్‌లైన్ ద్వారా అదనపు డీజిల్ పంపాలని బంగ్లాదేశ్ ఇంధన శాఖ మంత్రి ఇక్బాల్ హసన్ మహమూద్ భారత హైకమిషనర్‌ను కోరారు. ప్రస్తుతం ఉన్న ఒప్పందం ప్రకారం భారత్ ఏటా 1,80,000 మెట్రిక్ టన్నుల డీజిల్‌ను బంగ్లాదేశ్‌కు సరఫరా చేస్తోంది.

## కేసీఆర్ పేరుందని పథకాలను పక్కన పెట్టడం బాధాకరం

సిరిసిల్ల: ప్రభుత్వాలు మారినా... గతంలో చేపట్టిన మంచి సంక్షేమ పథకాలను కొనసాగించడమే నిజమైన పరిపాలన లక్షణమని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట మండలాలతోపాటు సిరిసిల్లలో ఆయన విస్తృతంగా పర్యటించారు. తొలుత వీర్నపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. వైఎస్ హయాంలో ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను భారాస అధికారంలోకి వచ్చాక రద్దు చేయలేదు.. ఆరోగ్యశ్రీని మరింత బలోపేతం చేసి కొనసాగించాం. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ పేరుందనే.. 'కంటి వెలుగు', 'కేసీఆర్ కిట్' పథకాలను పక్కనపెట్టడం బాధాకరం. 'కంటి వెలుగు'ను సిరిసిల్ల జిల్లావ్యాప్తంగా "కొనసాగిస్తాం" అని తెలిపారు. సిరిసిల్లలో ఇటీవల మృతిచెందిన నేత కార్మికుడు వెంకటేశం కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చి.. మృతుడి కుమార్తె పేరిట రూ.3 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్ అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... "రాజకీయ లబ్ధి కోసమే హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు స్థానిక కాంగ్రెస్ నాయకులు కుట్రలు పన్నారు. ఇందులో అరెస్టయింది చిన్న నాయకులు, పాత్రధారులు మాత్రమే. దీనివెనుక పెద్ద నాయకుల హస్తముంది. పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా వెంకటేశం కుటుంబానికి న్యాయం చేయాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# ప్రపంచ టాప్ 5 నగరాల్లో ఒకటిగా అమరావతిని తీర్చిదిద్దుతాం




ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసెంబ్లీలో అమరావతికి సంపూర్ణ మద్దతు తెలిపి, 30 వేల ఎకరాలు అవసరమని చెప్పిన ఆనాటి ప్రతిపక్ష నేత, అధికారంలోకి వచ్చాక మాట మార్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిలో కీలకమైన సీడ్ యాక్సెస్ రహదారి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, గత ఐదేళ్లలో అమరావతిపై జరిగిన కుట్రలను, విధ్వంసాన్ని పూసగుచ్చినట్టు వివరించారు.

అసెంబ్లీలో ఒక మాట.. బయట మరో నాటకం

గత ప్రభుత్వ తీరును ఎండగడుతూ చంద్రబాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు. "ఆనాడు అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు, రాజధానికి 30 వేల ఎకరాలు చాలదు, 40-50 వేల ఎకరాలు ఉండాలని ఆనాటి ప్రతిపక్ష నాయకుడు గొంతెత్తారు. తాను కూడా ఇక్కడే ఇల్లు కట్టుకుంటానని నాటకాలు ఆడారు. కానీ, ఎన్నికల్లో గెలిచిన తర్వాత మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేశారు. ఈ చర్య నన్ను తీవ్రంగా బాధించింది" అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ కక్షతోనే అమరావతిని చంపేయాలని చూశారని, ఈ క్రమంలో రైతుల త్యాగాలను అవమానించారని మండిపడ్డారు.

గ్రాఫిక్స్ అన్నవాళ్లే తలదించుకుంటారు

అమరావతి నిర్మాణ ప్రణాళికలను 'గ్రాఫిక్స్' అని ఎగతాళి చేసిన వారిపై చంద్రబాబు తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. "మేము ప్రపంచ స్థాయి నమూనాలతో ఐకానిక్ భవనాలు ప్లాన్ చేస్తే, వాటన్నిటినీ గ్రాఫిక్స్ అన్నారు. ఆ గ్రాఫిక్స్ నిజమైతే వారి పరిస్థితి ఏమవుతుందో ఒక్కసారి ఆలోచించుకోవాలి. ఈరోజు ప్రారంభమైన ఈ రాజమార్గమే వారికి సమాధానం చెబుతుంది" అని ఆయన అన్నారు. అమరావతి నిర్మాణానికి సహకరించిన సింగపూర్ ప్రభుత్వంపై కూడా గత పాలకులు వేధింపులకు పాల్పడ్డారని, వారిని కూడా ఇబ్బంది పెట్టే దుస్థితికి దిగజారారని చంద్రబాబు ఆరోపించారు. అంతర్జాతీయంగా రాష్ట్ర పరువును మంటగలిపారని విమర్శించారు.

రైతుల ఉద్యమం చారిత్రాత్మకం

అమరావతి కోసం రైతులు చేసిన పోరాటాన్ని చంద్రబాబు కొనియాడారు. "చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ఉద్యమం ఏదైనా ఉందంటే అది అమరావతి రైతుల ఉద్యమమే. మీరు పడిన కష్టాలు నేను కళ్లారా చూశాను. మీకు అండగా నిలవడానికి పార్టీ ఖాతాలో డబ్బులు లేని సమయంలో నేను జోలె పట్టి డబ్బులు వసూలు చేసి న్యాయపోరాటానికి సహకరించాను. నా భార్య సైతం తన చేతి గాజులు తీసి ఉద్యమానికి విరాళంగా ఇచ్చింది. అలాంటి మీ త్యాగాల పునాదులపైనే ఈ రాజధాని మళ్లీ నిలబడుతోంది. మీ పాదాలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా" అని భావోద్వేగంగా ప్రసంగించారు. చిన్న చిన్న న్యాయపరమైన అడ్డంకులు సృష్టించి ప్రాజెక్టును ఆపాలని చూసినా, ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని హైకోర్టు సైతం స్పష్టం చేసిందని గుర్తుచేశారు.

ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతి

అమరావతి కేవలం ఒక నగరం కాదని, అదొక అద్భుతమైన భవిష్యత్ దర్శనమని చంద్రబాబు అన్నారు. ఐదు ప్రధాన సూత్రాలతో దీనిని నిర్మించనున్నట్లు తెలిపారు.

1. నో పోల్స్ సిటీ: రోడ్లపై కరెంట్ స్తంభాలు, వైర్లు కనిపించకుండా అండర్‌గ్రౌండ్ డక్ట్ వ్యవస్థ. 2. బ్లూ సిటీ: కృష్ణా, గోదావరి జలాలతో నగరం మొత్తం నీటి వనరులతో కళకళలాడటం. 3. గ్రీన్ సిటీ: 50 శాతానికి పైగా పచ్చదనంతో, అత్యుత్తమ జీవవైవిధ్యంతో ప్రపంచంలోనే నంబర్ వన్‌గా నిలపడం. 4. గ్రీన్ ఎనర్జీ: సౌరశక్తి వంటి పునరుత్పాదక ఇంధనాలతో 'నెట్ జీరో కార్బన్' నగరంగా తీర్చిదిద్దడం. 5. నాలెడ్జ్ ఎకానమీ: డీప్ టెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్, ఉన్నత విద్యాసంస్థలతో విజ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా మార్చడం. ఈ ఐదు సూత్రాలతో అమరావతిని భారతదేశంలోనే కాకుండా, ప్రపంచంలోని టాప్-5 రాజధానుల్లో ఒకటిగా తీర్చిదిద్దుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, పవన్ కల్యాణ్ సహకారంతో ఈ లక్ష్యాన్ని సాధిస్తామని స్పష్టం చేశారు. విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిస్వార్థంగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ఈరోజు వేసింది మొదటి అడుగేనని, ఇకపై అమరావతి అభివృద్ధి పరుగులు పెడుతుందని, ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలను నెరవేర్చే సంకల్ప సిద్ధికి కేంద్రంగా అమరావతి నిలుస్తుందని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

"అనే నేను" - ప్రతి పౌరుడూ సైనికుడే

2047 నాటికి భారతదేశం వికసిత భారత్‌గా, ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలని ఆకాంక్షించిన చంద్రబాబు, ఈ లక్ష్య సాధనలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. "ప్రతి ఒక్కరూ '... అనే నేను' (మీ పేరు చెప్పుకుని) అని ఒక సంకల్పం తీసుకోవాలి. మీ అభివృద్ధి, మీ కుటుంబం, మీ రాష్ట్రం, మీ దేశం కోసం ఏం చేస్తారో ప్రతిజ్ఞ చేయాలి. ఆ సంకల్పాన్ని ప్రతిరోజూ గుర్తుచేసుకుంటూ పనిచేయాలి. దేశ నిర్మాణంలో భాగస్వాములు కావడం అంటే యుద్ధాలు చేయడం కాదు. రైతు బాగా పంట పండిస్తే, విద్యార్థి బాగా చదువుకుంటే, ప్రతి ఒక్కరూ తమ వృత్తిలో రాణిస్తే అదే నిజమైన దేశభక్తి" అని స్పష్టం చేశారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని, తిరంగా ర్యాలీలతో స్ఫూర్తిని నింపాలని కోరారు. ముఖ్యమంత్రి తన ప్రసంగం చివర్లో, ఈ రహదారి ప్రారంభోత్సవం అభివృద్ధి ప్రస్థానంలో తొలి అడుగు మాత్రమేనని, ఇక్కడి నుంచి ప్రతి రోజూ అమరావతి నిర్మాణం కోసం పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ పవిత్ర కార్యక్రమంలో పాలుపంచుకున్న రైతులు, ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ, "భారత్ మాతాకీ జై, తెలుగు తల్లికి జై, జై అమరావతి" నినాదాలతో తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఉన్నంతకాలం సెక్యులర్ వర్గాలకు మనుగడ

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ ఉన్నంతకాలం దేశంలో సెక్యులర్ వర్గాలకు మనుగడ ఉంటుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హిందూ, ముస్లింలను రెండు కళ్లలా కాంగ్రెస్ చూస్తోందని చెప్పారు. నగరంలోని కొమురం భీమ్ ఆదివాసీ భవన్‌లో మైనారిటీస్ ఎక్స్‌లెన్స్ సమ్మిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో కలిసి సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "రాష్ట్రంలో మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ ఇచ్చింది. వాటిని రద్దు చేయాలని కొందరు హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గుజరాత్‌లో మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేసి చూపాలని సవాల్ విసిరాం. లౌకిక వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పోరాడుతుంది. బాక్సింగ్ క్రీడాకారిణి నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం, రూ.3కోట్ల ప్రోత్సాహకం ఇచ్చాం. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 నియామకాల ఊసే లేదు. ఒకసారి నియామకాలు చేపట్టినా పల్లీ, బఠానీల్లా ప్రశ్నపత్రాలు అమ్మారు. గత ప్రభుత్వం ఆర్ఎంపీ వైద్యుడిని పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో సభ్యుడిని చేసింది. మా ప్రభుత్వం వచ్చాక టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశాం. అందులో విద్యావంతులను నియమించాం. టీజీపీఎస్సీ ద్వారా గ్రూప్-1 పోస్టులు భర్తీ చేశాం. గ్రూప్-1 రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టు వరకు వెళ్లారు. అక్కడ మంచి న్యాయవాదిని పెట్టి వాదనలు వినిపించాం. తద్వారా నియామకాలు పూర్తిచేశాం. గ్రూప్ 2, 3, 4 పోస్టుల విషయంలోనూ కోర్టుల్లో పోరాడి ఉద్యోగాలు భర్తీ చేశాం"అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

## పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు చేతబడులు చేయిస్తారా?: సీఎం రేవంత్

ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై సీఎం విమర్శలు చేశారు. రాష్ట్రం ఎండిపోవాలని కుట్ర చేశారని ఆరోపించారు. "చేతబడుల కోసం కొందరు కర్ణాటక వెళ్లారు. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు కేసీఆర్ పరిస్థితి ఉంది. అందుకే అల్లుడు క్షుద్రపూజలు చేశారు. మీరు చేసిన చేతబడి మీపైనే తిరగబడి అష్టదిగ్బంధనం చేస్తుంది. ఫాంహౌస్ నుంచి బయటకు వెళ్లలేని పరిస్థితి వస్తుంది. నా సంకల్పం రాష్ట్రం బాగుకోసం.. అందుకే వర్షాలు పడుతున్నాయి. పదేళ్లు అధికారంలో ఉన్నవారు చేతబడులు చేయిస్తారా?" అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

పేదల సొంతింటి కలను నెరవేరుస్తా

అంతకుముందు సీఎం మాట్లాడుతూ పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు అండగా ఉంటానన్నారు. కూకట్‌పల్లి ప్రజలకు కావాల్సిన పనులు చేయించాలని మంత్రులను ఆదేశిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. "మహిళలకు ఉచిత బస్సు పథకం కింద రూ.12వేల కోట్లు చెల్లించాం. మహిళా సంఘాలకు రూ.65వేల కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించాం. మహిళలకు ఉచిత బస్సు పథకం బంద్ చేయించాలని విపక్ష నేతలు ఆటో డ్రైవర్లను రెచ్చగొట్టారు. 55 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలు అందించాం. మహిళా సంఘాలకు వెయ్యి ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేసి ఇచ్చాం" అని రేవంత్ అన్నారు.

భూమి 22-ఎలో పడితే నాదీ పూచీ

ఈ సందర్భంగా 22-ఎ భూముల అంశంపై ఆయన మాట్లాడారు. "మీరు కొనుగోలు చేసిన భూమి పొరపాటున 22-ఎలో పడితే ఆ భూమిని మీకే ఇప్పిస్తాను. ఈ విషయంలో నాదీ పూచీ. సమస్య ఉన్న ఒక సర్వే నంబర్‌లో 500 ఎకరాలు ఉంటే అన్నీ నిషేధిత జాబితాలో పెట్టారు. సబ్ నంబర్లు ఇచ్చి సమస్యను పరిష్కరిస్తాను"అని సీఎం తెలిపారు.

### రాంచీలో అసెంబ్లీ ముట్టడికి యత్నం.. తీవ్ర ఉద్రిక్తత..

## 600 మంది విద్యార్థులపై కేసులు నమోదు

ఢిల్లీ: ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జేపీఎస్సీ), ఝార్ఖండ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (జేఎస్ఎస్సీ) నిర్వహించిన పోటీ పరీక్షల్లో అక్రమాలు, ప్రశ్నాపత్రాల లీకేజీలు జరిగాయంటూ ఆరోపిస్తూ రాంచీలో చేపట్టిన విద్యార్థుల ఆందోళన తీవ్ర రూపం దాల్చింది. నిరుద్యోగ అభ్యర్థులు పెద్ద ఎత్తున చేపట్టిన 'అసెంబ్లీ ముట్టడి' కార్యక్రమం ఉద్రిక్తంగా మారడంతో... పోలీసులు ఏకంగా 600 మంది ఆందోళనకారులపై కేసులు నమోదు చేశారు.

జేపీఎస్సీ, జేఎస్ఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని, వివాదాస్పద పరీక్షలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది విద్యార్థులు రాంచీలోని పాత అసెంబ్లీ భవనం నుంచి కొత్త అసెంబ్లీ భవనం వైపు మార్చ్ చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తోసుకుని ముందుకు వెళ్లేందుకు విద్యార్థులు యత్నించడంతో తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. ఆందోళనకారులను అడ్డుకోవడానికి పోలీసులు లాఠీఛార్జ్, వాటర్ క్యానన్లు, పదే పదే టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించారు. ఈ ఘర్షణలో పలువురు విద్యార్థులతో పాటు భద్రతా సిబ్బందికి కూడా గాయాలయ్యాయి. ఈ క్రమంలో, అసెంబ్లీ వద్ద జరిగిన హింస, విధ్వంసం, శాంతిభద్రతల విఘాతంపై పోలీసులు తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి ముందస్తు అనుమతి లేకుండా ఆందోళన నిర్వహించడం, పోలీసులపై రాళ్లు రువ్వడం వంటి తీవ్ర ఆరోపణలతో 100 మంది కీలక నాయకులతో పాటు మరో 500 మంది విద్యార్థులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

### మోదీ, రాహుల్ గాంధీ సభలో ఉండగా..

## పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం!

ఢిల్లీ: పార్లమెంట్ చరిత్రలో గురువారం అరుదైన ఘట్టం చోటుచేసుకుంది. వర్షాకాల సమావేశాల చివరి రోజు లోక్‌సభ కార్యకలాపాలు తొలిసారి 'వందేమాతరం'తో ప్రారంభమయ్యాయి. ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సహా సభ్యులంతా సభలో ఉండగా ఆరు చరణాల జాతీయ గీతాన్ని ఆలపించారు. 'వందేమాతరం' ఆలాపన పూర్తయ్యాక లోక్‌సభ నిరవధికంగా వాయిదా పడింది. రాజ్యసభ కూడా జాతీయ గేయంతోనే సమావేశాలను ముగించింది. దీంతో పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం నమోదైంది. 'వందేమాతరం'కు చట్టబద్ధ రక్షణ కల్పించిన కొద్ది రోజులకే ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ గేయాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం, పాడకుండా నిరోధించడం నేరంగా పరిగణించేలా కొత్త చట్టం తీసుకొచ్చారు. కేంద్ర హోంశాఖ జనవరి 28న 'వందేమాతరం' ఆలాపనపై మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్రపతి రాక, త్రివర్ణ పతాక ఆవిష్కరణ, గవర్నర్ల ప్రసంగాలు వంటి సందర్భాల్లో ఆరు చరణాలు ఆలపించాలని అందులో సూచించింది. అయితే వర్షాకాల సమావేశాలు మాత్రం తీవ్ర రాజకీయ వేడితో సాగాయి. జులై 20న సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి పలు అంశాలపై అధికార, విపక్షాల మధ్య వాగ్వాదాలు జరిగాయి. సభా కార్యక్రమాలు పలుసార్లు స్తంభించాయి. చివరి రోజు కూడా విపక్ష సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలోని మకర ద్వారం వద్ద బీజేపీ, విపక్షాలు వేర్వేరుగా నిరసనలు చేపట్టాయి. ఈ గందరగోళం మధ్యే 'వందేమాతరం'తో సభ ప్రారంభం కావడం ఈ సమావేశాల చివరి రోజుకు ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది.

### ఏనుగులు జీవవైవిధ్యానికి కాపలాదారులు..

## వాటి సంరక్షణ ప్రజా ఉద్యమంగా మారాలి

అమరావతి: ఏనుగులు కేవలం అడవులకే పరిమితం కాకుండా జీవవైవిధ్యానికి కాపలాదారులుగా, దేశ సంస్కృతి, వారసత్వానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. విశాఖపట్నంలో నిర్వహించిన ప్రపంచ ఏనుగుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, వన్యప్రాణుల సంరక్షణ, మానవ-ఏనుగుల సంఘర్షణ నివారణపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఏనుగుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం వల్ల, 2014 నుంచి ఏనుగుల రిజర్వుల సంఖ్య 26 నుంచి 33కు పెరిగిందని, అలాగే 150 ఏనుగుల కారిడార్లను గుర్తించి రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 132 నుంచి 142 వరకు అడవి ఏనుగులు ఉన్నాయని వెల్లడించారు. పలమనేరు, పార్వతీపురం మన్యం ప్రాంతాల్లో ప్రధాన సమస్యగా మారిన మానవ-ఏనుగుల సంఘర్షణను అరికట్టేందుకు కర్ణాటక ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా కర్ణాటక నుంచి నాలుగు కుంకీ ఏనుగులను తీసుకువచ్చి ముసలివాగు వద్ద ప్రత్యేక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, వీటి సహాయంతో 50కి పైగా ఆపరేషన్లు నిర్వహించి మానవ మరణాలను 70 శాతం వరకు తగ్గించగలిగామని స్పష్టం చేశారు. అంతేకాకుండా, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'హనుమాన్' కార్యక్రమంలో భాగంగా ర్యాపిడ్ రెస్పాన్స్ వాహనాలతో పాటు ఏడు ప్రత్యేక వన్యప్రాణుల అంబులెన్స్‌లను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. వీటి ద్వారా ఇప్పటివరకు 200కు పైగా వన్యప్రాణులను రక్షించడంతో పాటు 30కి పైగా ప్రత్యేక ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఏనుగుల సంరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రజలందరి భాగస్వామ్యంతో ఒక ప్రజా ఉద్యమంగా మారాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

## కూటమి పాలనలో కుట్ర రాజకీయాలు

కర్నూలు జిల్లా: రెడ్‌బుక్ రాజ్యాంగంతో వెన్నుపోటు పార్టీ రెచ్చిపోతుందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు కూటమి ప్రభుత్వ అక్రమ కేసులో అరెస్టై జైలులో ఉన్న ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షిని ఆయన పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు. కుట్ర రాజకీయాలు చేస్తూ.. విరూపాక్షిని అరెస్ట్ చేయించారని.. చంద్రబాబు అధికార దుర్వినియోగం చేస్తున్నారంటూ నిలదీశారు. "అధికార దుర్వినియోగం ఏస్థాయిలో ఉందో విరూపాక్షి అక్రమ అరెస్టే ఉదాహరణ. ఏపీలో బాధితులే నిందితులవుతున్నారు. దాడికి గురైనవారిపైనే కేసులు పెడుతున్నారు. బాధితులకు ఎవరైనా అండగా నిలబడితే వారిపై కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారు. ఇంటిని ధ్వంసం చేసి మరీ ఎమ్మెల్యేను అరెస్ట్ చేశారు. చంద్రబాబు డైరెక్షన్‌లో వందల మంది పోలీసులు.. దొంగల మాదిరి విరూపాక్షి ఇంటి కిటికీలను ధ్వంసం చేశారు. తలుపులు పగలగొట్టి ఇంట్లోకి చొరబడ్డారు" అంటూ వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "గంటల వ్యవధిలోనే ఎమ్మెల్యేపై 3 కేసులు పెట్టారు. ఒక కేసులో 34 మందిని ఇరికించారు. రెండో కేసులో మరో 14 మందిని చేర్చారు. మూడో కేసులో మరో 12 మందిని ఇరికించారు. మొత్తం 38 మందిని జైలుకు పంపారు. కార్యకర్త గిరిని తన కారులో ఎక్కించుకుని వెళ్తుండగా.. దారిలో ఎమ్మెల్యే విరూపాక్షిపై దాడి చేశారు. ఎమ్మెల్యే తమ్ముడు శ్రీరాములు చేయిని విరగగొట్టారు. తప్పును కప్పిపుచ్చేందుకు టీడీపీ కార్యకర్త తన భార్య దుస్తులను తానే చింపాడు. పైగా ఆమెతో తప్పుడు మాటలు చెప్పించారు ఎమ్మెల్యే అనుచరులు చింపారని ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారు. భర్తే భార్య బట్టలు చింపుతున్న వీడియో బయటకొచ్చింది. బాబు కుట్ర రాజకీయాలు చూసి రాష్ట్రం షాక్‌కు గురైంది. కారును ధ్వంసం చేశారని ఎమ్మెల్యేపై మూడో కేసు పెట్టారు. వాళ్లే కారును ధ్వంసం చేసి.. ఎమ్మెల్యేపై మూడో కేసు పెట్టారు. పీఎస్‌కు వెళ్లి గిరి, శ్రీరాములు చూపించి ఫిర్యాదు చేశారు. కనీసం పోలీసులు ఫిర్యాదు కూడా తీసుకోలేదు'' అని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### అమరావతి రైతులది త్యాగం మాత్రమే కాదు..

## భవిష్యత్ తరాలకు స్ఫూర్తి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో మరో సువర్ణాధ్యాయం ఆవిష్కృతమైంది. రాజధాని రవాణా వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే ఈ-3 సీడ్ యాక్సెస్ రోడ్డు రెండో దశతో పాటు, విజయవాడ-మంగళగిరి హైవేను అనుసంధానిస్తూ బకింగ్‌హామ్ కెనాల్‌పై నిర్మించిన నూతన స్టీల్ బ్రిడ్జిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారికంగా ప్రారంభించారు. ఉండవల్లి వద్ద ప్రత్యేక శిలాఫలకాన్ని ఆవిష్కరించిన సీఎం, అనంతరం స్వయంగా కాలినడకన వెళ్లి స్టీల్ బ్రిడ్జి నిర్మాణాలు, రహదారి సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రైతులు, స్థానికులను ఉద్దేశించి ఆయన అత్యంత భావోద్వేగంగా ప్రసంగించారు. రాజధాని అమరావతి నిర్మాణం కోసం భూములిచ్చిన అన్నదాతలు చేసింది కేవలం భూత్యాగం మాత్రమే కాదని, రాబోయే తరాలకు, ప్రపంచానికే ఆలోచింపజేసే ఒక గొప్ప స్ఫూర్తినిచ్చారని సీఎం చంద్రబాబు కొనియాడారు. రాజధాని నిర్మాణంలో రైతులను నేరుగా భాగస్వాములను చేయాలనే మహోన్నత ఆలోచనతోనే తాము ల్యాండ్ పూలింగ్ విధానాన్ని తీసుకొచ్చామని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వంపై ఉంచిన నమ్మకంతో నోటిఫికేషన్ ఇచ్చిన కేవలం 58 రోజుల్లోనే 29 వేల మంది రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 33 వేల ఎకరాల భూమిని ఇచ్చారని, ప్రపంచంలో ఎక్కడా ఇలాంటి ఉదారత చూడలేమని చెబుతూ అమరావతి రైతాంగానికి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని వ్యాఖ్యానించారు. ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొన్న క్లిష్ట పరిస్థితులను స్మరించుకుంటూ, నాడు మనకు రాజధాని ఎక్కడ నిర్మించాలో, ఎటు వెళ్లాలో తెలియని గందరగోళం నెలకొందని తెలిపారు. శివరామకృష్ణన్ కమిటీ నివేదికలు, మెజారిటీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రానికి నడిబొడ్డున ఉన్న అమరావతిని రాజధానిగా ఎంపిక చేశామని చెప్పారు. నాడు ఏమీ లేని శూన్యం నుంచి నేడు ప్రపంచం గర్వించే రీతిలో స్వయంగా రాజధానిని నిర్మించుకునే స్థాయికి చేరుకున్నామని ఆనందం వ్యక్తం చేశారు.

హైదరాబాద్ అభివృద్ధిని ప్రస్తావిస్తూ... నాడు ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్, హైటెక్ సిటీ నిర్మిస్తుంటే చాలామంది హేళనగా మాట్లాడి ఎగతాళి చేశారని సీఎం గుర్తుచేశారు. కానీ నేడు తెలంగాణ తలసరి ఆదాయంలో దేశానికే ఆదర్శంగా నిలిచిందంటే ఒక నాయకుడిగా తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. నాడు చేసిన అభివృద్ధి వల్ల అక్కడ 42 శాతం మంది ప్రజలు బాగుపడ్డారని, మిగిలిన 58 శాతం ఉన్న మన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కూడా ఒక సమర్థవంతమైన, ప్రపంచస్థాయి రాజధాని కావాలనే దృఢ సంకల్పంతోనే అమరావతికి శ్రీకారం చుట్టానని స్పష్టం చేశారు. సైబరాబాద్ నిర్మాణం కోసం తాను అమెరికా వెళ్తే, అమరావతి ప్రపంచంలోనే అత్యుత్తమ నగరం కావాలని తొలిసారి సింగపూర్ వెళ్లానని చెప్పారు. ఈ నగరంలో కేబుళ్లు ఏవీ పైన కనిపించవని, పూర్తి పర్యావరణహితంగా ప్రపంచంలోనే నంబర్ వన్ గ్రీన్ సిటీగా అమరావతి నిలవబోతోందని ధీమా వ్యక్తం చేశారు. గతంలో అమరావతిని కేవలం 'గ్రాఫిక్స్' అని విమర్శించిన వారు ఇప్పుడు ప్రత్యక్షంగా వచ్చి చూస్తే ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి ఏంటో కళ్లకు కట్టినట్లు తెలుస్తుందని సూచించారు.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## కేంద్ర మాజీమంత్రి రేణుకా చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మానుకొండ, గుర్రం..



ఖమ్మం, ఆగస్టు 13: లోకల్ గైడ్: కేంద్ర మాజీ మంత్రి, ఖమ్మం జిల్లా ఫైర్ బ్రాండ్ గారపాటి రేణుకా చౌదరికి ఖమ్మంజిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పాత పినపాక గ్రామ సర్పంచ్, సీనియర్ నాయకులు గుర్రం శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఢిల్లీలోని నివాసంలో ఆమెకు పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కేంద్రమంత్రిగా, ఖమ్మం జిల్లా ఆడబిడ్డగా ఉమ్మడి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో కూడా ఆమె ఆధ్వర్యంలో భారీగా నిధులు తీసుకొచ్చి జిల్లా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మేడిగడ్డ తండాలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

**రూ.5 లక్షల ఎస్డీఎఫ్ నిధులతో నూతన బోరు డ్రిల్లింగ్ పనులు ప్రారంభం**



లోకల్ గైడ్ -- ఆమనగల్లు, ఆగస్టు 13: రంగారెడ్డి జిల్లాఆమనగల్లు మండలంలోని మేడిగడ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్, ఉప సర్పంచ్ విజయ్ రాథోడ్ తెలిపారు.గురువారం మేడిగడ్డ తండాలో తాగునీటి అవసరాలను తీర్చేందుకు నూతన బోరు డ్రిల్లింగ్ పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఎస్డీఎఫ్ నిధుల నుంచి రూ.5 లక్షల మంజూరు చేయించి తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.గ్రామంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చేయడమే తమ ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా తాగునీటి సమస్య పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లేష్, దేవేందర్, జయందర్, కవిత, మణిపాల్, సితి భాస్కర్, ప్రేమలత, హన్మ తదితరులతో పాటు గ్రామస్తులు పరమేశ్వర్, పాండు, హరిలాల్, గంగా తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై యు ఎస్ పి సి రెండవ దశ పోరాటం

**తహసిల్దారులకు వినతి పత్రం అందజేత**

**టి ఎస్ యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. వెంకటప్ప**



గండిపేట, ఆగస్టు 13 (లోకల్ గైడ్): యు ఎస్ పి సి రెండవ దశ పోరాటం లో భాగంగా గురువారం గండిపేట ఎమ్మార్వో కార్యాలయంలో మెమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయ విద్యారంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలైన పీఆర్సీ ని వెంటనే అమలు చేయాలి, సిపిఎస్ ను రద్దు చేయాలి, ఈనెల ఆగస్టు 15 లోపు బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ను వెంటనే విడుదల చేయాలని అన్నారు. మెమో 57 ప్రకారం 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు తక్షణమే యుపిఎస్ లో అమలు చేయాలని సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు పూర్తిగా టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని అన్నారు. ప్రాథమిక పాఠశాలలకు గొడ్డలి పెట్టగా ఉన్న జీవోను 25వ సవరించి 20 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలకు కనీసం ఇద్దరూ ఉపాధ్యాయులు నియమిస్తూ 50 మంది పైగా ఉన్న విద్యార్థులు ఉన్న దగ్గర ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా జీవోను మార్పు చేయాలన్నారు. వివో 2018 ప్రకారం ఉమ్మడి సర్వీస్ రూల్స్ ను రూపొందించి అర్హులైన ఉపాధ్యాయులకు ఎంఈఓ, డిప్యూటీ ఈవోలు, జె ఎల్ ఎస్ డైట్ లెక్చరర్, బీఈడీ కళాశాల అధ్యాపకులుగా పదోన్నతులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్రమతో దోపిడికి గురవుతున్న కేజీబీవీ సిబ్బందికి ఎస్ ఎస్ ఎ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలన్నారు. అన్ని గురుకులాల పాఠశాలలో సమయ సారిన్ని ఒకే విధంగా ఉండేటట్లు చూడాలన్నారు. ఉపాధ్యాయులకు నైట్ డ్యూటీ లో నుండి మినహాయింపు నివ్వాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు టీఎస్ యుటిఎఫ్, ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యూఎస్పిసి నిరంతర పోరాటం చేస్తుందని అన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి పోరాట షెడ్యూల్ ఈనెల ఏడో తారీఖు ప్రతి పాఠశాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలపనున్నారు. ప్రభుత్వం స్పందించకపోతే కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. కావున వెంటనే ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్, గండిపేట్ మండల అధ్యక్షుడు ఎండి మాజీ ప్రధాన కార్యదర్శి కె రవికుమార్, నాయకులు ఇందిరా, హనుమంతు, ప్రమోద్ రావు, శ్రీనివాస్, విజయ్ కుమార్, కిషన్, శ్రీకాంత్,రామచంద్రరావు, సునీల్ భాష, విక్టర్, మానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్లో 22-ఏ భూముల సమస్యపై కలెక్టర్తో ఎమ్మెల్యే భేటీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 13: ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో 22-ఏ కింద నమోదైన భూముల సమస్యల పరిష్కారంపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జిల్లా కలెక్టర్ మనూ చౌదరిని కలిసి చర్చించారు. 22-ఏ కారణంగా భూముల క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్ విషయంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యను సమగ్రంగా పరిశీలించి, అర్హులైన భూ యజమానులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి



గండిపేట, ఆగస్టు 13 (లోకల్ గైడ్): విద్యుత్ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎ ఈ రమేష్ అన్నారు. గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ 123 డివిజన్ హైదర్శ కోట్ పరిధిలోని విద్యానగర్ ఫేస్ 2 ఫేస్ 1 విద్యుత్ బస్తీ బాట స్పెషల్ డ్రైవ్ కార్యక్రమన్నీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాలనీ లో విద్యుత్ స్తంభం విరిగి విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని స్థానిక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు హరీష్ గౌడ్ లు విద్యుత్ శాఖ దృష్టి కి తీసుకొచ్చారని వారు తెలిపారు.అందుకు కొత్త స్తంభాలను ఏర్పాటు చేసి ప్రజల సమస్యను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు దస్తగిరి, రాములు, రాజు యాదవ్, సాంబ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డే ఉమ కుటుంబానికి అండగా మాజీ ఎమ్మెల్యే చంద్రావతి

**దశదిన కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన వైరా మాజీ ఎమ్మెల్యే డా. బానోత్ చంద్రావతి**



ఖమ్మం జిల్లా, కారేపల్లి ( సింగరేణి) : ఆగస్టు 13: సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన మహిళా రైతు శ్రీమతి వడ్డే ఉమ దశదిన కార్యక్రమం గురువారం ఆమె స్వగ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి వైరా మాజీ ఎమ్మెల్యే డా. బానోత్ చంద్రావతి హాజరై ఉమ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఉమ కుటుంబ సభ్యులను పరామర్శించిన చంద్రావతి, వారి దుఃఖంలో భాగస్వాములై ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, కష్టకాలంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మహిళా రైతు ఉమ మృతి గ్రామానికి, కుటుంబానికి తీరని లోటని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, జిల్లా యువజన నాయకులు ముత్యాల వెంకట అప్పారావు, తాత వెంకటేశ్వర్లు, తాత ఉపేందర్రావు, సురపరెడ్డి రవీందర్రెడ్డి, చాగంటి కోటయ్య, తమ్మిని ముత్తయ్య, దొంతు దాసు, వడ్డే వెంకటేశ్వర్లు, బానోత్ రాందాస్ (భజ్యాతండా), తమ్మినేని రాధాకృష్ణ, మెకానిక్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొందుర్గు బిజెపి ఆధ్వర్యంలో... అమర జవాన్ నీరటి చంద్రశేఖర్కు ఘన నివాళి

**చంద్రశేఖర్ కుటుంబానికి భూమితోపాటు ప్రభుత్వ ఉద్యోగము కల్పించాలని డిమాండ్..**



( లోకల్ గైడ్ కొందుర్గు )కొందుర్గు బిజెపి ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులను స్మరించుకుంటూ తంగేళ్లపల్లి, తిరుమనీదేవునిపల్లి గ్రామాల్లో అమర జవాన్ నీరటి చంద్రశేఖర్ విగ్రహాలకు పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, యువత, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని అమర జవాన్ నీరటి చంద్రశేఖర్కు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ, దేశ రక్షణ కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన ఆయన సేవలను స్మరించుకుంటూ దేశభక్తి నినాదాలతో నివాళులు తెలిపారు. నీరటి చంద్రశేఖర్ చేసిన దేశ సేవ, ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయం. భారతదేశం కోసం తన ప్రాణాలను అర్పించిన ఆయన త్యాగాన్ని దేశం ఎన్నటికీ మరచిపోదు. మన దేశ స్వాతంత్ర్యం, సార్వభౌమత్వం, భద్రత కోసం ప్రాణాలను పణంగా పెట్టిన ప్రతి సైనికుడి త్యాగం మనందరికీ స్ఫూర్తిదాయకం. ఈ సందర్భంగా అమర జవాన్ కుటుంబానికి ప్రభుత్వం మరింత అండగా నిలవాలని డిమాండ్ చేశారు. ఆయన భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించడంతో పాటు, ఆయన పిల్లల భవిష్యత్తుకు పూర్తి ఆర్థిక భరోసా కల్పించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబాలు ఒంటరిగా లేవనే భరోసాను ప్రభుత్వం కల్పించాలని, అమర జవాన్ కుటుంబానికి అవసరమైన అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్యా మరియు ఆర్థిక సహాయాలు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. “దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర జవాన్ నీరటి చంద్రశేఖర్ త్యాగం వృథా కాదు. ఆయన సేవలు, ఆయన త్యాగం భారత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి. అమర జవాన్ కుటుంబానికి అండగా నిలవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కక్కునూరు వెంకటేష్ గుప్తా, మాజీ మండల అధ్యక్షులు బలవంత్ రెడ్డి, కొమరబండ శ్రీశైలం, పర్వతాపూర్ సర్పంచ్ బోయ అశోక్, సీనియర్ నాయకులు గుండేటి శివారెడ్డి, శ్రీనివాస్, చెక్కల శ్రీను, ప్రధాన కార్యదర్శులు కార్తిక్ యాదవ్, చందు ముదిరాజ్, బూత్ అధ్యక్షులు రామచంద్రయ్య, గోపి నరసింహులు, చెక్కల నరేష్, లక్ష్మయ్య, పవన్ కుమార్ గౌడ్, రవి, రఘునాథ్ రెడ్డి, రవి గౌడ్, మల్లేష్, ఆవుల శ్రీనివాస్, వెంకటేష్, విక్రమ్, సందీప్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అల్పాహారం






వైరా ఆగస్టు 13: లోకల్ గైడ్:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యార్థుల అల్పాహార కార్యక్రమంలో భాగంగా హరే రామ హరే కృష్ణ సంస్థ ఆధ్వర్యంలో వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ పాల్గొని విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మమేకమై కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ వేముల శ్రావణి రత్నాకర్, కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు పోషకాహారం అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పలువురు అభినందించారు.

## తెలంగాణ ప్రభుత్వ హామీల కమిటీ చైర్మన్గా ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.ప్రభుత్వ హామీల కమిటీ చైర్మన్గా ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ గురువారంబాధ్యతలు స్వీకరించారు.తెలంగాణ శాసన మండలిలో జరిగిన 2026--27 ప్రాథమిక సమావేశంలో చైర్మన్గా పాల్గొని కమిటీ కార్యకలా పాలపై చర్చించారు.ఈ సందర్భంగా గౌరవ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ , కమిటీ సభ్యులు భాను ప్రసాద్ , రవీందర్ , మధుసూదన్ , లెజిస్లేటివ్ సెక్రటేరియట్ అధికారులు నరసింహాచారి , తిరుపతి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ కి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.ప్రభుత్వం శాసనసభలో ఇచ్చిన హామీల అమలును సమర్థవంతంగా పర్యవేక్షిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలు సకాలంలో నెరవేరేలా కృషి చేస్తానని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తెలిపారు.

## బీసీ మహిళల ఆర్థిక స్వావలంబనకు 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు'

**బీసీ మహిళల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపర్చి ఆర్థిక వృద్ధి సాధించడమే లక్ష్యం: మంత్రి పొన్నం ప్రభాకర్కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**





( లోకల్ గైడ్ షాద్ నగర్ )బీసీ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, కుట్టు వృత్తి ద్వారా స్వయం ఉపాధి పొందేలా ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు' పథకాన్ని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలన ప్రభుత్వంలో బీసీ మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. బీసీ మహిళలకు 100 శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్లు అందించి, వారిని కేవలం ప్రభుత్వ పథకాల లబ్ధిదారులుగా కాకుండా స్వయం ఉపాధి పొందే మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 1,000 చొప్పున మొత్తం 1,19,000 ఆటోమేటిక్ కుట్టు మిషన్లను పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఒక్కో కుట్టు మిషన్ విలువ రూ.12,000 కాగా, లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 100 శాతం సబ్సిడీపై అందజేస్తామని చెప్పారు. ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు అర్హులైన బీసీ మహిళల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈనెల 14వ తేదీ సాయంత్రం 4 గంటలకు హెచ్ఎండీఏ గ్రౌండ్స్ ఎదురుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఆవిష్కరించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అలాగే ఈనెల 18వ తేదీన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ట్యాంక్బండ్పై ఆయన విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని మంత్రి తెలిపారు. ఈ రెండు కార్యక్రమాల్లో బీసీ ప్రజాప్రతినిధులు, బీసీ సంఘాల నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్,బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకరయ్య, నవీన్ యాదవ్, కాలేరు వెంకటేష్, వివిధ కులాల కార్పొరేషన్ చైర్మన్లు, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాలమయా దేవి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు మల్లయ్య బట్టు,అలోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాస్ట్రో స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలి

**సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటమే కాస్ట్రోకు నిజమైన నివాళి : సీపీఎం నేత కే. నరేంద్ర**



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 13 : ప్రపంచ ప్రజల విముక్తి కోసం జీవితాంతం పోరాడిన మహానేత, సామ్రాజ్యవాద శక్తుల గుండెల్లో గుబులు పుట్టించిన విప్లవ యోధుడు ఫైడల్ కాస్ట్రో అని సీపీఎం సింగరేణి మండల కార్యదర్శి కే. నరేంద్ర అన్నారు. క్యూబాపై అమెరికా సామ్రాజ్యవాదం వందలాది కుట్రలు, ఆంక్షలు, హత్యాయత్నాలు చేసినప్పటికీ కాస్ట్రో నాయకత్వంలో క్యూబా ప్రజలు వాటిని తిప్పికొట్టి సోషలిస్టు వ్యవస్థను పరిరక్షించగలిగారని పేర్కొన్నారు.గురువారం సీపీఎం సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో సోషలిస్టు క్యూబా విప్లవ నిర్మాత ఫైడల్ కాస్ట్రో శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు ముక్క సీతారాములు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కే. నరేంద్ర మాట్లాడుతూ, అమెరికా సామ్రాజ్యవాదం దాదాపు ఆరు వందలకుపైగా కుట్రలు పన్నినా కాస్ట్రోను ఏమాత్రం దెబ్బతీయలేకపోయిందన్నారు. క్యూబా ప్రజల ఐక్యత, కాస్ట్రో ధైర్యసాహసాలు, ప్రపంచ ప్రజల మద్దతు వల్లే సామ్రాజ్యవాద కుట్రలు విఫలమయ్యాయని తెలిపారు.అమెరికా క్యూబాను బెదిరించిన సందర్భంలో “క్యూబాకు అమెరికా ఎంత దూరమో, అమెరికాకు క్యూబా కూడా అంతే దూరం” అంటూ కాస్ట్రో ఇచ్చిన సమాధానం ప్రపంచ ప్రజలకు ధైర్యాన్ని నింపిందన్నారు. సామ్రాజ్యవాద విధానాలకు, కార్పొరేట్ అనుకూల పాలనలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, యువత, విద్యార్థులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.యువతకు ఉపాధి, ప్రజలకు విద్య, వైద్యం, కార్మికులకు హక్కులు, రైతులకు రక్షణ కల్పించే విధానాల కోసం ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయడమే ఫైడల్ కాస్ట్రోకు నిజమైన నివాళి అని కే. నరేంద్ర పేర్కొన్నారు. క్యూబాపై అమెరికా కొనసాగిస్తున్న ఆంక్షలను ఎత్తివేయాలని, ప్రపంచ శాంతి, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా హమాలీ యూనియన్ అధ్యక్షులు ఆర్.ఎల్. శ్రీరాములు ఫైడల్ కాస్ట్రో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మేకల తిరపయ్య, మంద శ్రీను, తొగరబాబు, రాబోతు రమేష్, తురక కోటయ్య, పేర్న సాంబయ్య, తురక సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ప్రజా చైతన్య యాత్రను సిపిఐ రాష్ట్ర సభ్యులు కట్టేబోయిన శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు




లోకల్ గైడ్ ఆగస్టు 13 మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సంతులాల్ పోడు గ్రామంలో దేశాన్ని బీజేపీ నుండి కాపాడుకుందాందేశంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను నిరసిస్తూ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆగస్టు 6 నుండి 14 వరకు జరుగుతున్న సందర్భంగా ఈ రోజు బయ్యారం మండలం సంతులాల్ పోడు గ్రామంలో సిపిఐ ప్రజా చైతన్య యాత్రను సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టేబోయిన శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టేబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పేదలను మరింత పేదలుగా, ధనికులను మరింత ధనికులుగా మారుస్తోంది. నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి సామాన్యుల నడుము విరిచారు.దేశ సంపదను, కష్టపడి నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను బడా కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తున్నారు. గ్రామీణ పేదలకు కొండంత అండగా ఉన్న ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ లో కోతలు విధిస్తూ నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారు. రైతులు, కార్మికులు ఎంత పోరాడినా పట్టించుకోకుండా, వారి హక్కులను కాలరాచే చట్టాలను తీసుకువస్తున్నారు. ఆకాశాన్నంటిన నిత్యవసరాల ధరలతో ఇంట్లో సంసారం ఈదడం మహిళలకు గగనతలమైంది. గ్యాస్ సిలిండర్ ధర వేయి దాటించి, ఆయిల్, పప్పుల ధరలు పెంచేసి కుటుంబ బడ్జెట్ను అస్తవ్యస్తం చేశారు. దేశంలో మహిళల భద్రత పూర్తిగా గాలిలో దీపంలా మారింది.బిజెపి నిరంకుశ పాలన వల్ల దేశంలో ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడింది. ఈ ప్రజావ్యతిరేక పాలనపై ప్రజలు తిరగబడాల్సిన సమయం వచ్చింది. అందుకే సిపిఐ పిలుపునిచ్చిన ఈ 'ప్రజా చైతన్య యాత్ర' ద్వారా ప్రజలందరినీ చైతన్యపరుస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ బయ్యారం మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, జిల్లా అధ్యక్షురాలు నాదెండ్ల పద్మ, మండల సహాయ కార్యదర్శి గంగరబోయిన రాజు,కళింగరెడ్డి,మదనపు రాజు, బోడ కాంతి,స్వామి, ధూపాటి జనార్ధన్,శ్రీను, మోహన్ రాజు,గంగయ్య,తదితరులు పాల్గొన్నారు

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి



## మాతా శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో...ఘనంగా హర్ ఘర్ తిరంగా



నారాయణపేట ఆగస్టు 13:నారాయణపేట జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం ఆధ్వ ర్యంలో గురువారంసాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల లో ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ జాతీయ జెండా మన దేశా నికి గర్వకారణమని, దేశం కోసం తమ వంతు ఉత్తమ సేవలు అందించేందుకు ఇది నిరంతరం స్ఫూర్తిని స్తుందని ఆయన పేర్కొ న్నారు. ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమంలో భాగస్వాము లు కావాలని, 'వికసిత్ భారత్' నిర్మాణంలో మన మందరం కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహానీ యుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకో వాలని, వారి ఆశయ సాధ నకు విద్యార్థులు కృషి చేయాలని కోరారు. జాతీ య జెండాతో దిగిన సెల్ఫీలను హర్ గర్ తిరంగా అధికారిక వెబ్‌సైట్‌లో అప్ లోడ్ చేసి, సర్టిఫికెట్లు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ యాదమ్మ, మేరా యువ భారత్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ గౌడ్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త నర్సిములు, జెండర్ స్పెసి లిస్టులు అనిత, నర్సిము లు , అధ్యాపక బృం దం,నాన్-టీచింగ్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా...ఐక్యతను చాటుదాం ఘనంగా,బిజెపి నేత నాగురావు నామాజీ



నారాయణపేట ఆగస్టు 13:ఘర్ ఘర్ తిరంగా హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చిన సందర్భంగా గురువారం నారాయణపేటలోని తన నివాసంపై బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ జాతీయ జెండాను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం స్వతంత్ర ఉద్యమం నాటికి దేశంలో దాదాపు 10 కోట్ల మంది భారతీయులు తమ తమ ఇళ్లపై 15 ఆగస్టు నాడు మరి అంతకు ముందు మూడు రోజులు జాతీయ జెండాను ఆవిష్కరించి కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలబడ్డరని అన్నారు.ఆ పిలుపుకు కొనసాగింపుగా ఈ సంవత్సరము “"1942 ఆగస్టు 9న జరిగిన క్విట్ ఇండియా ఉద్యమం"" స్ఫూర్తితో ఆగస్టు 9 నుండి 17 ఆగస్టు వరకు దేశవ్యా ప్తంగా ప్రతి ఊరిలో ప్రతి ఇంటి పై భారత జాతీయ జెండాను ఎగురవేసి జాతీ య స్ఫూర్తిని పెంపొందించా లని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఆగస్టు 10వ తేదీ నుండి 15 ఆగస్టు వరకు ప్రతి ఒక్కరూ ఈ “" ఆపూర్వ జెండా ప్రతి ఇంటి పై జెండా"" ఎగరాలని కోరారు.ఇదే స్ఫూర్తితో నారాయణపేట జిల్లా కేంద్రంతో పాటు ప్రతి పల్లెలో ప్రతి ఇంటి పైన జెండాను ఎగుర వేయవల సిందిగా భారతీయులం దరినీ కోరినారు.ఈ పిలుపును అమలు చేసి దేశద్రోహుల ఆట కట్టివే యాలని ప్రతి ఒక్కరిలో జాతీయ జెండాపై భక్తిని పెంచాలని దేశభక్తిని రగి లించాలని జాతి పునర్ నిర్మాణంలో భాగస్వా ములు కావాలని రాజకీ యాలకు అతీతంగా ప్రతి భారతీయుడు ఈ స్వాతం త్ర దినోత్సవ శుభాకాంక్షలు జాతీయ జెండాలు ఎగుర వేసి మరొకసారి దేశభక్తి, ఐక్యతను చాటుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ,బిజెపి నాయకులు హనుమంతురావు,కుమార్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి లి యు యి ఎఫ్



నారాయణపేట ఆగస్టు 13:ఉపాధ్యాయులసమస్యలు పరిష్కరించాలని యు యి ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఉపా ధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుయస్ పి సి ) దశలవారీ పోరాటంలో భాగంగా గురువారం మాగ నూరు మండల తహసీల్దా ర్ కు వినతి పత్రం సమ ర్పించారు.పి ఆర్ సి ని వెంటనే అమలు చేయా లని,6 విడతల డీ ఏ .ను ప్రకటించాలని ప్రధానమైన డిమాండ్లతో పాటు 29 ఉపాధ్యాయ రంగ సమస్య లను ప్రస్తావించారు.-సిపిఎస్ ని రద్దుచేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ను పకడ్బందీగా అమలు చేయాలని,ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలోబి టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి నాయకులు శంకర్ అనిత జమ్మన్న రామకృష్ణ చా రి విజయలక్ష్మి రమా మహేశ్వరి దేవి కళావతి గోపాల్ సంజన తదితరులు పాల్గొన్నారు.

## పరేడ్ ప్రాక్టీస్‌ను పరిశీలించి న: అదనపు ఎస్పీ రియాజ్




**నారాయణపేట ఆగస్టు 13:స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించేందుకు నారాయణ పేట జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో కొనసాగుతున్న పరేడ్ ప్రాక్టీస్‌ను అదనపు ఎస్పీ ఎం.డి. రియాజ్ ఉల్ హక్ గురువారం పరిశీలిం చారు.ఆగస్టు 15న నిర్వ హించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్ సిబ్బం దితో నిర్వహిస్తున్న పరేడ్ రిహార్సల్స్‌ను మార్చ్‌పాస్ట్, కవాతు, బ్యాండ్ సమ న్వయం తదితర అంశాల ను అదనపు ఎస్పీ పరిశీ లించారు.పరేడ్‌లో సిబ్బంది క్రమశిక్షణ, సమయపాలన, సమన్వయం, ఏకరూపత పాటించాలని అదనపు ఎస్పీ సూచించారు.ఈ పరేడ్ రిహార్సల్స్ కు ఆర్ఐ విజయ్ భాస్కర్ పరేడ్ కమాండర్ గా నిర్వహిస్తు న్నారు. సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.**

## కొడంగల్ ఎత్తిపోతల అవకతవకలపై... లోకాయుక్తకు బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేల ఫిర్యాదు




నారాయణపేట ఆగస్టు 13:వికారాబాద్ జిల్లాల పరిధిలో చేపడుతున్న మక్తల్--నారాయణపేట--కొడంగల్ ఎత్తిపోతల పథకం లో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్న అవక తవకలు, అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసు కోవాలని నారాయణపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేం దర్ రెడ్డి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహ న్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి లు గురువారం లోకా యుక్తకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నారాయణపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్య క్షులు ఎస్.రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఏం.ఎన్.కే. ఎల్.ఐ.ఎస్ లో ముఖ్యంగా నారాయణపేట మండలం పేరపల్ల గ్రామ శివారులో చేపట్టిన భూముల సేకర ణలో పెద్ద ఎత్తున అక్రమా లు చోటు చేసుకున్నట్లు తెల్సుందని, ముఖ్యంగా దొంగ పాస్ బుక్ లతో నష్ట పరిహారం ఎత్తుకునేందుకు కాంగ్రెస్ నాయకులు పన్నా గంతో దండు కునేందుకు ప్రణాళికలు రూపొందించి నట్లు పక్కా సమాచారం ఉందన్నారు. అంతే కాకుం డా పేరపల్ల శివారులోని జయమ్మ చెరువులో నీరు నిల్వ చేయడం వల్ల కొంత మంది రైతులకు సంబంధిం చి భూములు కొల్పోకున్న, భూములు కోల్పోతున్నట్లు పేర్కొనడం, సర్వే నంబర్లూ ఒక చోట ఉంటే భూములు ఒక చోట ఉన్నట్లు అధికా రులు చెప్పడం రైతులను అయోమయానికి గురి చేస్తుందన్నారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా, ప్రాజెక్టు పనుల్లో పారదర్శకత ఉండేలా చర్య లు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. విచార ణలో అవినీతి, అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలు తేలితే సంబంధిత అధికా రులపై, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని లోకాయుక్తను కోరినట్లు ఆయన తెలిపారు.ప్రజలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టులో ప్రతి రూపాయి ప్రజాధనం సక్ర మంగా వినియోగించా ల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. లోకాయుక్త విచారణ ద్వారా వాస్తవాలు వెలుగులోకి రావాలని వారు కోరారు.

## రేణుకా చౌదరి జన్మదిన వేడుకల్లో కారేపల్లి కాంగ్రెస్ శ్రేణుల సందడి

### మాజీ సర్పంచ్ దారావత్ భద్రు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా స్వీట్లు పంపిణీ



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 13 : మాజీ కేంద్రమంత్రి, రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి గారపాటి రేణుకా చౌదరి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కారేపల్లిలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. పోలంపల్లి మాజీ సర్పంచ్ దారావత్ భద్రు నాయక్, ఉసిరికాయలపల్లి మాజీ ఎంపీటీసీ గద్దం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కారేపల్లి సెంటర్‌లో స్వీట్లు పంపిణీ చేసి రేణుకా చౌదరికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రేణుకా చౌదరి రాజకీయ జీవితంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రజల హక్కుల కోసం పార్లమెంట్ వేదికగా తన గళాన్ని వినిపించిన సీనియర్ నాయకురాలని అన్నారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన సమయంలోనూ, ప్రస్తుతం రాజ్యసభ సభ్యురాలిగా ఉన్నప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ప్రత్యేకంగా మహిళలు, పేదలు, రైతులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆమె నిరంతరం స్పందించడం అభినందనీయమన్నారు. రేణుకా చౌదరి మరిన్ని సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని, సంపూర్ణ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.జన్మదిన వేడుకల్లో భాగంగా కారేపల్లి సెంటర్‌లో స్వీట్లు పంపిణీ చేయడంతో స్థానికంగా సందడి నెలకొంది. నాయకులు, కార్యకర్తలు పరస్పరం స్వీట్లు పంచుకుంటూ రేణుకా చౌదరి నాయకత్వాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లావణ్య, లక్ష్మణ్, గుగులోత్ వీరన్న, పులి శక్రు నాయక్, రమేష్, గుగులోత్ రాము, వినాయక్, యశ్వంత్, రాందాస్, బబ్లూ తదితరులు పాల్గొని రేణుకా చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు పేటలో బిజెపి తీరంగా యాత్ర జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యామ్



నారాయణపేట ఆగస్టు 13: ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపుమేరకు నారాయణ పేట జిల్లా కేంద్రంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా ఈ నెల 14న ఉదయం 10 గంట లకు తీరంగా యాత్ర నిర్వహిస్తున్నట్లు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్ తెలిపారు.యాత్ర స్థానిక బసవేశ్వర మందిరం నుంచి చౌక్ బజార్,సెంటర్ చౌక్,విరసావర్కర్ చౌరస్తా గుండా సత్యనారాయణ స్వామి చౌరస్తా వరకు సాగుతుందని తెలిపారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజి,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రతంగ్ పాండు రెడ్డి,సంగారెడ్డి ఇంఛార్జ్ పగడకుల శ్రీనివాసులు సీనియర్ నాయకులు కొండయ్య, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్య క్షుడురఘురామయ్యా,జిల్లా సీనియర్ నాయకుడు భాస్కర్ జిల్లా మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొంటారని తెలిపారు,తిరంగా యాత్రలో అధిక సంఖ్యలో పాల్గొని ఐక్యతను చాటా లని కోరారు.

## బాల్య వివాహ రహిత జిల్లాగా నారాయణపేట బాల్య వివాహాల నివారణలో మత పెద్దల పాత్ర కీలకం

### సమాచారం అందిస్తే తక్షణ చర్యలు. జిల్లా కలెక్టర్ ప్రియాంక.




నారాయణపేట ఆగస్టు 13:నారాయణపేట జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక పిలు పునిచ్చారు. శ్రావణ మాసం లో వివాహ ముహూర్తాలు ప్రారంభం కానున్న నేపథ్యం లో గురువారం మహిళా భివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నియోజక వర్గంలోని పూజారులు, పాస్టర్లు, ఖ్వాజీలకు బాల్య వివాహాల నిర్మూలనపై ఇక్కడి సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపు ణ్య అభివృద్ధి కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహం ఒక సామాజిక రుగ్మత మాత్రమే కాకుండా చట్టవిరుద్ధమైన చర్య అని స్పష్టం చేశారు. 18 సంవత్సరాలు నిండని బాలికకు వివాహం చేయ డం వల్ల ఆమె విద్య, ఆరో గ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడు తుందని తెలిపారు.మత పెద్దల పాత్ర కీలకంపూజారులు, మౌలానాలు, పాస్టర్లు, ఖాజీలు వివాహ కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారని, సమాజంలో వారి మాటకు ఎంతో గౌర వం, విశ్వాసం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. బాల్య వివాహం నిర్వహించేందుకు ఎవరైనా సంప్రదించిన ప్పుడు, వివాహానికి అను మతి ఇవ్వకుండా “ఇది సరైన వయసు కాదు.. వివాహాన్ని వాయిదా వేయండి” అని స్పష్టంగా చెప్పాలని కోరారు.తమ పరిధిలో బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత అధికా రులకు సమాచారం అందిం చాలని మత పెద్దలకు సూచించారు.చట్టంపై విస్తృ త అవగాహనజిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దే ప్రక్రియలో భాగంగా ఇప్పటికే సర్పంచు లు, చైల్డ్ మ్యారేజ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లు, ఆర్డీఓలు, తహ సీల్దార్లు, పంచాయతీ కార్య దర్శులకు అవగాహన, శిక్ష ణ కార్యక్రమాలు నిర్వహిం చినట్లు కలెక్టర్ తెలిపారు.మక్తల్, కొడంగల్, కోస్గి తది తర ప్రాంతాల్లో కూడా బాల్య వివాహాల నివార ణపై మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు వెల్లడించారు.కారణాలు చూపడం సమ ర్థనీయం కాదుకుటుంబ ఒత్తిడి, ప్రేమ వ్యవహారం, సామాజిక పరిస్థితులు తదితర కారణాలను బాల్య వివాహాలకు చూపుతు న్నప్పటికీ, ఏ కారణంకూడా చట్టాన్ని ఉల్లంఘించడానికి సమర్థన కాదని కలెక్టర్ స్పష్టం చేశారు.బాల్య వివా హాల వల్ల బాలికలు చిన్న వయసులోనే గర్భధారణ, రక్తహీనత, ఇతర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనే అవ కాశం ఉందన్నారు. చదువు మధ్యలోనే ఆగిపోయి భవి ష్యత్తులో విద్య, ఉపాధి అవకాశాలను కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు.ఇటీవల కోటకొం డ పీహెచ్‌సీ సందర్శన సందర్భంగా కవలలకు గర్భవతిగా ఉన్న యువ తిని గుర్తించి, తీవ్ర రక్తహీన తతో బాధపడుతున్న ఆమెకు వెంటనే వైద్య సేవలు అందించి మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించిన విషయాన్ని కలెక్టర్ ప్రస్తావించారు.బాలికలకు చిన్న వయసు లో వివాహం చేయడం వల్ల వారి విద్య, ఉపాధి, ఆరో గ్యం, ఆత్మవిశ్వాసం వంటి అంశాలపై ప్రతికూల ప్రభా వం పడుతుందని కలెక్టర్ అన్నారు.“ఒక బాలికకు బాల్యం కావాలి.. చదువు కావాలి.. ఆరోగ్యం కావాలి.. తన భవిష్యత్తును తానే నిర్ణయించుకునే అవకాశం కావాలి” అని పేర్కొన్నారు.బాల్య వివాహాలను అరిక ట్టడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు.సమాచారం అందిస్తే తక్షణ చర్యలుజిల్లాలో ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతు న్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత తహసీల్దార్, సీడీపీఓ లేదా చైల్డ్ మ్యారేజ్ ప్రొటెక్షన్ అధికారులకు సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు.వయస్సు ధృవీకరణ పత్రా లు, ఆధార్ తదితర వివరా లపై అనుమానాలు ఉన్న ప్పుడు వెంటనే అధికారుల ను సంప్రదించాలని తెలి పారు.బాల్య వివాహాల విషయంలో ఎవరైనా ఒత్తిడి తీసుకువచ్చినా, ఎలాంటి రాజకీయ లేదా ఇతర జోక్యాలకు తలొగ్గ కుండా చట్ట ప్రకారం చర్య లు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.శ్రావణ మాసంలో జిల్లాలో జరిగే వివాహాలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, సీడీపీఓల ద్వారా వివాహాలకు సంబం ధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించి, అనుమానాస్పద సందర్భా ల్లో తక్షణమే పరిశీలన చేపట్టాలని ఆదేశించారు.రాబోయే రోజుల్లో జిల్లాలో ని అన్ని ప్రాంతాల ప్రతిని ధులతో మరోసారి సమా వేశం నిర్వహించి బాల్య వివాహాల నివారణకు తీసు కుంటున్న చర్యలను సమీ క్షించనున్నట్లు తెలిపారు.“బాల్య వివాహాలకు స్వస్తి -- బాలికల భవిష్యత్తుకు భరోసా -- బాల్య వివాహ రహిత నారాయణపేట జిల్లా” అనే లక్ష్యంతో అంద రూ కలిసికట్టుగా పనిచే యాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.బాల్య వివాహాల నిర్మూలనకు మత పెద్దలు సహకరించాలినారాయణపేట జిల్లాలో బాల్య వివాహాల నిర్మూల నకు పూజారులు, పురోహి తులు, ఖాజీలు, పాస్టర్లు, మత పెద్దలు, తల్లిదండ్రు లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సమష్టిగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కోరారు.వివాహం ఒక పవిత్రమైన కార్యక్రమమని, అయితే బాల్య వివాహం మాత్రం చట్టవిరుద్ధమైనదని స్పష్టం చేశారు. కాలానుగుణంగా సమాజంలో మార్పులు వస్తున్నాయని, ప్రస్తుతం బాలల హక్కులు, విద్య, ఆరోగ్యం, భద్రతకు అత్యం త ప్రాధాన్యత ఇస్తున్నా మని తెలిపారు.బాల్య వివాహాల కారణంగా బాలికల విద్య మధ్యలోనే ఆగిపోవడంతో పాటు రక్తహీనత, చిన్న వయ సులో గర్భధారణ, ప్రసవ సమయంలో సమస్యలు వంటి అనేక ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు.ఒక బాలికకు 18 సంవత్స రాలు పూర్తయ్యే వరకు తల్లిదండ్రులు ఆమెకు సంర క్షకులుగా ఉండి, చదువు, ఆరోగ్యం, భద్రత, భవిష్య త్తుపై దృష్టి పెట్టాలని సూచించారు.వివాహ ముహూర్తం నిర్ణయించే సమయంలో జాతకం, గుణమేళనం వంటి అంశా లను ఏ విధంగా పరిశీలి స్తారో, అదే విధంగా వధూవ రుల వయస్సును కూడా అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించాలని పూజారు లు, పురోహితులు, మత పెద్దలను ఎస్పీ కోరారు.18 సంవత్సరాలు పూర్తికా ని బాలిక వివాహానికి అంగీ కరించకూడదని, వయస్సు పై అనుమానం ఉంటే వివాహాన్ని నిర్వహించకుం డా సంబంధిత అధికారుల కు సమాచారం అందించాల ని సూచించారు.ఆధార్ లేదా ఇతర ధృవపత్రాల్లో అనుమానాస్పద వివరాలు ఉన్నా, తప్పుడు ధృవప త్రాలు సమర్పించినా వాటి ని ఆధారంగా చేసుకుని వివాహం నిర్వహించకుండా పోలీస్ అధికారులు, సీడీ పీఓలకు సమాచారం ఇవ్వా లని తెలిపారు.బాల్య వివా హాన్ని నిర్వహించే వ్యక్తులు కూడా చట్టపరమైన చర్యల కు బాధ్యులవుతారని, బాల్య వివాహ నిషేధ చట్టంలోని నిబంధనలను ప్రతి పూజారి, పురోహితు డు, ఖాజీ, పాస్టర్, మత పెద్ద తప్పనిసరిగా తెలుసు కోవాలని సూచించారు.తల్లిదండ్రులు, బంధువులు లేదా ఇతరుల నుంచిబాల్య వివాహం నిర్వహించాలనే ఒత్తిడి వచ్చినప్పుడు, “18 సంవత్సరాలు పూర్తికాకుం డా వివాహం నిర్వహించ డం చట్టవిరుద్ధం” అనే విషయాన్ని స్పష్టంగా తెలియజేసి, చట్టాన్ని రక్షణగాఉపయోగించుకోవాలని సూచించారు. సమా జంలో పూజారులు, పురోహితులు, ఖాజీలు, పాస్టర్లు, మత పెద్దలకు ప్రజల్లో ప్రత్యేకమైన గౌర వం, విశ్వాసం ఉందని, వారి మాటలను ప్రజలు శ్రద్ధగా వింటారని ఎస్పీ తెలిపారు. అందువల్ల వివాహానికి వచ్చే తల్లి దండ్రులకు బాలిక విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు ప్రాధాన్యతను వివరించి, బాల్య వివాహాల నిరోధంలో వారు ముందుండాలని కోరారు.శీఘ్రమే పుత్రప్రాప్తి రస్తు” అనే దీవెనతో పాటు “విద్యా ప్రాప్తిరస్తు, ఉద్యోగ ప్రాప్తిరస్తు” అని ఆశీర్వదిం చాలని ఎస్పీ సూచించారు.బాలికలకు కేవలం వివాహ మే జీవిత లక్ష్యంగా కాకుం డా విద్య, ఉద్యోగం, స్వయం సమృద్ధి, మంచి భవిష్యత్తు లక్ష్యాలుగా ఉండేలా సమాజం ప్రోత్స హించాలన్నారు.బాల్య వివాహం జరుగుతోందని తెలిసిన వెంటనే సంబంధి త అధికారులకు సమాచా రం అందించాలని సూచిం చారు. వయస్సుపై అను మానం ఉన్న సందర్భాల్లో స్వయంగా నిర్ణయం తీసుకోకుండా పోలీస్ శాఖ, సీడీపీఓ లేదా సంబంధిత అధికారులను సంప్రదించా లని తెలిపారు.బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించి నారాయణ పేట జిల్లాను బాల్య వివా హ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం” అని ఎస్పీ పిలుపునిచ్చారు.“బాలికకు మంచి విద్య అందాలి.. మంచి ఉద్యోగం రావాలి.. తన కాళ్లపై తాను నిలబ డాలి.. అదే మనందరి ఆశీర్వాదం కావాలి” అని పేర్కొన్నారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలన కు అవగాహన కల్పిస్తూ ముద్రించిన బ్రోచర్లను ఎస్పీ తో కలసి కలెక్టర్ ఆవిష్క రించారు.ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ రాజేందర్ గౌడ్, డీపీఆర్ఓ రషీద్, డీసీపీఓ కరిష్మా, చైల్డ్‌లైన్ తిరుపతయ్య, సీడీపీఓలు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అంత్య క్రియలకు ఆర్థిక సహాయం.



లోకల్ గైడ్ జడ్చర్ల ఆగస్ట్ 13జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామపంచాయతీ లోని నర్సంపల్లి తండాకు చెందిన జరుపుల చాందీ (46) సంవత్సరాలు అనారోగ్యంతో మరణించారు. ఈ విషయాన్ని బి ఆర్ ఎస్ పార్టీ యువనేత చించోడు అభిమన్యు రెడ్డికి తెలుపగా, ఆయన వెంటనే స్పందించి సంతాపం తెలిపి యువసేన సభ్యుల ద్వారా ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సుశీల రమేష్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ శంకర్ నాయక్, వార్డు మెంబర్లు రెడ్యానాయక్, సంతోష్ నాయక్, శివాజీ నాయక్, రవి నాయక్, ఠాగూర్ నాయక్, రమేష్ నాయక్, కిషన్ నాయక్, మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో ఘనంగా అన్నదానం

**మధిర ఆగస్టు 13: లోకల్ గైడ్:ఖమ్మం జిల్లా ప్రజలకు సుపరిచితురాలు, ఫైర్‌బ్రాండ్ నాయకురాలు, కేంద్ర మాజీ మంత్రివర్యులు, ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు, పేదల పాలిట పెన్నిధిగా పేరుగాంచిన శ్రీమతి రేణుకా చౌదరి గారి జన్మదినం సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న మతిస్థిమితం కోల్పోయిన మానసిక వికలాంగులకు శ్రీమతి రేణుకా చౌదరి అభిమానులు జవ్వాజి ఆనందరావు , మిత్రబృందం ఆధ్వర్యంలో మహోన్నతమైన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీమతి రేణుకా చౌదరి జన్మదిన శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తూ, ఆమె మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. అలాగే ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలోని అభాగ్యులకు అన్నదానం నిర్వహించిన అభిమానులు మరియు మిత్రబృందానికి ఆశ్రమ నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో శ్రీ జవ్వాజి ఆనందరావు, డీసీసీ కార్యదర్శి శ్రీ కర్లపూడి అప్పారావు, మండల నాయకులు శ్రీ అవుల గురుబ్రహ్మం, శశ్రీజల్లేపల్లి ప్రసాద్, శ్రీ బాధ సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.**

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రంగారెడ్డి



# ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర లో వరల్డ్ ఆర్గాన్ డొనేషన్ డే

మధిర,ఆగస్టు13: లోకల్ గైడ్:వరల్డ్ ఆర్గాన్ డొనేషన్ డే సందర్భంగా కళాశాల లో ప్రిన్సిపల్ శంకర్ .తౌరియా ఆధ్వర్యంలో పృధ్వి, రాము మోహన్ నాయక్, లంకా కొండయ్య , ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూప్రతి సంవత్సరం ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా అవయవ దానం యొక్క ప్రాముఖ్యతను మనం గుర్తుచేసుకోవాలి. మన మరణానంతరం దానం చేసే ఒక అవయవం మరొకరి జీవితంలో కొత్త ఆశను నింపగలదు.అవయవ దానం అనేది కేవలం ఒక దానం కాదు--- ఒక మనిషికి జీవితాన్ని అందించే మహోన్నత మానవతా కార్యక్రమం. సమాజంలో అవయవ దానంపై ఉన్న అపోహలను తొలగించి, అవగాహన పెంచడంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలి.మీ కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు సమాజంలోని ప్రతి ఒక్కరికీ అవయవ దానం ప్రాముఖ్యతను తెలియజేయండి. మనలో మానవత్వం, సేవాభావం, బాధ్యతాయుతమైన ఆలోచనలను పెంపొందించుకుందాం.అవయవ దానం చేయండి -- మరణించిన తర్వాత కూడా మరొకరి జీవితంలో వెలుగుగా నిలవండి.లిఈ కార్యక్రమంలో ఖ గురవయ్య,+ విక్రమ్, =జం సాంబయ్య,దీ ఉపేందర్,ు నాగరాజు, ు దేవదాసు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఉన్నారు.

## కల్లూరులో పలు కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్

కల్లూరు, ఆగస్టు 13: లోకల్ గైడ్:పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు (ఖం) తండ్రి కీ.శే. కొత్తపల్లి పుల్లయ్య దశదినకర్మ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పుల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అదేవిధంగా కల్లూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ చైర్మన్ దారా రంగా తల్లి దారా భారతి మృతి చెందడంతో, ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం దారా రంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.హైదరాబాద్‌లో ఉన్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు చరవాణి ద్వారా దారా రంగా గారిని పరామర్శించి, కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉస్మాన్, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొట్రు అర్జున్ రావు, కల్లూరు పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పెన్షన్- సువర్ణ అవకాశం. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేయూత పెన్షన్ కార్యక్రమం.



లోకల్ గైడ్ జడ్చర్ల ఆగస్ట్ 13తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేయూత పెన్షన్ కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునేందుకు మరో అవకాశం కల్పిస్తుంది.క్రింది కేటగిరీలకు చెందిన అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. 1). వితంతు పెన్షన్.2). చేనేత కార్మికుల పెన్షన్.3). డయాలసిస్ పేషెంట్ల పెన్షన్.4). ఒంటరి మహిళా పెన్షన్.5). కల్లు గీత కార్మికుల పెన్షన్.6). ఫైలేరియా బాధితుల పెన్షన్.ఈ నెల 16వ తేదీ నుంచి కొత్తగా చేయుత పెన్షన్ల ప్రక్రియను, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క ప్రారంభించనున్నట్లు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి తెలిపారు.కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ పథకానికి సంబంధించిన వివరాలను అర్హులైన లబ్ధిదారులకు తెలియజేసి, వారికి దరఖాస్తు చేసుకునే విధంగా సహకరించాలని అన్నారు.

## వృద్ధాప్య పింఛన్ల దరఖాస్తులను అధికారులు స్వీకరించాలి.

ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మేడి హరికృష్ణ



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. ప్రభుత్వ అధికారులు స్వీకరిస్తున్న పెన్షన్ల దరఖాస్తుల్లో వృద్ధాప్య పింఛన్ల దరఖాస్తులను కూడా తప్పనిసరిగా స్వీకరించాలని 'ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ' వ్యవస్థాపక చైర్మన్ మేడి హరికృష్ణ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఆసరా కోసం ఎంతోమంది వయోవృద్ధులు ఎదురుచూస్తున్నారని, వారి పరిస్థితిని అర్థం చేసుకుని దరఖాస్తులు సమర్పించడానికి అవకాశం కల్పించాలన్నారు. ప్రస్తుతం అధికారులు చేపడుతున్న పింఛన్ల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియలో వృద్ధాప్య పెన్షన్లను మినహాయించకుండా, వారి నుంచి కూడా దరఖాస్తులు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన ప్రతి వృద్ధునికి పింఛన్ అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. ఎస్

## గురు కుంట గ్రామంలో కలుపు మొక్కల నివారణ చర్యలు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి గ్రామపంచాయతీ పాలకవర్గం.




లోకల్ గైడ్ జడ్చర్ల ఆగస్ట్ 13 జడ్చర్ల నియోజకవర్గం నవాబుపేట మండల పరిధిలోని గురుకుంట గ్రామపంచాయతీలో గురువారం రోజు, వర్షాకాలంలో గ్రామంలో దోమలు, క్రిమి కీటకాలు పెరగకుండా నివారించేందుకు గురుకుంట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కలుపు మొక్కల నివారణ చర్యలు చేపట్టడం జరిగింది. గ్రామంలోని ప్రధాన రహదారులు, అంబేద్కర్ విగ్రహ పరిసరాలు, ఖాళీ స్థలాలు మరియు నివాస ప్రాంతాల్లో పెరిగిన కలుపు మొక్కలపై మందు పిచికారి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు, ప్రజారోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గ్రామ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి గ్రామాభివృద్ధికి సహకరించాలని గ్రామపంచాయతీ పాలకవర్గం కోరింది.

## యాఖత్ స్ఫూర్తి తో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

**లోకల్ గైడ్ ఆగస్టు 13 మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా కురవి మండలం నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రజల హక్కుల కోసం పోరాడిన అసువులు బాసిన లియకత్ అలీ స్ఫూర్తి తో పాలకవర్గ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు కురవి మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో అమరజీవి లియాఖత్ అలీ 22వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసిన సుధాకర్ రెడ్డి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిత్తనూరు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం, తను నమ్మిన ఆశయం కోసం చివరి కంట నిలబడ్డ లియా ఖత్ భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఏండ్లు గడిచిన వారి ఆలోచన విధానం, వారి ఆశయం వారు చేసిన సేవలు నిరంతరం మనకు స్ఫూర్తినిస్తు ముందుకు నడిపిస్తుంటాయని కొనియాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాలగాని శ్రీనివాస్, సిపిఐ కొరవి గ్రామ కార్యదర్శి తురక రమేష్, కన్నె వెంకన్న, దూదికట్ల సారయ్య, కలగూర నాగరాజు మిత్రులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు**

## శ్రీ శ్రీ శ్రీ ఉరుకుంట పోచమ్మ దేవాలయం కమిటీ హాల్ నిర్మాణం కోసం భూమి పూజ.

ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సహకారంతో నిధుల ఏర్పాటు.

లోకల్ గైడ్ జడ్చర్ల ఆగస్ట్ 13 జడ్చర్ల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ ఊరుకుంటా పోచమ్మ దేవాలయం అభివృద్ధిలో భాగంగా, గుడి వెనుక భాగంలో ఉన్న స్థలంలో కమిటీ నిర్మించడానికి దేవాలయ కమిటీ సభ్యులు భూమి పూజ నిర్వహించారు. నూతనంగా ఎన్నుకోబడ్డ దేవాలయ కమిటీ అధ్యక్షులు పాత బజార్ విక్రమ్ ఉపాధ్యక్షులు, బత్తుల బాలరాజ్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ వంశీకృష్ణ చారి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండు వెంకటేష్, మరియు ఒకసారి రమేష్ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించడం జరిగింది. కమిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సహకారంతో భవన నిర్మాణానికి నిధులు చేకూర్చారు. దీనికి సంబంధించిన భక్తులు మరియు పాత బజారు వాసులు హర్షం వ్యక్తం చేశారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన అభిమన్యు రెడ్డి.

లోకల్ గైడ్ జడ్చర్ల ఆగస్ట్ 13జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామపంచాయతీలోని నంద్యానాయక్ తండాకు చెందిన కోడావత్ హన్యానాయక్(58) సంవత్సరాలు అనారోగ్యంతో మరణించారు.ఈ విషయాన్ని బి ఆర్ ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి కి తెలుపగా, ఆయన వెంటనే స్పందించి సంతాపం తెలిపి యువసేన సభ్యుల ద్వారా ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ శంకర్ నాయక్,వార్డు మెంబర్ మహమ్మద్ సీరాజ్,రవి నాయక్,పన్ని మోహన్ నాయక్,మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు ప్రశాంతత చేకూరుస్తాయి సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్

నారాయణపేట ఆగస్టు 13:క్రీడలు మానసిక శారీరక ప్రశాంతత కలిగిస్తాయని నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ అన్నారు.స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గురువారం నారాయణపేట లో కోర్టు జడ్జిల జట్టు, న్యాయవాదుల జట్ల మధ్య క్రికెట్ పోటీ నిర్వహించారు. ఈ పోటీలో జడ్జిల జట్టులో జడ్జిలు సాయి మనోజ్, అవినాష్,కోర్టు సిబ్బంది పాల్గొనగా న్యాయవాదుల జట్టులో బార్ అసోసియే షన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, ఉపాధ్యక్షుడు నందు నామాజీ, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి యువ న్యాయ వాదులు పాల్గొన్నారు. రెండు జట్లు తలపడగా న్యాయవాదుల జట్టు విజయం సాధించింది.ఈ సందర్భంగా న్యాయవాద వృత్తిలో ఎప్పుడూ వత్తిడి లో వుండే న్యాయవా దులు,జడ్జిలు స్నేహ పూర్వక క్రికెట్ మ్యాచ్ ఆడడం ఎంతో ఆసక్తి కలిగించిందన్నారు.ఆటవిడుపు తో వత్తిడి దూరం అవుతుందన్నారు.ఈ పోటీ లో విజయం సాధించిన న్యాయవాదుల జట్టును ఆమె అభినందించారు.

## శ్రీ శ్రీ శ్రీ లోకాయపల్లి లక్ష్మమ్మ మాత ఉత్సవాలు ఘనంగా ప్రారంభం



నారాయణపేట ఆగస్టు 13: శ్రావణమాస ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీ లోక పల్లి లక్ష్మణ జాతర ఉత్స వాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి.గురువారం ఉదయం ఎక్లాస్పూర్ భక్తులు గ్రామ పెద్దలు, చిన్నారులు, ఆలయ కమిటీ సభ్యులందరూ, భక్తిశ్రద్ధలతో, మేళ తాళాలతో, భజనలు చేస్తూ, శ్రీ ఆలయ పూజారి, సోమశేఖర స్వామి, ఇంటి నుండి బయలుదేరి, నారాయణపేట పురవీధుల గుండా తిరుగుతూ, ఏ క్లాస్ పూర్ గ్రామం చేరుకొని శ్రీతిమ్మప్ప స్వామి దేవాలయము గుండా లక్ష్మమ్మ దేవాలయంకి పల్లకి సేవ చేశారు.ఇట్టి పల్లకి సేవలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు హరి నారాయణ బట్టడ్ , ఆలయ కమిటీ అధ్యక్షులు, శశికాంత్ యాదవ్ గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్ ,అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి పల్లకిని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నారాయణపేట మున్సిపా లిటీ వైస్ చైర్మన్ మంజుల రెడ్డి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు కన్న జగదీష్ , ఎల్ రాధాకృష్ణ , కూరగాయల రవికుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వేముల మధుసూదన్ రెడ్డి, సహకార దర్శి గొల్ల బుగ్గన, ఉషప్ప,సభ్యులు పిల్లి నరసింహులు, కే ఆనంద్, సంతోష్ నామాజీ, రమా. కాంత్ సలహాదారులు బండగొండ పెద్ద రాంరెడ్డి, ఆత్మారామ్ హెడ్క్. రాష్ట్రీయ స్వయంసేవక సంఘ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అమ్మవారి మహిళా సేవా సమితి సభ్యులు సురేఖ, చిలాల్ అరుణ,భక్తులు, పాల్గొని అమ్మవారి పల్లకి సేవ విజయవంతం చేశారు. ఉత్సవాల్లో భాగంగా నేటి శ్రావణ శుక్రవారం మొదటి శుక్రవారం సందర్భంగా భక్తులకు క్యూలైన్ నేర్పా ట్లు, మంచినీటి సౌకర్యం, వాహనాల పార్కింగ్, దేవా లయాలకు రంగుల అలంక రణ, పూలఅలంకరణ, భక్తులు నైవేద్యాలు సమ ర్పించుటకు, తగిన ఏర్పా ట్లు ఆలయ కమిటీ సభ్య లు చేయడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ లోకపల్లి లక్ష్మమ్మ మాత ను దర్శించుకొని అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందాలనీ కోరారు.

## తలకొండపల్లి లో ఎస్ఐఆర్ ప్రక్రియకు యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ సహకారం



లోకల్ గైడ్ ఆమనగల్లు, ఆగస్టు 13: భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్)లో భాగంగా రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ చురుకుగా పాల్గొని ప్రజలకు సహకారం అందించారు. ఓటర్ల గుర్తింపు, ఎన్యుమరేషన్ ఫారాల నింపడం, సందేహాల నివృత్తి తదితర అంశాల్లో బూత్ స్థాయి అధికారులతో కలిసి ఆయన సేవలందించారు.తలకొండపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 88 శాతం మంది ఓటర్లను గుర్తించే ప్రక్రియలో భాగంగా ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ సహాయ కేంద్రంలో పెరుమాండ్ల సురేష్ స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ముఖ్యంగా 18వ, 21వ పోలింగ్ బూత్‌లతో పాటు మరికొన్ని బూత్‌లలో బూత్ స్థాయి అధికారులకు సహకరిస్తూ ఓటర్లకు అవసరమైన సమాచారాన్ని అందించారు.భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సురేష్ పేర్కొన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్కరి ఓటు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచన మేరకు జూన్ 25 నుంచి ఆగస్టు 10 వరకు ప్రతిష్ఠాత్మకంగా కొనసాగిన ఎస్ఐఆర్ ప్రక్రియలో తలకొండపల్లి ప్రజలకు సహకరించడం తన బాధ్యతగా భావించానని పెరుమాండ్ల సురేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించిన బూత్ స్థాయి అధికారుల సేవలను ఆయన అభినందించారు. ప్రజలు అందించిన సహకారంతో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ సజావుగా సాగిందని పేర్కొన్నారు.

## యువశక్తితోనే దేశ ప్రగతి.. విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందించాలి

--బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

--10 వేల మంది విద్యార్థులతో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ



పెద్దపల్లి , ఆగస్టు13: (లోకల్ గైడ్ )యువశక్తిని సద్వినియోగం చేసుకుంటే దేశం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు అన్నారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే దేశభక్తి, జాతీయ భావాలను పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గురువారం పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా భారీ జెండా ర్యాలీని ఆయన ప్రారంభించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తిరంగా యాత్రలో దాదాపు 10 వేల మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చేతుల్లో జాతీయ జెండాలను పట్టుకుని విద్యార్థులు కదం తొక్కగా, ర్యాలీ దేశభక్తి నినాదాలతో హోరెత్తింది. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ.. హర్ ఘర్ తిరంగా వంటి కార్యక్రమాలు ప్రజల్లో దేశభక్తి, జాతీయ భావాలను మరింతగా పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. జాతీయ జెండా పట్ల గౌరవం, దేశం పట్ల ప్రేమ, సేవా భావాన్ని విద్యార్థుల్లో పెంపొందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశంగా భారత్ ఉందని, యువత ప్రతిభను సరైన మార్గంలో వినియోగించుకుంటే దేశం అన్ని రంగాల్లో మరింత ముందుకు సాగుతుందని రాంచందర్‌రావు తెలిపారు. భారత్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు విద్యా రంగంలోనూ అనేక సంస్కరణలు చేపట్టినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు, యువత భవిష్యత్తుకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు దేశవ్యాప్తంగా మెడికల్ కళాశాలలు, యూనివర్సిటీలను విస్తరిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. భారీ సంఖ్యలో విద్యార్థులు జాతీయ జెండాలతో ర్యాలీలో పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలకు నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, గోమాస శ్రీనివాస్, గొట్టిముక్కల సురేష్‌రెడ్డి, నల్ల మనోహర్‌రెడ్డి, చందుపట్ల సునీల్‌రెడ్డి, బల్మూరి వనిత, మీస అర్జున్‌రావు, కందుల సంధ్యారాణి, చల్ల నారాయణరెడ్డి, పెంజర్ల రాకేష్, కావేటి రాజగోపాల్, ఊషణ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# హాస్టళ్లలో విద్యార్థుల భద్ర తకు అత్యంత ప్రాధాన్యత

## జిల్లా కలెక్టర్ ప్రియాంక.



నారాయణపేట ఆగస్టు 13:నారాయణపేట జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాలు, గురుకు లాల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక సంబంధిత అధి కారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లా లోని వసతి గృహాలు, గురుకుల పాఠశాలలో ఖాళీ సీట్ల భర్తీ పై ఆయా వసతి గృహాల ప్రిన్సిపల్స్, ప్రత్యేక అధికారులు, వార్డెన్ల తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడు తూఇటీవల జిల్లాలోని ఎక్లాస్ పూర్ పాఠశాలలో జరిగిన పాము కాటు ఘటనను దృష్టిలో ఉంచుకుని హాస్టళ్ల పరిసరాల్లో పొదలు, చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉం చాలని, గదులు, నేలలు, గోడల్లోని రంధ్రాలను వెంట నే మూసివేయాలని సూచిం చారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డీ-వాటరింగ్ చేపట్టి నీరు నిల్వ ఉండ కుండా చూడాలని, దోమల నివారణకు చర్యలు తీసుకో వాలని ఆదేశించారు.బాలికల హాస్టళ్లలో ఆర్ బీ ఎస్ కే బృందాల ద్వారా ఆరోగ్య పరీక్షలు, అనీమి యా స్క్రీనింగ్ పూర్తి చేసి, విద్యార్థుల ఆరోగ్య వివరా లను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా అవ సరమైతే వెంటనే సమీప ఆసుపత్రికి తరలించాలని తెలిపారు.బాలికల హాస్ట ళ్లలో అనుమతి లేని వ్యక్తు ల ప్రవేశాన్ని నిరోధించి, సందర్శకుల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. ఆహార నాణ్యత, తాగు నీరు, భవనాల నిర్వహణ, విద్యార్థుల భద్రతపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు.అవసరమైన చోట్ల సీ ఎస్ ఆర్ నిధులతో ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుగురుకుల విద్యార్థు లకు మెరుగైన తాగునీటి సౌకర్యం కల్పించేందుకు అవసరమైన చోట్ల కొత్త ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు, పనిచేయని ఆర్వో ప్లాంట్ల మరమ్మతులకు సీ ఎస్ ఆర్ ద్వారా ప్రతిపాదనలు పంపించాలని అధికారుల ను ఆదేశించారు.

### ఖాళీ సీట్లను వెంటనే భర్తీ చేయాలి

జిల్లాలోని వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో ఉన్న ఖాళీ సీట్లను నిబంధనల ప్రకారం వెంటనే భర్తీ చేయా లని కలెక్టర్ ఆదేశించారు. హాస్టల్ వారీగా, తరగతి వారీగా ఖాళీల వివరాలను సిద్ధం చేసి, కలెక్టరేట్ నుంచి వచ్చిన దరఖాస్తులను పరి శీలించాలని సూచించారు.అర్హులైన విద్యార్థులను మెరిట్ ఆధారంగా ఎంపిక చేసి అడ్మిషన్లు పూర్తి చేయాలని, దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అవసరమై న చోట జోనల్ కార్యాల యానికి ప్రతిపాదనలు పంపించి అప్రూవల్ తీసు కోవాలని, అయితే ఈ ప్రక్రి య వల్ల అడ్మిషన్లలో జాప్యం జరగకుండా చూడా లని ఆదేశించారు. విద్యా ర్థులు అందుబాటులో ఉండి గురుకులాల్లో సీట్లు ఖాళీగా ఉండే పరిస్థితి రాకుండా, అందుబాటులో ఉన్న అన్ని ఖాళీలను సకాలంలో భర్తీ చేయాలని అధికారులకు ఆమె సూచిం చారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ఫణి కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రషీద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై కమిషనర్ కు వాసిరెడ్డి నరేష్ వినతి



గండిపేట్, ఆగస్టు 13 (లోకల్ గైడ్) నార్సింగి సర్కిల్ కార్పొరేషన్ మణికొండ డివిజన్లోని పలు కాలనీలలో నెలకొన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ వాసిరెడ్డి నరేష్ నార్సింగి సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ జి. లక్ష్మారెడ్డిని కలిసి వినతి పత్రాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా మణికొండలో పలు కాలనీలలో వీధి దీపాల సమస్య, వర్షాల ప్రభావంతో దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులు, పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలు అండర్ డ్రైనేజ్ తదితర అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యలపై డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి వెంటనే స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారని తెలిపారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని వాసిరెడ్డి నరేష్ అన్నారు.

## జర్నలిస్టు కుటుంబానికి పరామర్శ




పెద్దపల్లి , ఆగస్టు 13: (లోకల్ గైడ్ )ఏబీఎన్ ఆంధ్రజ్యోతి వీడియో జర్నలిస్టు పంది కుమార్ తండ్రి పంది వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పెద్దపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తోటి జర్నలిస్టులు మృతుని నివాసానికి వెళ్లి వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ దుఃఖ సమయంలో ఆ కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ప్రెస్ క్లబ్ తరఫున రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు: అంకరి ప్రకాష్, ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ యూనియన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్, టెంజూ జిల్లా ఉపాధ్యక్షులు కాల్వ రమేష్, లైశెట్టి రాజు, కేతిరెడ్డి పవన్ రెడ్డి, ఇజ్జగిరి వెంకటేష్, శేఖర్, గంట రవి, మూల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## యపడిన బాధితుడికి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.30,500 ఆర్థిక సాయం

**లబ్ధిదారుడికి చెక్కు అందజేసిన ఏఎంసీ డైరెక్టర్ తాళ్ల రవీందర్**

లోకల్ గైడ్‌ఆమనగల్లు, ఆగస్టు 13: రంగారెడ్డి జిల్లాఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సంకటోనిపల్లి గ్రామానికి చెందిన సాటూ విష్ణువర్ధన్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.30,500 ఆర్థిక సాయం మంజూరైంది. ఈ మేరకు మంజూరైన చెక్కును ఏఎంసీ డైరెక్టర్ తాళ్ల రవీందర్ లబ్ధిదారుడికి అందజేశారు.సుమారు ఆరు నెలల క్రితం విష్ణువర్ధన్ కుడి చేతికి గాయం కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందారు. చికిత్సకు అయిన ఖర్చులో కొంత మేరకు ఆర్థిక భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.30,500 మంజూరైనట్లు రవీందర్ తెలిపారు.ఈ సందర్భంగా తాళ్ల రవీందర్ మాట్లాడుతూ, అనారోగ్యం లేదా ప్రమాదాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.తన మిత్రుడు, సోదరుడు సాటూ విష్ణువర్ధన్‌కు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందడం పట్ల తాళ్ల రవీందర్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## గాయపడిన బాధితుడికి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.30,500 ఆర్థిక సాయం

**లబ్ధిదారుడికి చెక్కు అందజేసిన ఏఎంసీ డైరెక్టర్ తాళ్ల రవీందర్**

లోకల్ గైడ్‌ఆమనగల్లు, ఆగస్టు 13: రంగారెడ్డి జిల్లాఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సంకటోనిపల్లి గ్రామానికి చెందిన సాటూ విష్ణువర్ధన్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.30,500 ఆర్థిక సాయం మంజూరైంది. ఈ మేరకు మంజూరైన చెక్కును ఏఎంసీ డైరెక్టర్ తాళ్ల రవీందర్ లబ్ధిదారుడికి అందజేశారు.సుమారు ఆరు నెలల క్రితం విష్ణువర్ధన్ కుడి చేతికి గాయం కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందారు. చికిత్సకు అయిన ఖర్చులో కొంత మేరకు ఆర్థిక భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.30,500 మంజూరైనట్లు రవీందర్ తెలిపారు.ఈ సందర్భంగా తాళ్ల రవీందర్ మాట్లాడుతూ, అనారోగ్యం లేదా ప్రమాదాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.తన మిత్రుడు, సోదరుడు సాటూ విష్ణువర్ధన్‌కు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందడం పట్ల తాళ్ల రవీందర్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## పత్తి రైతులకు ఆధునిక యంత్రాలు అందజేత

**పత్తి ఉత్పాదకత పెంపే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



లోకల్ గైడ్ -- ఆమనగల్లు:పత్తి ఉత్పాదకత పెంపొందింపు మిషన్ 2026--2031లో భాగంగా రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు వ్యవసాయ శాఖడివిజన్ పరిధిలోని ఆమనగల్లు, మాడ్గుల మండలాల పత్తి రైతులకు రూ.20 లక్షల విలువైన ఆధునిక వ్యవసాయ యంత్రాలను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అందజేశారు. వివిధ మండలాల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో రైతులకు యంత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ పత్తి సాగులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. పత్తి ఉత్పాదకతను పెంచడంతో పాటు రైతులకు అవసరమైన మౌలిక వసతులు, సాంకేతిక సహకారం అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులకు అందుబాటులోకి వస్తున్న ఆధునిక యంత్రాలను సద్వినియోగం చేసుకుని సాగు ఖర్చులు తగ్గించుకోవడంతో పాటు ఉత్పాదకతను పెంచుకోవాలని సూచించారు.కల్వకుర్తి నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులను నిరంతరం కొనసాగిస్తామని కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు, బూట్లు పంపిణీ

**ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్, ఉప సర్పంచ్ విజయ్ రాథోడ్**



లోకల్ గైడ్ -- ఆమనగల్లు:రంగారెడ్డి జిల్లాఆమనగల్లు మండలం మేడిగడ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించిన ఏకరూప దుస్తులు, బూట్లను గురువారం పంపిణీ చేశారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్, ఉప సర్పంచ్ విజయ్ రాథోడ్ విద్యార్థులకు ఏకరూప దుస్తులు, బూట్లను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్, ఉప సర్పంచ్ విజయ్ రాథోడ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తమ తల్లిదండ్రులతో పాటు గ్రామానికి మంచి పేరు, ప్రతిష్ఠ తీసుకురావాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కోసం ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, బూట్లు, ఇతర సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని వారు సూచించారు.విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై శ్రద్ధగా చదువుతూ తమ ప్రతిభను చాటాలని, విద్యతోనే ఉన్నత భవిష్యత్తును నిర్మించుకోవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లేష్, సీతారాం, దేవేందర్, తావుర్య, కవిత, మణిపాల్, సితి భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వప్న, ఉపాధ్యాయులు సంతోషి, సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్‌పై ప్రకాష్‌రాజ్‌కు తల్లోజు ఆచారి సూటి ప్రశ్న

**"ఎస్ఐఆర్ ఫారం నింపి ఇచ్చారా? లేదా? మీ పేరు ఎలా ఉంటుంది?"**



లోకల్ గైడ్ ఆమనగల్లు: ఎస్ఐఆర్ ప్రక్రియపై సినీ నటుడు ప్రకాష్‌రాజ్ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేత, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి తీవ్రంగా స్పందించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై మాట్లాడుతున్న వారు ముందుగా తాము ఎస్ఐఆర్ ఫారం నింపి ఇచ్చారా? లేదా? అనే విషయాన్ని స్పష్టం చేయాలని ఆయన ప్రశ్నించారు."ఎస్ఐఆర్ ఫారం నింపి ఇచ్చారా? లేదు అయితే.. మీ పేరు ఎలా ఉంటుంది?" అంటూ ప్రకాష్‌రాజ్ ను తల్లోజు ఆచారి సూటిగా ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని, ఓటర్ల జాబితా సక్రమంగా ఉండేలా చూడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియపై విమర్శలు చేసే ముందు దాని ఉద్దేశం, అవసరాన్ని అర్థం చేసుకోవాలని ఆచారి సూచించారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా, పకడ్బందీగా ఉండేందుకు చేపడుతున్న ప్రక్రియపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని కోరారు.ఎస్ఐఆర్ విషయంలో ప్రజల్లో అనవసరమైన అపోహలు, గందరగోళం సృష్టించకుండా వాస్తవాలను తెలుసుకోవాలని ఆయన సూచించారు. ఓటర్ల జాబితా సక్రమంగా ఉండటం ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎంతో అవసరమని తల్లోజు ఆచారి పేర్కొన్నారు.

## ఆమనగల్లులో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

**ముువ్వన్నెల జెండాలతో కదంతొక్కిన వేలాది మంది విద్యార్థులు, యువత**

**దేశ ఐక్యత, సమగ్రతకు త్రివర్ణ పతాకం ప్రతీక: తల్లోజు ఆచారి**





లోకల్ గైడ్ -- ఆమనగల్లు, ఆగస్టు 13:స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ఆమనగల్లు పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో గురువారం భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. బీజేపీ ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీకి జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు.చౌరస్తా నుంచి ప్రారంభమైన తిరంగా ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగింది. వేలాది మంది విద్యార్థులు, యువకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బీజేవైఎం, ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు చేతుల్లో మువ్వన్నెల జెండాలు పట్టుకుని ఉత్సాహంగా పాల్గొన్నారు. 'భారత్ మాతాకీ జై', 'వందేమాతరం' నినాదాలతో ఆమనగల్లు పురవీధులు మార్మోగాయి. భారీ సంఖ్యలో విద్యార్థులు త్రివర్ణ పతాకాల తో పాల్గొనడంతో పట్టణంలో దేశభక్తి వాతావరణం నెలకొంది.దేశ ఐక్యతకు త్రివర్ణ పతాకం ప్రతీక: ఆచారిఈ సందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. మువ్వన్నెల జెండా దేశ గౌరవం, స్వాతంత్ర్యం, ఐక్యత, సమగ్రతకు ప్రతీక అని పేర్కొన్నారు.ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి భావాన్ని చాటాలని కోరారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు భారతదేశ చరిత్రను, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, రాజ్యాంగ విలువలను తెలుసుకుని జాతీయ భావంతో ముందుకు సాగాలని సూచించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా ఎదుగుతూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆచారి అన్నారు. దేశ ప్రగతిలో సైనికులు, రైతులు, శాస్త్రవేత్తలు, యువతతో పాటు ప్రతి భారతీయుడి పాత్ర కీలకమని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం కేవలం జాతీయ జెండాను ఎగురవేయడం మాత్రమే కాదని, దేశం పట్ల మనకున్న గౌరవం, బాధ్యత, దేశభక్తిని చాటే గొప్ప కార్యక్రమమని తల్లోజు ఆచారి అన్నారు. దేశ ప్రగతి, జాతీయ భావనను మరింత విస్తృతం చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు.భారీగా పాల్గొన్న బీజేపీ శ్రేణులుఈ కార్యక్రమంలో ఆమనగల్లు మాజీ జెడ్పీటీసీ కండె హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు చెక్కల లక్ష్మణ్, మాజీ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మాజీ కౌన్సిలర్ కృష్ణ యాదవ్, చెన్నకేశవులు, కృష్ణా నాయక్, బండెల రామచంద్రారెడ్డి, పార్లమెంట్ బీజేవైఎం కో-కన్వీనర్ రవి రాథోడ్, అసెంబ్లీ బీజేవైఎం ఇన్‌చార్జ్ పద్మ అనిల్, మున్సిపాలిటీ బీజేవైఎం అధ్యక్షుడు గోరటి భరత్, కల్వకుర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, బీసీ మోర్చా అధ్యక్షుడు బన్నె నరసింహ, ఆచారి మిత్రమండలి అధ్యక్షుడు మట్ట పరమేష్, నాటు శివ, సిరి శ్రీశైలం, లండన్ మల్లేష్, సుమన్ నాయక్, బాలు నాయక్, వెంకట్ నాయక్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యులు, యువజన మోర్చా నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని తిరంగా ర్యాలీని విజయవంతం చేశారు.

## దేశ సమగ్రత, ఐక్యతను కాపాడే జనరేషన్‌గా యువత ఎదగాలి:



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 13:దేశ సమగ్రత, ఐక్యతను కాపాడే జనరేషన్ గా యువత ఎదగాలని బీజేపీ వనపర్తి జిల్లా అధ్యక్షులు డి నారాయణ అన్నారు. గురువారం దేశభక్తి, జాతీయ సమైక్యత, దేశ సమగ్రతను చాటుతూ వనపర్తి పట్టణంలో హర్ ఘర్ తిరంగా యాత్రను భారతీయ జనతా పార్టీ జిల్లా కన్వీనర్ బచ్చు రాములు ఆధ్వర్యంలో జాతీయ జెండాతో భారీ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు దేశం పట్ల బాధ్యత, జాతీయ భావన, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు."దేశద్రోహానికి పాల్పడే జనరేషన్‌గా కాకుండా, దేశం కోసం, దేశ సమగ్రతను కాపాడే జనరేషన్‌గా యువత తయారు కావాలి" అని ఆయన పిలుపునిచ్చారు. దేశాన్ని బలంగా, ఐక్యంగా ఉంచడంలో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను నేటి యువత గుర్తుంచుకోవాలని సూచించారు. జాతీయ జెండా కేవలం ఒక వస్త్రం కాదని, అది దేశ గౌరవం, స్వాతంత్ర్యం, త్యాగం, ఐక్యతకు ప్రతీక అని తెలిపారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిలో దేశభక్తి భావాన్ని పెంపొందించడమే లక్ష్యమని,ప్రతి కుటుంబం జాతీయ జెండాను గౌరవంగా ఎగురవేసి దేశ స్వాతంత్ర్య విలువలను గౌరవించాలని ఆయన కోరారు. దేశ సమగ్రత, సార్వభౌమత్వం, ఐక్యతను కాపాడేందుకు ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత దేశ నిర్మాణంలో చురుకైన పాత్ర పోషించాలని అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రతి ఇంటికీ తీసుకెళ్లి, ప్రతి కుటుంబంలో జాతీయ భావాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తామని బీజేపీ నాయకులు తెలిపారు. దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకుంటూ, జాతీయ జెండా గౌరవాన్ని కాపాడుతూ దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.---- 80 మీటర్ల జాతీయ జెండాతో విద్యార్థుల ర్యాలీ.. ---- న్యాయవాదులకు, ఆటో డ్రైవర్లకు జాతీయ జెండాల పంపిణీ...సుమారు 80 మీటర్ల భారీ జాతీయ జెండాను విద్యార్థులు చేతబట్టి పట్టణ ప్రధాన వీధుల గుండా ర్యాలీగా సాగి దేశభక్తిని చాటారు. వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల నుంచి ప్రారంభమైన హర్ ఘర్ తిరంగా యాత్ర వివేకానంద చౌరస్తా, శంకర్‌గంజ్, గాంధీచౌక్, అంబేద్కర్ చౌక్, రాజీవ్ చౌక్ మీదుగా కొనసాగి శివాజీ చౌరస్తా వద్ద ముగిసింది. ర్యాలీ మార్గమంతా విద్యార్థులు చేతుల్లో జాతీయ జెండాలను పట్టుకుని 'భారత్ మాతాకీ జై', 'వందే మాతరం' వంటి దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా ముందుకు సాగారు. భారీ జాతీయ జెండాతో విద్యార్థులు నిర్వహించిన ర్యాలీ పట్టణ ప్రజలను ఆకట్టుకుంది. ర్యాలీ కొనసాగుతున్న సమయంలో ప్రజలు, వ్యాపారులు, యువత, మహిళలు ఆసక్తిగా తిలకిస్తూ జాతీయ జెండాకు గౌరవం తెలిపారు. పలుచోట్ల ప్రజలు ర్యాలీకి మద్దతు తెలుపుతూ దేశభక్తిని చాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఇన్‌చార్జ్ బొక్క బాలెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతూరి బుడ్డన్న, శ్రీశైలం, మెంటం పల్లి పురుషోత్తం, రామన్న, గారి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు అనుజ్ఞా రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు మున్నూరు రవీందర్, కుమారస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, శ్రీనివాస్ గౌడ్, కల్పన, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భాషటి శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ సుమిత్రమ్మ, అలివేలు, 26వ వార్డు కౌన్సిలర్ విజయ్, జిల్లా కార్యదర్శి సూర్యాదవ్, కృష్ణ గౌడ్, సరోజ బీజేపీ జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, అధికార ప్రతినిధి నక్క మహేష్, దాసరాజుల ప్రవీణ్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గంధం ప్రవీణ్, మహిళా మోర్చా నాయకురాలు కవిత, యువమోర్చా అధ్యక్షుడు అరవింద్, మైనార్టీ మోర్చా నాయకుడు ఖలీల్, బత్తిని మధుసూదన్, కంచరవి, మోహన్ సాగర్, తిరుపతయ్య, రాయన్న సాగర్, శివకుమార్, నవీన్, చందు, చిన్న రాయుడు తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా పార్కుల పరిరక్షణకు హైడ్రాకు ఫిర్యాదు

**స్ప్రింగ్‌ఫీల్డ్ ఎన్‌క్లేవ్ లేఅవుట్‌లో**

**ఆక్రమణలపై సమగ్ర విచారణ జరపాలి**

**అక్రమ నిర్మాణాలు తొలగించి**

**ప్లాట్ యజమానుల ఆస్తులకు రక్షణ కల్పించాలి**

**హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన మెట్టు సూర్య ప్రకాష్**



హైదరాబాద్ ఆగస్టు 13 (లోకల్ గైడ్ ప్రతినిధి)మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా మేడ్చల్ మండలం కండ్లకోయ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 43లో ఉన్న స్ప్రింగ్‌ఫీల్డ్ ఎన్‌క్లేవ్ లేఅవుట్‌లో ప్రజా పార్కులుగా కేటాయించిన స్థలాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) కమిషనర్‌కు ఫిర్యాదు అందింది.లేఅవుట్‌లో ప్రజా పార్కుల భూముల ఆక్రమణ, అనుమతి లేని నిర్మాణాలు, ప్లాట్ యజమానుల ఆస్తులపై హక్కులు సాధించేందుకు జరుగుతున్న ప్రయత్నాలపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలు వెలుగులోకి తేవాలని ఫిర్యాదుదారు మెట్టు సూర్య ప్రకాష్ కోరారు. ఈ ఫిర్యాదును హైడ్రా కార్యాలయం 07-07-2026న ఇన్‌వర్డ్ నంబర్ 354తో స్వీకరించి నమోదు చేసింది.311.11 చదరపు గజాల స్థలానికి యాజమాన్యంతనకు లేఅవుట్‌లోని ఫ్లాట్ నంబర్ 39లో 311.11 చదరపు గజాల స్థలం ఉందని సూర్య ప్రకాష్ తెలిపారు. డాక్యుమెంట్ నంబర్ 8811/2000 ద్వారా రిజిస్టర్డ్ సేల్ డీడ్‌తో ఆ స్థలానికి తాను యజమానిగా ఉన్నానని, రెండు దశాబ్దాలకు పైగా ఎలాంటి అంతరాయం లేకుండా స్థలాన్ని అనుభవిస్తున్నానని వివరించారు.తన స్థలంలో నిర్మాణానికి సంబంధించి గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ నుంచి 24-03-2021న పర్మిట్ నంబర్ 3148/జి1/2021/004తో అనుమతి పొందినట్లు తెలిపారు. విద్యుత్ మీటర్ కూడా తన పేరుతో ఉన్నట్లు పేర్కొన్నారు.సుమారు రెండు ఎకరాల పార్కు భూమిమెసర్స్ శాంతా శ్రీరామ్ ఎస్టేట్స్ అభివృద్ధి చేసిన ఈ లేఅవుట్‌కు అప్పటి హుడా అనుమతులు ఉన్నట్లు ప్రచారం చేసి పలువురు కొనుగోలుదారులకు ప్లాట్లు విక్రయించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మొత్తం 261 ప్లాట్లు ఉన్న లేఅవుట్‌లో సుమారు 2 నుంచి 3 ప్రజా పార్కులను దాదాపు రెండు ఎకరాల విస్తీర్ణంలో కేటాయించినట్లు తెలిపారు.ఈ పార్కు స్థలాలు ప్రజా అవసరాల కోసం కేటాయించిన భూములని, వాటిని ఇతర అవసరాలకు వినియోగించడం లేదా విక్రయించడం జరగకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.అక్రమ నిర్మాణాలు, బెదిరింపుల ఆరోపణలుతన స్థలాన్ని ఆక్రమించేందుకు కొందరు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా తాత్కాలిక నిర్మాణాలు చేపడుతున్నారని సూర్య ప్రకాష్ ఆరోపించారు. తన ఆస్తిపై ఇతరులు హక్కులు ప్రకటించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ క్రమంలో తనపై ఒత్తిడి, బెదిరింపులు కూడా జరుగుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.గతంలో కూడా ఇదే లేఅవుట్‌లోని తన ఫ్లాట్ నంబర్ 152ను ఒత్తిడి కారణంగా 2018లో విక్రయించాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. తన ప్లాట్‌కు వెళ్లేమార్గాలను ఆక్రమించడంతో విక్రయించడం మినహా మరో మార్గం లేకుండా పోయిందని ఆరోపించారు.లేఅవుట్‌కు సంబంధించిన ఆస్తుల విషయంలో డబుల్ రిజిస్ట్రేషన్లు, ఇతర వివాదాలు ఉన్నాయని కూడా ఫిర్యాదుదారు ఆరోపించారు. ప్రజా పార్కులుగా కేటాయించిన స్థలాలను ఇతర సంస్థలకు బదిలీ చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే అంశాన్ని కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.రికార్డులు పరిశీలించి చర్యలు తీసుకోవాలిలేఅవుట్ అనుమతులు, భూమి రికార్డులు, రిజిస్ట్రేషన్లు, పార్కుల స్థలాల వివరాలు, నిర్మాణ అనుమతులు తదితర అంశాలపై సమగ్ర విచారణ జరపాలని సూర్య ప్రకాష్ హైడ్రాను కోరారు.విచారణలో అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు ఉన్నట్లు తేలితే వాటిని వెంటనే తొలగించాలని, ప్రజా పార్కుల కోసం కేటాయించిన భూములను పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే చట్టబద్ధంగా ప్లాట్లు కొనుగోలు చేసిన యజమానుల ఆస్తులకు రక్షణ కల్పించాలని కోరారు.విచారణ పూర్తయ్యే వరకు పార్కు స్థలాలపై ఎలాంటి విక్రయాలు, బదిలీలు, నిర్మాణాలు లేదా ఆక్రమణలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఫిర్యాదుతో పాటు లేఅవుట్ కాపీ, పోలీసు ఫిర్యాదు, సంబంధిత సేల్ డీడ్ల కాపీలు, మున్సిపల్అనుమతిపత్రాలనుహైడ్రాకుసమర్పించినట్లు సూర్య ప్రకాష్ తెలిపారు.ఈ సందర్భంగా హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో మాట్లాడుతూ ప్రజా పార్కుల భూములను కాపాడటంతో పాటు కష్టార్జితంతో ప్లాట్లు కొనుగోలు చేసిన యజమానుల హక్కులను రక్షించేందుకు అధికారులు తక్షణమే సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన కోరారు.వివరాలకు: మెట్టు సూర్య ప్రకాష్ -- ౦91-9000203033

## ఆమనగల్లు ఆసుపత్రికి మరిన్ని సదుపాయాలు

## మరో రూ.3 కోట్లతో మార్చురీ, కిచెన్ కమ్ డైనింగ్ హాల్, లిఫ్ట్



లోకల్ గైడ్ ఆమనగల్లు ఆగస్టు 13: రంగారెడ్డి జిల్లాఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రిని ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేలా ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తున్నామని డీసీహెచ్ఎస్ అనురాగి రెడ్డి తెలిపారు.ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో 50 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.17.50 కోట్లు కేటాయించిందని, భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ భవనానికి అవసరమైన అదనపు మౌలిక వసతుల కోసం మరో రూ.3 కోట్లు కావాలని అనురాగి రెడ్డి తెలిపారు.ముఖ్యంగా మార్చురీ, కిచెన్ కమ్ డైనింగ్ హాల్, లిఫ్ట్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. ఇవి అందుబాటులోకి వస్తే ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులకు మరింత మెరుగైన సేవలు అందుతాయని పేర్కొన్నారు.కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆమనగల్లు ఆసుపత్రి భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.ఆమనగల్లు ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించేలా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కోటయ్య, అశ్వర్, వైద్యులు నాగరాజు, వైద్య సిబ్బంది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మై భారత్ ఆధ్వర్యంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా




నారాయణపేట ఆగస్టు 13:భారత ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు, జిల్లా యువజన అధికారి వి. కోటా నాయక్ ఆదేశాల మేరకు మై భారత్ ఆధ్వర్యంలో నారాయణ పేట లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో "హర్ ఘర్ తిరంగా" కార్య క్రమాన్ని స్పెషల్ గ్రేడ్ కలెక్టర్ రాజేందర్ గౌడ్, ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించా రు.ఈ సందర్భంగా యువ త, విద్యార్థులకు 300 కు పైగా జాతీయ జెండాలను పంపిణీ చేసి, ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను గౌరవి స్తూ దేశభక్తి భావనతో కార్యక్రమంలో భాగస్వా ములు కావాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో మై భారత్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డి నేటర్ అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరి లో దేశభక్తి భావనను పెంపొందించడంతో పాటు జాతీయ జెండాపై గౌరవాన్ని మరింత బలపరచడం కోసం మై భారత్ ఆధ్వ ర్యంలో "హర్ ఘర్ తిరం గా" కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు తెలిపారు. యువ త, విద్యార్థులు ఇలాంటి దేశభక్తి కార్యక్రమాల్లో చురు కుగా పాల్గొని, ఇతరులకు కూడా స్ఫూర్తిగా నిలవాలని అన్నారు.ఈ సందర్భంగా స్పెషల్ గ్రేడ్ కలెక్టర్ రాజేంద ర్ గౌడ్ మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా అభి నందనీయమని, యువకు లలో, ప్రజలలో దేశభక్తి మరియు జాతీయ భావాల ను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపా ల్ యాదమ్మ, ఉపాధ్యాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆకలితో ఉన్నవారికి ఒక్క పూట అన్నం పెట్టి

## యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్





పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13 (లోకల్ గైడ్)సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల పునర్వాస కేంద్రంలో సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామానికి చెందిన అవిరినేని జ్యోతి సతీశ్ రావు పెళ్లిరోజు సందర్భంగా పెళ్లిరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ ఎన్ని దానాలు చేసినా ఇక చాలు అని చెప్పరు అదే ఒక అన్నదానం చేస్తే దొరుకుతుందని కడుపు నిండిన తర్వాత ఇక చాలు అని చెప్పే ఏకైక పదం ఉందంటే అది కేవలం అన్నదానంతోటేనని అన్నారు మా యువ సంకల్ప ఫౌండేషన్ ప్రధాన లక్ష్యం ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడమే అని అన్నారు. సతీష్ రావు చాలా కాలంగా మా ఫౌండేషన్ సహాయ సహకారాలు అందిస్తున్నారని వారు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతోటి ఆయురారోగ్యాలతోటి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు దేశెట్టి రమేష్, సెంటర్ ఇంచార్జ్ శ్రీనివాస్ సిబ్బంది సరస్వతి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి భరోసా అనారోగ్యంతో బాధపడుతున్న పెంట్యాకు రవీందర్ యాదవ్ పరామర్శ



( లోకల్ గైడ్ షాద్నగర్ )ఫరూఖ్‌నగర్ మండలం గిరాయిగుట్ట తండా గ్రామ పరిధిలోని నాగర్లగడ్డ తండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త నేనావత్ శ్రీను తండ్రి పెంట్యా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా పెంట్యా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. పెంట్యా త్వరగా కోలుకోవాలని రవీందర్ యాదవ్ ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో స్థానిక సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, సర్పంచ్ గీత వీరేశం, మాజీ సర్పంచులు చంద్రశేఖర్, మచ్చేందర్, నాయకులు రాయికల్ వెంకట్ రెడ్డి, కంది యాదయ్య గౌడ్, కిషన్ నాయక్, రమేష్ నాయక్, హనుమంతు, ఫుల్యా, శ్రీధర్, శ్రీకాంత్, రాజు తదితరులు ఉన్నారు.

## కాన్గల్ గ్రామంలో సీసీ కెమెరాలు ప్రారంభించిన సీఐ లతీఫ్



తొగుట్ట, ఆగస్టు 12( లోకల్ గైడ్): సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, శ్రీూ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సిద్దిపేట సురక్ష నేత్ర' కార్యక్రమంలో భాగంగా తొగుట్ట మండలం కాన్గల్ గ్రామంలో సీసీ కెమెరాలను సీఐ లతీఫ్ ప్రారంభించారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని ఆయన తెలిపారు.సీసీ కెమెరాలు శాంతిభద్రతల పరిరక్షణలో 'మూడో కన్ను'గా పనిచేస్తాయని, నేరస్థులను త్వరగా గుర్తించి పట్టుకోవడంలో ఇవి ఎంతో ఉపయోగపడతాయని సీఐ లతీఫ్ అన్నారు. ప్రజలు సీసీ కెమెరాల డీవీఆర్ బాక్సులను ఇతరులకు సులభంగా అందుబాటులో లేకుండా భద్రంగా ఉంచాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే 112కు సమాచారం అందించాలని కోరారు.సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, ఓటీపీ, బ్యాంకు వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని, తెలియని లింకులను క్లిక్ చేయకూడదని, నకిలీ ఏ్యాఖ ఫైళ్లను ఇన్‌స్టాల్ చేయవద్దని హెచ్చరించారు. సైబర్ మోసం జరిగితే వెంటనే 1930కు ఫిర్యాదు చేస్తే, పోగొట్టుకున్న నగదును ఫ్రీజ్ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసే మోసగాళ్లను నమ్మవద్దని, అలాంటి సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని కోరారు.నిరుద్యోగ యువత కోసం 'సిద్దిపేట ఉద్యోగమిత్ర' ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, యువత వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యువత మత్తు పదార్థాలు, డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు, ప్రజలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు.ప్రజల భాగస్వామ్యంతోనే 'సిద్దిపేట సురక్ష నేత్ర' కార్యక్రమం విజయవంతమవుతుందని, తోగుట్ట మండలం లోని కాలనీలు, ప్రధాన కూడళ్లు, గ్రామాలు నిరంతరం నిఘా పరిధిలోకి వచ్చేలా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ కోరారు.ఈ కార్యక్రమంలో తొగుట్ట ఎస్సై నవీన్, పోలీస్ సిబ్బంది రమేష్, గ్రామ సర్పంచ్ పిట్ల సత్తయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ప్రజాప్రతినిధులకు గ్రామ ప్రజలకు పోలీసుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## హరీశ్ రావు ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

### హనుమాన్ నగర్‌లో 102 మంది మహిళలకు ప్రాథమిక పరీక్షలు



సిద్దిపేట ఆగస్ట్ 13( లోకల్ గైడ్):సిద్దిపేట పట్టణ పరిధిలోని 2వ వార్డు హనుమాన్ నగర్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఆధ్వర్యంలో సింధు హాస్పిటల్ సహకారంతో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపును పార్టీ సీనియర్ నాయకులు మోహన్ లాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా 102 మంది మహిళలకు ప్రాథమిక క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.అనంతరం మోహన్ లాల్ మాట్లాడుతూ.. క్యాన్సర్ వ్యాధి పట్ల ఎలాంటి ఆందోళన చెందకుండా మహిళలు ముందస్తుగా అవగాహన కలిగి, అవసరమైన సమయంలో స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సిద్దిపేట మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా ఎమ్మెల్యే హరీశ్ రావు ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేసి మహిళలకు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పరీక్షల్లో పాజిటివ్ ఫలితం వచ్చిన మహిళలు ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని, వారికి అవసరమైన చికిత్స అందించేందుకు అన్ని విధాలా సహకారం అందిస్తామని చెప్పారు. మహిళలు అపోహలను వీడి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు ముందుకు రావాలని కోరారు.ఉచిత క్యాంపు ఏర్పాటుకు సహకరిస్తున్న సింధు హాస్పిటల్ యాజమాన్యానికి సిద్దిపేట మహిళల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంధం రాజు, దాబా యాదగిరి, పస్థం యాదగిరి, అరుణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల సర్వతోముఖాభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం.

### శానాయపల్లిలో నూతన గ్రామపంచాయతీ భవనం, మహిళా సమైక్య భవనం ప్రారంభం.

### ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశదారులకు నూతన వస్త్రాలు అందజేసిన ఎమ్మెల్యే..



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 13:గ్రామాల సర్వతోముఖాభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు.గురువారం రేవల్లి మండలం శానాయపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ ప్రజా భవనంతో పాటు మహిళా సమైక్య భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ, గ్రామాలను అభివృద్ధి చేస్తూ ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తు న్నామన్నారు. మహిళా సమైక్య భవనం ద్వారా గ్రామంలోని మహిళా సంఘాలకు మరింత ఉపయోగకరమైన వేదిక అందుబాటులోకి వచ్చిందని, మహిళలు ఆర్థిక, సామాజిక సాధికారతకు ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తుందన్నారు. మహిళా సంఘాలు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని మరింత ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ---- ఇందిరమ్మ ఇళ్లతో పేద కుటుంబాలకు సొంతింటి కల సాకారం.....శానాయపల్లి గ్రామానికి చెందిన మిద్దె శేషమ్మ, సవాయి రేణుక కుటుంబాలు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరయ్యారు.నూతన గృహాల్లోకి అడుగుపెడుతున్న



లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేసి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. సొంతింటి నిర్మాణంతో ప్రతి కుటుంబానికి భద్రత, ఆత్మగౌరవం కలుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామ న్నారు. గ్రామాల అభివృద్ధి విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, ప్రభుత్వ భవనాలు, మహిళా సంఘాల మౌలిక వసతులు తదితర రంగాల్లో అవసరమైన అభివృద్ధి పనులను చేపడుతున్నామని ఆయన చెప్పారు . ప్రజల అవసరాలను గుర్తించి గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని, శానాయపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలోఉమ్మడి గోపాల్ పే ట్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కే వెంకటేష్ , ఉమ్మడి గోపాల్ పే ట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంద సత్యశిలా రెడ్డి , రేవల్లి మండల అధ్యక్షుడు సుల్తాన్ అలీ, పీ ఏసీ ఎస్ అధ్యక్షులు లోడే రఘు, జిల్లా కార్యదర్శి వాడల పర్వతాలు , ఉమ్మడి గోపాల్ పే ట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అరెకంటి సిరిమల్లేష్ , ఉమ్మడి గోపాల్ పే ట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనకట్ల తిరుపతయ్య ,బండరాయి పాకుల గ్రామ సర్పంచ్ దూపణ రాజు గారు అదే గ్రామానికి చెందినటువంటి డిప్యూటీ సర్పంచ్ సుకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలో నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి

## బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ



గండిపేట్, ఆగస్టు 13 (లోకల్ గైడ్): విద్యార్థి దశలోనే ప్రతి ఒక్కరూ నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని మణికొండ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ విద్యార్థులకు సూచించారు. గురువారం నార్సింగి సర్కిల్ మణికొండ డివిజన్ పరిధిలోని తనీషా నగర్ హుడా కాలనీ లోని లోటస్ ప్రైవేట్ పాఠశాలల్లో ఇన్వెస్ట్ స్టిచర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు చక్కటి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలోనికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు బాధ్యత ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే సందేశాన్ని విద్యార్థులకు అందించారు. విద్యార్థుల స్కూల్ క్యాబినెట్ కు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించడం ద్వారా నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులను ఆయన అభినందించారు. పాఠశాల చైర్మన్ రవికుమార్, సీతారామదాసు, కృష్ణ కుమార్, తదితరులు కలసి ఎన్నికైన విద్యార్థులకు బ్యాడ్జీలు పాఠశాల జెండాలను సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ ఐటీఐలో ఘనంగా జాబ్ మేళా

### యువత ప్రైవేట్ రంగంలోని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి:

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా




అదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 13: ప్రభుత్వ ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా ప్రైవేట్ రంగంలో లభించే ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా యువతకు సూచించారు.గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఉద్యోగ మేళాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాబ్ మేళాలో పలు ప్రముఖ బహుళజాతి సంస్థలు, స్థానిక పరిశ్రమల ప్రతినిధులు పాల్గొని అర్హులైన అభ్యర్థులకు నేరుగా ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలు కలిగిన యువతకు మంచి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ఇలాంటి జాబ్ మేళాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.ప్రైవేట్ రంగంలో ప్రారంభ వేతనం తక్కువగా ఉన్నప్పటికీ, కష్టపడి పనిచేసే వారికి అనుభవంతో పాటు పదోన్నతులు, అధిక వేతనాలు సాధించే అవకాశాలు విస్తృతంగా ఉంటాయని అన్నారు. ఉద్యోగాన్ని ఒక అవకాశంగా స్వీకరించి నిరంతరం కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవచ్చని యువతకు సూచించారు.జాబ్ మేళాలో వివిధ కంపెనీలు వేర్వేరు విభాగాల్లో ఉద్యోగాల కోసం అభ్యర్థులను ఎంపిక చేశాయి. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఉద్యోగాలు సాధించిన యువతను ఆయన అభినందిస్తూ, తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి సంస్థలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారిణి మిల్కా, ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వివిధ కంపెనీల ప్రతినిధులు, అధ్యాపకులు, అధికారులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

## పిప్పల్‌దరిలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం



అదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 13:ఆదిలాబాద్ రూరల్ మండలం పరిధిలోని పిప్పల్‌దరి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా చేతుల మీదుగా నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి, లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించారు.ఈ సందర్భంగా కలెక్టర్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లు పేద ప్రజల ఆత్మగౌరవానికి, సొంతింటి కలకు ప్రతీకలని అన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. నిర్మాణాలను సకాలంలో పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడం సంతోషకరమన్నారు.భవిష్యత్తులోనూ అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం వర్తించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ రవీందర్, గ్రామ సర్పంచ్ లక్ష్మీబాయి, ఎంపీడీవో, తహసీల్దార్, గోవింద్, హౌసింగ్ శాఖ అధికారులు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గిరిజనుల గుండెల్లో కలెక్టర్ 'రాజర్షిషా' శ్రమ..

## ఊరికే ఆయన పేరిట నామకరణం!

అదిలాబాదు లోకల్ గైడ్ ఆగస్టు 13:పట్టిపీడిస్తున్న పేదరికం.. సరైన నివాసం లేక ఇబ్బందులు పడుతున్న మారుమూల కొలాం గిరిజనుల జీవితాల్లో జిల్లా కలెక్టర్ రాజర్షిషా సరికొత్త వెలుగులు నింపారు. నిరుపేదలకు ఇళ్ల పట్టాలతో పాటు 'ఇందిరమ్మ గృహాలు' మంజూరు చేసి, వారి సొంతింటి కలను నిజం చేయడంలో చూపిన ప్రత్యేక చొరవకు గిరిజనులు నీరాజనాలు పట్టారు. తమ బతుకుల్లో మార్పు తెచ్చిన అధికారిపై ప్రత్యేక అభిమానంతో, దహిగూడ కొలాం గూడేనికి 'రాజర్షిషాగూడ' అని నామకరణం చేసుకుని తమ కృతజ్ఞతను చాటుకున్నారు.గురువారం పిప్పలధరి పంచాయతీ పరిధిలోని దహిగూడ (రాజర్షిగూడ)లో పర్యటించిన జిల్లా కలెక్టర్, గ్రామంలో నిర్మాణం పూర్తయిన మూడు ఇందిరమ్మ గృహాలకు సంబంధించి గృహ ప్రవేశ వేడుకలను స్వయంగా ప్రారంభించారు. గతంలో 17 మంది పేద గిరిజనులకు ఇళ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, ఆయన చొరవతో మౌలిక వసతులు వేగవంతమయ్యాయని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో కలెక్టర్ గిరిజనులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాభివృద్ధికి మరిన్ని చర్యలు చేపడతామని హామీ ఇస్తూ.. పిప్పలధరి పంచాయతీ పరిధిలో మరో 10 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. గిరిజన కుటుంబాల ఆర్థిక ఎదుగుదలకు మేకలు, పాడి పశువుల (బర్రెల) యూనిట్ల మంజూరుతో పాటు మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ, డిగ్రీ చదివిన స్థానిక యువతకు ఆదిలాబాద్‌లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు.గ్రామంలో ప్రధాన సమస్యలైన కరెంట్, సెల్ నెట్‌వర్క్, రవాణా సౌకర్యాలపై కలెక్టర్ వెంటనే స్పందించారు. తరచూ విద్యుత్ నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఈఈని ఆదేశించగా, సెల్ టవర్ నిర్మాణం కోసం స్థలం కేటాయించి నెట్‌వర్క్ సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఆధార్ కార్డులు లేని వారికి వెంటనే కొత్త ఆధార్ల నమోదు పూర్తి చేయాలని ఇడిఎం, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. అలాగే మారుమూల మామిడికోరి గ్రామానికి రోడ్డు (జణ వర్క్) సౌకర్యం, జలసిరి కింద రైతులకు ఫార్మ్ పాండ్స్, అర్హులకు చేయూత పెన్షన్లు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ రవీందర్ రాథోడ్, పిడి హౌసింగ్ పీడీ శంకర్, స్థానిక తహశీల్దార్ గోవింద్, ఇతర ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు , గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: శిలకమర్రి రంరెడ్డి


## రిమ్స్ లో మరింత మెరుగైన వైద్య సేవలు అందించి భవిష్యత్తులో మరిన్ని ర్యాంకులు సాధించాలి:జిల్లా కలెక్టర్ రాజర్షిషా

అదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 13:బోధనా విధానం, మౌలిక వసతులు, ఇతర ప్రమాణాల ఆధారంగా ఐఐఆర్ఎఫ్ ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో రిమ్స్ వైద్య కళాశాల జాతీయ స్థాయిలో 139వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షాను రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, వైద్యుల బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్‌కు పూలమొక్కను అందజేసి ర్యాంకింగ్స్‌కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. వైద్య కళాశాలలో విద్యార్థులకు అందుతున్న నాణ్యమైన విద్య, సౌకర్యాల ఫలితంగానే ఈ గుర్తింపు లభించిందని డైరెక్టర్ తెలిపారు. ఈ ఘనత సాధించిన రిమ్స్ పాలకవర్గాన్ని, అధ్యాపకులను, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని మెరుగైన సేవలందించి ఇంకా మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు నరేష్, శిరీష్, సందీప్, ఇతర వైద్యులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం..




బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తికి చెందిన ఓ మహిళ అదృశ్యమైనట్లు వన్ టౌన్ సిఐ కె శ్రీనివాసరావు తెలిపారు.సిఐ తెలిపిన వివరాల ప్రకారం వడ్ల దేవరకొండ సంగీత ఈనెల 8నశనివారం ఉదయం బెల్లంపల్లిలోని హనుమాన్ గుడికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లింది.ఆ రోజు నుండి ఇప్పటివరకు ఇంటికి తిరిగి రాలేదు.అప్పటి నుండి ఆమె ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుందని తెలిపారు.భర్త వడ్ల శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు .వివరాలకు 8712656559, 9440521677,872580669,9704160903 సెల్ నెంబర్లలో సంప్రదించాలని సిఐ కోరారు.

## మహిళా సంఘాలతో కలిసి బతుకమ్మ పాటలకు స్టెప్పులు వేసిన మాజీమంత్రి.



అదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 13:ఆదిలాబాద్ సీసీఐ పరిశ్రమ పునర్ ప్రారంభం లక్ష్యంగా సీసీఐ సాధన సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు ఐదో రోజుకు చేరుకున్నాయి. గురువారం మహిళా సంఘాల ప్రతినిధులు దీక్షా శిబిరంలో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు.దీక్షా శిబిరాన్ని మాజీ మంత్రి జోగు రామన్న సందర్శించి మహిళా సంఘాల ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ పాటలకు ఉత్సాహంగా అడుగులు వేస్తూ దీక్షా శిబిరంలో ఉద్యమ స్ఫూర్తిని నింపారు.ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ ఆదిలాబాద్ యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో సీసీఐ సాధన సమితి చేపడుతున్న ఉద్యమానికి ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాల్సిన బాధ్యత ఉందన్నారు. యువత భవిష్యత్తు కోసం చేపడుతున్న ఈ ఉద్యమాన్ని రాజకీయ కోణంలో చూడటం సరికాదన్నారు.యువత పోరుగర్జన కార్యక్రమం విజయవంతం కావడాన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్, బీజేపీ నాయకులు ప్రొఫెసర్ కాసిం వీడియోను వైరల్ చేస్తూ సీసీఐ సాధన సమితి దీక్షా శిబిరాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం మానుకోవాలని హెచ్చరించారు. రాజకీయంగా తనను వ్యతిరేకిస్తే ఎదుర్కొంటామని, కానీ ఆదిలాబాద్ యువత భవిష్యత్తు కోసం జరుగుతున్న ఉద్యమాన్ని మాత్రం రాజకీయం చేయవద్దని సూచించారు.సీసీఐ పునర్ ప్రారంభం కోసం సీసీఐ సాధన సమితి చేస్తున్న ఉద్యమానికి తాను చివరి వరకు అండగా ఉంటానని జోగు రామన్న స్పష్టం చేశారు. కేవలం తనకే పేరు వస్తుందనే అక్కసుతో రాజకీయ కుట్రలు చేయకుండా, రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన రూ.250 కోట్ల నిధుల అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై ఆధారపడటం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు.ఆదిలాబాద్ యువతకు ఉద్యోగాలు వస్తాయనే లక్ష్యంతో జరుగుతున్న ఉద్యమానికి స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు మద్దతు ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించి సీసీఐ పునర్ ప్రారంభానికి కృషి చేయాలని కోరారు. యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే విధంగా వ్యవహరించడం తగదన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ సీసీఐ పరిశ్రమ పునర్ ప్రారంభం అయ్యే వరకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై నిరసన కార్యక్రమాలతో ఒత్తిడి పెంచుతామని జోగు రామన్న స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్వరూపారాణి, బొడగం మమత, పర్వీన్, మంజుల,శకుంతల, విజయ, వీణ, లక్ష్మి, పోచ్చక్క, ఆరిఫా బేగం, రాధా, మనిషా, గంగాసాగర్, తదితర మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీసీఐ పునఃప్రారంభం కోసం చేసిన ఉద్యమాల ఫలితంగానే అమిత్ షా ఆదిలాబాద్‌కు వచ్చారు: దర్శనాల మల్లేష్




అదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 13:ఆదిలాబాద్ సీసీఐ పరిశ్రమ పునఃప్రారంభం కోసం గతంలో 2014 నుండి 2016 మరియు నేటి వరకు జోగు రామన్న గారు మంత్రిగా కొనసాగిన సమయంలో ఆయన చేసిన కృషి మరియు సీసీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమాల ఫలితంగానే కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదిలాబాద్‌కు వచ్చారని సీసీఐ సాధన కమిటీ కన్వీనర్ దర్శనాల మల్లేష్ అన్నారు. ఇది నిజం కాదా? అని ఆయన మీడియా ముఖంగా ప్రశ్నించారు.గురువారం సీసీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో దర్శనాల మల్లేష్ మాట్లాడారు. 2014 నుంచి సీసీఐ పరిశ్రమ పునఃప్రారంభం కోసం మాజీ మంత్రి జోగు రామన్న, సాధన సమితి ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు.ప్రొఫెసర్ కాసిం మాట్లాడిన వీడియోలను బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేసే ముందు తమ పార్టీ విజ్ఞతపై ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. సీసీఐ పరిశ్రమ పునఃప్రారంభంపై స్థానిక కాంగ్రెస్ నాయకుడు బాలూరి గోవర్ధన్ రెడ్డి స్పష్టత లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న సీసీఐ పరిశ్రమపై కేంద్రాన్ని ప్రశ్నించాల్సింది పోయి, లోపాయకారి ఒప్పందాలపై మీడియా ముందు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.250 కోట్లు ఇవ్వడం లేదని కేంద్రం స్పష్టం చేసిన నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సింది పోయి సీసీఐ పునఃప్రారంభానికి కృషి చేయకుండా కాంగ్రెస్, బీజేపీ నాయకులు పరస్పర విమర్శలకు దిగడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.సీసీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలను అభాసుపాలు చేసేలా జిల్లా బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని హెచ్చరించారు. సాధన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన యువజన పోరగర్జన కార్యక్రమం విజయవంతం కావడం గిట్టని కొందరు కాంగ్రెస్, బీజేపీ నాయకులు సీసీఐ సాధన సమితిని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని మల్లేష్ డిమాండ్ చేశారుసాధన కమిటీ మీడియా సమావేశంలో దర్శనాల మల్లేష్ - కన్వీనర్ విజ్జగిరి నారాయణ - కో - కన్వీనర్ కో - కన్వీనర్స్ -- కొండ రమేష్ లోకారి పోశెట్టి వెంకట నారాయణ ూ. అరుణ్ కుమార్ జగన్ సింగ్ సభ్యులు బండి దత్తాత్రి దాసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిని హత్య చేసి మిస్సింగ్ కేసుగా చిత్రీకరణ....

పథకం ప్రకారం గొంతు నులిమి హత్య..

మృతదేహానికి నిప్పంటించిన కుమారుడు.




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కన్న తండ్రిని పథకం ప్రకారం హత్య చేసి,అనంతరం మిస్సింగ్ కేసుగా చిత్రీకరించిన కుమారుడు భీమిని ఉదయ్ ను అరెస్ట్ చేసినట్లు జైపూర్ సిఐ నవీన్ కుమార్ తెలిపారు.సిఐ వివరాల ప్రకారం ఉదయ్ ప్రేమ వివాహం చేసుకోవడం అతని తండ్రి లక్ష్మణ్‌కు ఇష్టం లేకపోవడంతో తరచు కుమారుడిని,అతని భార్యను దూషిస్తు ఇబ్బందులకు గురిచేసేవాడు.దీంతో అతను కిష్టంపేట నుండి భీమారంలోని తన అమ్మమ్మ ఇంటికి వచ్చి ఉంటున్నాడు.2025 జూలై 21న లక్ష్మణ్ భీమారంలోని అమ్మమ్మ ఇంటికి వచ్చి కోడలితో గొడవకు దిగడంతో ముందుగా వేసుకున్న పథకం ప్రకారం తన తండ్రిని బైక్‌పై భీమారం శివారులోని గొల్లవాగు ప్రాజెక్టు ప్రాంతానికి తీసుకెళ్లాడు,అక్కడ తండ్రి లక్ష్మణ్ గొంతు నులిమి హత్య చేసిన అనంతరం మృతదేహాన్ని చెట్ల పొదల్లో పడవేసి పెట్రోల్ పోసి నిప్పంటించినట్లు విచారణలో వెల్లడైందని తెలిపారు.అనంతరం ఏమీ తెలియనట్లు ఇంటికి వెళ్లి,తండ్రి కనిపించడం లేదంటు కుటుంబ సభ్యులతో కలిసి వెతికినట్లు పోలీసులు తెలిపారు.ఆ తర్వాత చెన్నూరు పోలీస్‌స్టేషన్‌లో లక్ష్మణ్ అదృశ్యమైనట్లు ఫిర్యాదు చేయించి మిస్సింగ్ కేసు నమోదు చేయించినట్లు పేర్కొన్నారు.జులై 30న గొల్లవాగు అటవీ ప్రాంతంలో మృతదేహం లభించగా,దుస్తులు,చెప్పులు తదితర ఆనవాళ్ల ఆధారంగా కుటుంబ సభ్యులు లక్ష్మణ్ మృతదేహంగా గుర్తించారు.ఈనెల11న భీమారం పోలీస్‌స్టేషన్‌లో ఉదయ్‌ను విచారించగా హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించినట్లు సిఐ తెలిపారు.ఈ మేరకు నిందితునిపై హత్య కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు.ఈ సమావేశంలో ఎస్ఐ రాజేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

## పొలం పల్లిలో మట్టి డంపర్ల హవా.. ప్రజల ప్రాణాలకు ముప్పు!

**రయ్‌రయ్‌మంటూ దూసుకెళ్తున్న డంపర్లు.. దుమ్ము, ధూళితో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు**

**స్కూల్ పిల్లలు రాకపోకలు సాగించే వేళ మరింత ప్రమాదకరం..**

**ప్రమాదం జరిగే వరకు అధికారులు వేచి చూస్తారా?**



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగష్టు 13 : మండలంలోని పొలం పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మట్టి డంపర్ల రాకపోకలు రోజురోజుకూ పెరుగుతుండటంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం పెద్ద సంఖ్యలో మట్టి డంపర్లు రహదారిపై అధిక వేగంతో రాకపోకలు సాగిస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. డంపర్లు వెళ్తున్న ప్రతిసారి రోడ్డుపై దుమ్ము, ధూళి భారీగా లేచి ఇళ్లలోకి చేరడంతో పాటు రహదారిపై ప్రయాణించే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.మరోవైపు డంపర్ల వేగం గ్రామస్తులను భయాందోళనకు గురిచేస్తోంది. ముఖ్యంగా సాయంత్రం వేళ పాఠశాలలు ముగిసిన అనంతరం చిన్నారులు ఇళ్లకు తిరిగి వచ్చే సమయంలో భారీ వాహనాల రాకపోకలు ప్రమాదకరంగా మారుతున్నాయని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. చిన్నారులు, వృద్ధులు, మహిళలు రహదారిపై వెళ్లే సమయంలో ఒక్క చిన్న పొరపాటు జరిగినా ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.దుమ్ముతో ప్రజల అవస్థలు.. పట్టించుకునే నాథుడెవరు?మట్టి తవ్వకాలు, మట్టి రవాణా కారణంగా గ్రామ పరిధిలో దుమ్ము, ధూళి విపరీతంగా పెరిగిందని స్థానికులు చెబుతున్నారు. ఇళ్ల ముందు, దుకాణాల వద్ద, రహదారి వెంట దుమ్ము పేరుకుపోతుండటంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వాహనాలు వేగంగా వెళ్లే సమయంలో దుమ్ము మేఘాల్లా ఎగసిపడుతుండటంతో ఎదురుగా వచ్చే వాహనాలు, పాదచారులు కనిపించక ప్రమాదాలకు దారితీసే పరిస్థితి నెలకొందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మట్టి రవాణాకు సంబంధించి వాహనాలకు అనుమతులు ఉన్నాయా? మట్టి తవ్వకాలకు నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకున్నారా? రవాణా చేస్తున్న మార్గంలో భద్రతా చర్యలు పాటిస్తున్నారా? అనే అంశాలపై అధికారులు సమగ్రంగా పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు.ప్రమాదం జరిగిన తర్వాత కాదు.. ముందే మేల్కొనాలి!ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడిన తర్వాత చర్యలు తీసుకోవడం కాకుండా, ముందుగానే అధికారులు అప్రమత్తం కావాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. డంపర్ల వేగాన్ని నియంత్రించడంతో పాటు రహదారిపై క్రమం తప్పకుండా నీటిని చల్లించి దుమ్ము నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. పాఠశాలల సమీపంలో, జనావాస ప్రాంతాల్లో భారీ వాహనాల రాకపోకలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు."ప్రమాదం జరిగిన తర్వాత పరామర్శలు, చర్యలు ఎందుకు? ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించాలి. పొలం పల్లి ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించాలి" అని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు.మట్టి డంపర్ల రాకపోకలు, మట్టి తవ్వకాలపై సంబంధిత శాఖలు తక్షణమే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా మంచిర్యాల జోన్ పరిధిలోని శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు,వివిధ నేరాలకు సంబంధించి స్వాధీనం చేసుకున్న వాహనాలను క్రమపద్ధతిలో భద్రపరచాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ విధానాన్ని అమలు చేసి,అన్ని రికార్డులను క్రమపద్ధతిలో నిర్వహించాలని ఆదేశించారు.స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించి,దర్యాప్తులో ఉన్న కేసుల వివరాలు,ప్రస్తుత స్థితిగతులు,నిందితుల అరెస్టులు,పెండింగ్‌లో ఉన్న కేసులు,వాటి పెండింగ్‌కు గల కారణాలను సిఐ అశోక్,ఎస్ఐ సంతోష్‌లను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఎస్ఐ,స్టేషన్ రైటర్,సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి ఆన్‌లైన్‌లో వివరాల నమోదు,రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియను సమీక్షించారు.విధుల్లో ఉన్న బ్లూకోట్స్ సిబ్బందితో ఫోన్‌లో మాట్లాడి వారి స్థాన వివరాలు,విధుల గురించి తెలుసుకున్నారు.కోర్టు విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడి,వారి విధులు,ఆ రోజు కోర్టులో విచారణకు ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కమిషనర్ మాట్లాడుతు వర్చువల్ పోలీసింగ్ కనిపించేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.శాంతిభద్రతల పరిరక్షణలో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు.నేరాల నియంత్రణకు అధికారులు,సిబ్బంది సమిష్టిగా,సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఏమాత్రం ఉపేక్షించవద్దని,రౌడీషీటర్లు,హిస్టరీషీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి,వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు.శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ లేకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.పోలీసు అధికారులు,సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని,వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సిబ్బందికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి,వారి ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.

## చెత్త సేకరణ ప్రక్రియను పకడ్బందీగా పర్యవేక్షించాలి రోడ్లపై పశువులు సంచరించకుండా చర్యలు చేపట్టాలి

కలెక్టర్ భవేష్ మిశ్రా డంపింగ్ యార్డు సందర్శన



లోకల్ గైడ్ నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13 : ఇంటింటికి తిరుగుతూ చెత్తను సేకరించే ప్రక్రియను పకడ్బందీగా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. రోడ్లపై ఎక్కడబడితే అక్కడ పశువులు సంచరించకుండా తక్షణ చర్యలు చేపట్టాలని నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ ను కలెక్టర్ ఆదేశించారు. నాగారం శివారులోని డంపింగ్ యార్డును కలెక్టర్ గురువారం సందర్శించారు. నగర పాలక సంస్థ పరిధిలో రోజువారీగా ఇంటింటికీ తిరిగి సేకరించే చెత్తను డంపింగ్ యార్డు వద్ద నిలువ చేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెత్తను ఆయా విభాగాల వారీగా వేరు చేస్తూ, ఎరువులు, ఇతర అవసరాల వినియోగం కోసం యంత్రాల సహాయంతో శుద్ధి చేస్తున్న విధానాన్ని పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సగటున ఎంత పరిమాణంలో చెత్తను శుద్ధి చేస్తున్నారు, ఎరువును ఎవరికి అందజేస్తున్నారు తదితర వివరాలను ఆరా తీశారు. తడి, పొడి చెత్తను



వేర్వేరుగా సేకరించేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా బయో మైనింగ్ సులభం అవుతుందని అన్నారు. వ్యర్థాలను శుద్ధి చేస్తూ కంపోస్ట్ తయారీ కోసం ప్రతిపాదించిన మేరకు వేస్టేజ్ ప్రాసెస్సింగ్ యంత్రాల ద్వారా శుద్ధి ప్రక్రియ జరిపించాలన్నారు. కాగా, నగరంలో ప్రధాన మార్గాలలో రహదారులపై ఎక్కడబడితే అక్కడ ఆవులు, ఇతర పశువులు సంచరిస్తుండడం వల్ల ప్రజలు, ప్రత్యేకించి వాహన చోదకులు ప్రమాదాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పశువులు రోడ్లపై సంచరించకుండా తగిన చర్యలు తీసుకోవాలని, రోడ్లపై తిరిగే పశువులను గోశాలకు తరలించాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇతర అధికారులు ఉన్నారు.

## అస్పైర్ సమ్మిట్ 3.0లో సత్తా చాటిన నారాయణ లింగంపల్లి బ్రాంచ్: ఉత్తమ అవార్డుల పంట




లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించిన 'అస్పైర్ సమ్మిట్ 3.0' వేడుకల్లో నారాయణ హైస్కూల్ లింగంపల్లి (ఫ్రా) బ్రాంచ్ వివిధ విభాగాల్లో ప్రతిష్టాత్మక అవార్డులను కైవసం చేసుకుని రాష్ట్రస్థాయిలో తమ ప్రత్యేకతను చాటుకుంది. ఈ ప్రతిష్టాత్మక వేడుకకు నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ రమా మేడం, జీఎమ్ గోపాల్ రెడ్డి సర్, కేపీ జోన్ ఏజీఎం వి. వేణుగోపాల్ ఆర్ఐ చక్రధర్ సర్, ప్రిన్సిపల్ గుణవతి పట్నాయక్ మేడం, ఈ-కిడ్జ్ వైస్ ప్రిన్సిపల్ ఉమా సత్యకుమారి మేడం, లింగంపల్లి బ్రాంచ్ ఏఓ అశోక్ సర్, కేపీ జోన్ హెచ్ఆర్ సింధూర మేడం, ఈ-కిడ్జ్ ఎస్ఆర్ఎన్డీ హెడ్ శ్రీవల్లి మేడం మరియు ఈ-కిడ్జ్ కేపీ జోన్ కోఆర్డినేటర్ వనిత మేడం ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు పురస్కారాలను అందజేసి అభినందించారు.ఈ అస్పైర్ సమ్మిట్‌లో లింగంపల్లి బ్రాంచ్ సాధించిన పురస్కారాలు విద్యా వర్గాల్లో విశేష ఆదరణ పొందాయి. పాఠశాలలోని ఈ-కిడ్జ్ విభాగంలో అత్యుత్తమ స్థాయిలో విద్యార్థుల రిటెన్షన్ (ఎఅస్త్రష్ట్రవర్ ోబఎవత్ =వ్వత్అశీఅ) సాధించి నమూనాగా నిలిచినందుకు గాను వైస్ ప్రిన్సిపల్ ఉమా సత్యకుమారి మేడం మరియు వారి బృందానికి ప్రత్యేక పురస్కారాన్ని అందజేశారు. అలాగే 2025-26 విద్యాసంవత్సరానికి గాను పదవ తరగతి ఇంగ్లీష్ విభాగంలో విద్యార్థులకు అత్యుత్తమ బోధననందించి అద్భుత ఫలితాలు రాబట్టినందుకు జీవన జ్యోతి మేడం ఉత్తమ ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకోగా, పదవ తరగతి గణితం విభాగంలో విశేష ప్రతిభ కనబరిచిన త్రినాథ్ సర్ మరియు నాగరాజు సర్ ఉత్తమ గణిత ఉపాధ్యాయుల పురస్కారాలను కైవసం చేసుకున్నారు.పాఠశాలల్లో అహర్నిశలు శ్రమిస్తూ విద్యార్థుల భవిష్యత్తును దిద్దుతున్న ఉపాధ్యాయుల నిరంతర కృషిని గుర్తించి గౌరవించడమే ఈ అస్పైర్ సమ్మిట్ ప్రధాన లక్ష్యమని యాజమాన్యం పేర్కొంది. ఇలాంటి భారీ స్థాయి వేడుకలు మరియు అవార్డుల ప్రధానోత్సవాలు ఉపాధ్యాయులలో వృత్తి పట్ల కొత్త ఆశలను, మరింత మెరుగ్గా రాణించాలనే తపనను (ముశ్రీ ీశీ వఞఎవశ్రీ) నింపుతాయని తెలిపారు. ప్రతిష్టాత్మక పురస్కారాలు సాధించిన ఉపాధ్యాయులను, వైస్ ప్రిన్సిపల్‌ను డైరెక్టర్ రమా మేడం మరియు ప్రిన్సిపల్ గుణవతి పట్నాయక్ మేడం ప్రత్యేకంగా అభినందిస్తూ, ఈ విజయాలు లింగంపల్లి బ్రాంచ్‌కే కాకుండా మొత్తం కేపీ జోన్‌కే గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని పారిశ్రామికంగా ఎదగాలి

'వికసిత్ భారత్--2047' లక్ష్య సాధనలో ఎస్సీ, ఎస్టీ

పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలి: హరీశ్‌రావు




సిద్దిపేట, ఆగస్టు 13(లోకల్ గైడ్): ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ పథకాలు, రాయితీలు, రుణ సదుపాయాలను సద్వినియోగం చేసుకుని పారిశ్రామిక రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పిలుపునిచ్చారు. 'వికసిత్ భారత్--2047' లక్ష్య సాధనలో ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని సూచించారు.భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ ఎస్సీ--ఎస్టీ హబ్, హైదరాబాద్, టిక్కి (పీఐసీసీఐ) సహకారంతో గురువారం సిద్దిపేట జిల్లాలో 'ఎంటర్‌ప్రెన్యూర్ అవేర్‌నెస్ అండ్ స్పెషల్ వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్' నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హరీశ్‌రావు హాజరై మాట్లాడారు.ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన పారిశ్రామికవేత్తలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని తమ వ్యాపారాలను విస్తరించుకోవాలని ఆయన సూచించారు. పారిశ్రామిక రంగంలో అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఎన్ఎస్ఐసీ జోనల్ జనరల్ మేనేజర్ వి. సురేష్‌బాబు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు సామర్థ్యాభివృద్ధి, మార్కెట్ అనుసంధానం, ప్రభుత్వ కొనుగోలు విధానాల్లో మరింత భాగస్వామ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. నేషనల్ ఎస్సీ--ఎస్టీ హబ్ హైదరాబాద్ అధిపతి ఎస్. సురేష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ఎంఎస్ఎంఈలకు నిరంతర సహకారం, మార్గదర్శకత్వం అందిస్తామని తెలిపారు.తెలంగాణలోని దాదాపు ప్రతి జిల్లాలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ ధరావత్ మాట్లాడుతూ ఇతర జిల్లాల్లోనూ ఎస్సీ, ఎస్టీ ఎంఎస్ఎంఈల ప్రయోజనార్థం అవగాహన కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్), ఎన్ఎండీసీ లిమిటెడ్, ఎంఎస్ఈ--డీఎఫ్ఓ, డీఐసీ, యూనియన్ బ్యాంక్, ఈసీఎల్, ఎఫ్‌సీఐ, మిధాని తదితర సంస్థల సీనియర్ అధికారులు పాల్గొన్నారు.ఎన్ఎస్ఐటీ హబ్ పథకాలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల కొనుగోలు అవకాశాలు, బ్యాంకుల రుణ సదుపాయాలు, జెమ్ పోర్టల్‌లో నమోదు తదితర అంశాలపై ప్రత్యేక అవగాహన సెషన్లు నిర్వహించారు. అనంతరం పారిశ్రామికవేత్తల సందేహాలను నివృత్తి చేస్తూ ఓపెన్‌హౌస్ ఇంటరాక్టివ్ చర్చ నిర్వహించారు.

## వ్యక్తిగత సైబర్ భద్రత ప్రతి పౌరుడి బాధ్యత....

మంచిర్యాల డిసిపి భాస్కర్.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సురక్షా కా తిరంగా సైబర్ ఇండిపెండెంట్ తెలంగాణ వైపు కార్యక్రమంలో భాగంగా జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో చెన్నూర్ టౌన్ ఇన్‌స్పెక్టర్ బన్సీలాల్,సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చెన్నూర్‌లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.సైబర్ నేరాల నుంచి వ్యక్తిగత భద్రతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు.ప్రతి ఒక్కరి మొబైల్ ఫోన్‌లో ఫోన్ నంబర్లు,ఆధార్ వివరాలు,బ్యాంకింగ్ సమాచారం,ఉద్యోగ సంబంధిత సమాచారం,వ్యక్తిగత ఫోటోలు,ఇతర ముఖ్యమైన సమాచారం ఉంటుందని,ఇవి ఇతరుల చేతుల్లోకి వెళితే దుర్వినియోగమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.సైబర్ మోసాలకు ప్రధానంగా అత్యాశ,భయం అనే రెండు అంశాలను నేరగాళ్లు ఉపయోగించుకుంటున్నారని తెలిపారు.పోలీసుల పేరుతో అరెస్ట్ చేస్తామని బెదిరించడం,పిల్లలు నేరంలో చిక్కుకున్నారని చెప్పి భయపెట్టడం వంటి పద్ధతులతో మోసాలకు పాల్పడుతున్నారని చెప్పారు.అలాగే లాటరీలు,భారీ లాభాల పేరుతో ఆశ చూపిస్తు కూడా ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు.అనుమానాస్పద లింకులను క్లిక్ చేయడం,తెలియని వ్యక్తులకు బ్యాంకు వివరాలు,ఓటీపీలు,వ్యక్తిగత సమాచారాన్ని అందించడం ద్వారా సైబర్ నేరగాళ్లకు అవకాశం కల్పించినట్లవుతుందని డిసిపి సూచించారు.1000 పెట్టుబడితో నెలలో 3వేలు లాభం వంటి అసాధారణ ఆఫర్లను ఎట్టి పరిస్థితుల్లోను నమ్మవద్దని హెచ్చరించారు.సైబర్ భద్రత విషయంలో ముందస్తు జాగ్రత్తలే అత్యంత కీలకమని డీసీపీ తెలిపారు.సైబర్ మోసానికి గురైన వెంటనే1930కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించడం ద్వారా నష్టాన్ని తగ్గించుకోవచ్చని సూచించారు.అయితే1930కు ఫోన్ చేయాల్సిన పరిస్థితి రాకుండా ప్రతిఒక్కరు బాధ్యతాయుతంగా సాంకేతికతను వినియోగించాలని కోరారు.ఈ అవగాహన కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో లయన్స్ క్లబ్ 'అన్నదానం' ప్రారంభించిన అమ్మకోళ్ల



నారాయణపేట, ఆగస్టు 13: మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట ఆధ్వర్యం లో ఏడాది పాటు నిర్వహి స్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా గురువారం నారాయణపే ట పట్టణంలోని సత్యనారా యణ చౌరస్తా లో 44 వ రోజు బాటసా రులకు లయన్స్ క్లబ్ అధ్య క్షులు రవికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్ రెడ్డి ప్రారంబిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణానికి వివిధ పనుల కోసం వచ్చిన వారికి,పేదల ఆకలి తీర్చడం అభినం దనీయం అన్నారు.ఈ కార్యక్రమం దిగ్విజయంగా సాగాలని అందుకు తన వంతు సహకారం అంది స్తానని తెలిపారు. అనం తరం భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో అవసరమైన వారికి అండగా నిలవడం సామాజిక బాధ్యతగా భావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలి పారు. ఈ కార్యక్రమానికి రైతులు, ప్రజల నుంచి విశే ష స్పందన లభించింద న్నారు..ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు కృష్ణమూర్తి,డాక్టర్ సచిన్ మంగళగి,అపిరెడ్డి పల్లి సర్పంచ్ పి.వెంకట్ రెడ్డి,అప్పక్ పల్లి సర్పంచ్. సుధాకర్ రెడ్డి,తిరుపతి తదితరులు పాల్గొని కార్య క్రమాన్ని విజయ వంతం చేశారు.

## గ్రామ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు తీర్చుతూ గ్రామ అభివృద్ధికి సర్పంచులు కృషి చేయాలి...




పెద్దపల్లి, ఆగష్టు: 13,(లోకల్ గైడ్ )కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీమల ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యతిధిగా పాల్గొనడం జరిగింది.తదుపరి క్రాంతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళలతో కలిసి పాల్గొనడం జరిగింది..ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలను సర్పంచులు ప్రభుత్వ విప్ విజయ రమణారావు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.అధికారులు గ్రామాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి సర్పంచుల సమన్వయంతో పరిష్కరించాలన్నారు. గ్రామాల అభివృద్ధికి సర్పంచులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలు తీర్చాలన్నారు. ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని కాల్వ శ్రీరాంపురం మండల విద్యాభివృద్ధికి ఏడు కోట్ల పైగా నిధులు ఖర్చు చేసామన్నారు. సర్పంచులు గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను పెంచాలని వారు కోరారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఆరు పడకల ఆసుపత్రిగా మార్చాలని త్వరలోనే 30 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. త్వరలోనే మండలంలో 108 సేవలు కల్పిస్తామన్నారు.రాబోయే మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు పూర్తిస్థాయి సమాచారంతో సభకు రావాలని ఆదేశించారు. మొక్కజొన్నల కొనుగోలు విషయంలో రైతులకు రావలసిన గన్ని సంచుల డబ్బులు త్వరలో వారి వారి రైతుల ఖాతాలో జమ చేయి చేయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ అధికారులకు సూచించారు.

## జాతీయ జెండాకు గౌరవం.. దేశభక్తికి నిలువెత్తు నిదర్శనం

రోడ్డుపై పడిన త్రివర్ణ పతాకాన్ని గౌరవంగా తీసిన అజ్మీరా వీరన్న



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 13: జాతీయ జెండా అంటే కేవలం మూడు రంగుల వస్త్రం కాదు.. అది భారతదేశ గౌరవానికి, త్యాగాలకు, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తికి ప్రతీక. అలాంటి జాతీయ పతాకం రోడ్డుపై పడి ఉండటాన్ని చూసి పట్టించుకోకుండా వెళ్లిపోకుండా, దాన్ని గౌరవంగా తీసి భద్రపరిచిన సింగరేణి మండలానికి చెందిన మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీరా వీరన్న దేశభక్తికి, జాతీయ పతాకంపై ఉన్న గౌరవానికి ఆదర్శంగా నిలిచారు.గురువారం అజ్మీరా వీరన్న తన ద్విచక్ర వాహనంపై కోదాడకు వెళ్లి తిరిగి వస్తుండగా ఖమ్మం--కోదాడ జాతీయ రహదారిపై త్రివర్ణ పతాకం రోడ్డుపై పడి ఉండటాన్ని గమనించారు. వెంటనే వాహనాన్ని ఆపి, ఎవరూ పట్టించుకోకుండా రోడ్డుపై పడివున్న జాతీయ జెండాను గౌరవంగా చేతుల్లోకి తీసుకున్నారు. అనంతరం జెండాపై ఉన్న దుమ్ము, ధూళిని తొలగించి, దానిని సురక్షితమైన ప్రదేశానికి చేర్చారు.జాతీయ జెండా రోడ్డుపై కనిపించగానే నా మనసు చలించిపోయింది.. అది మన దేశ గౌరవానికి ప్రతీక. దాన్ని అలా వదిలిపెట్టడం ప్రతి భారతీయుడి బాధ్యతను విస్మరించడమే అవుతుంది అనే భావంతో వీరన్న వెంటనే స్పందించడం పలువురి ప్రశంసలు అందుకుంది.దేశభక్తి అంటే కేవలం జాతీయ పండుగల రోజుల్లో జెండాకు వందనం చేయడం మాత్రమే కాదని, జాతీయ పతాకానికి ఎక్కడైనా అవమానం జరుగుతున్నప్పుడు స్పందించి దాని గౌరవాన్ని కాపాడటమే నిజమైన దేశభక్తి అని వీరన్న తన చర్య ద్వారా చాటిచెప్పారు.జాతీయ జెండాపై గౌరవం.. ప్రతి భారతీయుడి బాధ్యత అనే సందేశాన్ని తన ఆచరణతో చాటిన అజ్మీరా వీరన్నను పలువురు అభినందించారు.

## ఆమనగల్లు లో అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి పర్యటన

అభివృద్ధి పనుల పరిశీలన..



లోకల్ గైడ్ ఆగస్టు 13ఆమనగల్లు: రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో గురువారం అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ పత్య నాయక్, కమిషనర్ రాఘవేంద్ర రెడ్డి, వైస్ చైర్మన్ గీత ఆచారి, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది ఆమెకు స్వాగతం పలికి పర్యటనలో పాల్గొన్నారు.అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి ముందుగా నిర్మాణంలో ఉన్న పలు భవనాలను




వాటర్ ట్యాంకులను పరిశీలించారు. భవన నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, మౌలిక సదుపాయాల ఏర్పాటుపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం యూపీఎస్ పాఠశాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులకు స్కూల్ డ్రెస్‌లను పంపిణీ చేసి, విద్యపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు.తదుపరి ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి పనులు, పారిశుధ్యం, ప్రజలకు అందుతున్న మౌలిక సదుపాయాలను పరిశీలించారు. స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అడిషనల్ కలెక్టర్ సూచించినట్లు సమాచారం.ఈ పర్యటనలో మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారుల సహకారంతో నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ పర్యటనతో స్థానిక సమస్యలపై మరింత దృష్టి సారించి పరిష్కారానికి చర్యలు తీసుకునే అవకాశం ఏర్పడిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన సభ్యుల ఎన్నిక కోసం వృత్తి నైపుణ్య పరీక్షలు నిర్వహణ ఉత్సాహంగా పాల్గొన్న నూతన సభ్యులు



ఇబ్రహీంపట్నం ఆగస్టు 13( లోకల్ గైడ్)ఇబ్రహీంపట్నం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు వద్ద మత్స్య కార్మికులకు వృత్తి నైపుణ్య పరీక్ష గురువారం నిర్వహించచారు. రంగారెడ్డి జిల్లా మత్స్య శాఖ ఏడి వెంకయ్య, డి ఎఫ్ ఓ వెంకటేష్, డీఎఫ్ఓ కోపరేటివ్ అధికారి రవికుమార్ ల పర్యవేక్షణలో 94 మంది మత్స్య కార్మికులకు వల విసరడం, ఈత కొట్టడం, పాండి గుంజడం, తెప్ప మీద నీళ్లపై వెళ్లడం, వల అల్లడం వంటి వృత్తి నైపుణ్య పరీక్షలు నిర్వహించారు. ఈ నైపుణ్య పరీక్షలో నూతన సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అన్ని విధాల అర్హులైన సభ్యులు ప్రభుత్వం నుండి మత్స్యకారులకు లభించే అన్ని పథకాలకు అర్హులుగా గుర్తింపు పొందుతారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మత్స్యకార అధ్యక్షులు దూస వెంకటేష్, ఇబ్రహీంపట్నం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జెర్కొని బాలరాజ్, ఇబ్రహీంపట్నం ఎఫ్.సి.ఎస్ మాజీ అధ్యక్షులు దివిటి రాములు, రంగారెడ్డి జిల్లా మత్స్యకార మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు చెనమోని శంకర్, మాజీ అధ్యక్షులు బోళ్ల సీతయ్య, ముదిరాజ్ సంఘం, గంగపుత్ర సంఘం నాయకులు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



లోకల్ గైడ్ నిజామాబాదు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13: గత కొన్నాళ్ళుగా అనారోగ్యంతో బాధ పడుతున్న నిజామాబాద్ నగరానికి చెందిన అమీనా బేగం చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ హైదరాబాద్ లోని అయన నివాసంలో గురువారం బాధితురాలి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎం ఆర్ ఎఫ్ ) చెక్కును అందజేశారు.ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న అమీనా బేగం కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో శ్షబ్బీర్ అలీ అందచేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలి.

నూతన కలెక్టరేట్ భవన సముదాయాన్ని పరిశీలించిన మంత్రి అనసూయ సీతక్క.



ములుగు జిల్లా లోకల్ గైడ్ ములుగు జిల్లాలో ఈ నెల 16 న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేస్తున్న పైలాన్ నిర్మాణ పనుల పురోగతిని, నూతన కలెక్టరేట్ భవన సముదాయాన్ని గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కి ఇప్పటి వరకు పూర్తయిన పనులు, ఇంకా చేపట్టాల్సిన పనుల వివరాలను పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్ వివరించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేయాలని అధికారులను సూచించారు. పైలాన్ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల నిర్వహణలో ఎలాంటి జాప్యానికి తావులేకుండా సంబంధిత శాఖల అధికారులు, గుత్తేదారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.అనంతరం నూతన కలెక్టరేట్ భవన సముదాయాన్ని పరిశీలించిన మంత్రి, భవనంలోని వివిధ విభాగాలు, కార్యాలయ గదులు, సమావేశ మందిరాలు, పరిసరాల్లో చేపడుతున్న పనులను పరిశీలించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో పారిశుధ్యం, విద్యుత్, తాగునీరు, రహదారులు, పార్కింగ్‌తో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చాలని సూచించారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లకు అవకాశం లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అప్పగించిన బాధ్యతలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు.అనంతరం పాత్రికేయులతో మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఈ నెల 16వ తేదీన ముఖ్యమంత్రి ఎనిముల రేవంత్ రెడ్డి ములుగు నియోజకవర్గంలో పర్యటించనున్నారని తెలిపారు. మధ్యాహ్నం సమయంలో మేడారం చేరుకుని శ్రీ సమ్మక్క--సారలమ్మ వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.అనంతరం వనదేవతల సన్నిధి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వితంతు మహిళలు, ఒంటరి మహిళలకు సంతృప్త స్థాయిలో పింఛన్లు అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు.ఆగస్టు 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకున్న వారిని గతంలో అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మేడారం కార్యక్రమాల అనంతరం ముఖ్యమంత్రి ములుగు జిల్లా కేంద్రం నకు చేరుకుని, రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ ద్వారా మూడు విడతల్లో సుమారు రూ.16 వేల కోట్లతో చేపట్టనున్న హ్యామ్ రోడ్ల పనులకు సంబంధించిన అభివృద్ధి పనుల పైలాన్‌ను గట్టమ్మ సమీపంలో ఆవిష్కరిస్తారని తెలిపారు. ప్రతి గ్రామానికి మెరుగైన రహదారి అనుసంధానం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ విధానంలో పెద్ద ఎత్తున రహదారి పనులను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.అనంతరం ముఖ్యమంత్రి నూతన కలెక్టరేట్‌కు చేరుకుని తొలుత తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి, నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు.అనంతరం కలెక్టరేట్ ఆవరణంలో ఏర్పాటు చేసే సభలో ప్రజలు, అభిమానులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగిస్తారని తెలిపారు.ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు ములుగు నియోజకవర్గ, జిల్లా ప్రజలు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని మంత్రి ఆహ్వానించారు.

# అశ్వారావుపేట మున్సిపాలిటీలో డీజిల్ ఘాటు!

70 వేల కుంభకోణం వెలుగులోకిరానుందా?

ప్రైవేటు వాహనాల పేరుతో దందా?

ఏడాది గడవక ముందే అవినీతి మరకలు!

పెట్రోల్ బంక్ రిజిస్టర్లలో తేదీల మాయాజాలం

లీటర్లు, బండి నంబర్లు గాల్లోనే?

తప్పు కప్పిపుచ్చేందుకు సూపర్‌వైజర్లపై ఒత్తిడి?

లాగ్ బుక్స్ చూపించకుండా కమిషనర్ దాటవేత ధోరణిపై

మీడియా, ప్రజల ఆగ్రహం




లోకల్ గైడ్ : అశ్వారావుపేట పాలన సులభతరం అవుతుందని, ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని మేజర్ గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారిన అశ్వారావుపేట మున్సిపాలిటీలో ప్రజల ఆశలు అడియాసలవుతున్నాయి. కొత్తగా ఏర్పడి, ఎన్నికలు జరిగి కనీసం ఏడాది కూడా పూర్తికాకముందే అశ్వారావుపేట మున్సిపాలిటీ అవినీతికి నిలయంగా మారిందనే తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా బయటపడిన డీజిల్ స్కామ్ పురపాలక వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.ప్రైవేటు వాహనానికి మున్సిపల్ బిల్లుల ఖర్చు!మున్సిపాలిటీకి సంబంధం లేని ఓ ప్రైవేటు




ఇసుక ట్రాక్టర్ పేరుతో భారీగా డీజిల్ బిల్లులు పొందుపరిచి, ఆ సొమ్మును మున్సిపాలిటీ లెక్కల్లో చూపించారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. సుమారు 60వేల నుండి 70వేల రూపాయల వరకు కేవలం ఒకే నెలలో ఈ డీజిల్ గోల్‌మాల్ జరిగినట్లు తెలుస్తోంది.అయితే, ఈ వ్యవహారంలో లెక్కలు తేడా రావడంతో.. సదరు బిల్లుల మొత్తాన్ని సూపర్‌వైజర్లే భరించాలంటూ ఆదేశాలు జారీ చేయడంతో ఈ భాగోతం కాస్తా బయటకు పొక్కినట్లు తెలుస్తుంది.పెట్రోల్ బంక్ రికార్డుల్లో తీవ్ర వ్యత్యాసాలు!అనుమానం వచ్చిన మీడియా ప్రతినిధులు సదరు పెట్రోల్ బంకు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించగా దిగ్భ్రాంతికర విషయాలు వెలుగులోకి వచ్చాయి.?మామూలు రిజిస్టరా? మాయా బజారా? ప్రస్తుతం నడుస్తున్న నెలకు మాత్రమే అన్ని వివరాలు నమోదు చేశారని, ?పాత రికార్డుల్లో అంతా శూన్యంగా కనిపిస్తుందని, గత నెలల రిజిస్టర్లను పరిశీలిస్తే కేవలం తేదీ, రుసుము మాత్రమే రాశారు తప్ప, ఏ వాహనం (బండి నంబరు) వచ్చిందో, ఎన్ని లీటర్ల డీజిల్ పట్టిందో కనీస వివరాలు లేవని, ?నిబంధనల ప్రకారం నమోదు చేయకుండా, అందిన కాడికి దండుకుంటూ ప్రజాధనాన్ని నీళ్లలా ఖర్చు చేశారనే ఆరోపణలకు ఈ రికార్డులే నిదర్శనంగా నిలుస్తున్నాయని ప్రజలు తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు.మా దగ్గర అంతా కరెక్టే .. కానీ ఆధారాలు ఏవి??ఈ వ్యవహారంపై మున్సిపల్ కమిషనర్‌ను విలేకరులు వివరణ కోరగా అలాంటి కుంభకోణం ఏమీ జరగలేదని మా దగ్గర రికార్డులన్నీ భద్రంగా ఉన్నాయని బదులిచ్చారు. అయితే, ఆధారాలు చూపించాలని లాగ్ బుక్స్ గానీ, రసీదులు గానీ అడిగితే కమిషనర్ సమాధానాలు దాటవేయడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. ?ఎల్లవేళలా కార్యాలయంలోనే ఉండాల్సిన లాగ్ బుక్స్ అందుబాటులో లేవని, సూపర్‌వైజర్లు విధుల్లో ఉన్నారని, వారు వచ్చాక అడిగి చెప్తానని కమిషనర్ వ్యాఖ్యానించడం, వివరాలు వెల్లడించకుండా వాయిదాలు వేయడం అవినీతి ఆరోపణలకు బలం చేకూర్చుతుందని పలు అనుమానాలకు తావిస్తోందని ప్రజలు చర్చించుకుంటున్నారు. కమిషనర్, ప్రజాప్రతినిధుల ప్రమేయం లేకుండానే ఈ స్థాయి దందా జరుగుతోందా? లేక అందరి పాత్ర ఉండి నాటకాలాడుతున్నారా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.సమగ్ర విచారణకు పట్టుబడుతున్న ప్రజలు!?ఒక్క నెలలోనే మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుండి ఎలాంటి ఆధారాలు లేకుండా నమోదు చేసిన రిజిస్టర్లలో ఇంకెన్ని లక్షల రూపాయల కుంభకోణాలు జరిగాయోనని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ?పాలకవర్గ సభ్యులకు, అధికారులకు తెలిసే జరుగుతుందా? లేదా సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారా? అనేది తేలాల్సి ఉంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి అశ్వారావుపేట మున్సిపాలిటీ డీజిల్ రికార్డులపై, నిధుల వినియోగంపై ప్రత్యేక విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## : రాయదుర్గం ప్రశాంత్ నగర్‌లో ఘనంగా ఎల్లమ్మ పూజలు.....



లోకల్ గైడ్ రాయదుర్గం : రాయదుర్గం పరిధిలోని ప్రశాంత్ నగర్‌లో శ్రీను ఆరునా దంపతులు ఆధ్వర్యంలో ఎల్లమ్మ పూజలు ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.తెల్లవారుజాము నుండే భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, డప్పు చప్పుళ్లతో, భక్తి శేద్ధాలతో ఊరేగింపుగా వెళ్లారు. ఈ సందర్భంగా మేకపోతు బలి ఇచ్చి, బోనం సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవంలో ఆండాలమ్మ శివశక్తులు రంగంలోకి వచ్చి భవిష్యత్ వాణిని తెలపడంతో భక్తులు పులకించిపోయారు. భవిష్యత్తు విన్యాసాలు, సంప్రదాయ నృత్యాలతో ప్రశాంత్ నగర్ మొత్తం జాతర శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో బొగ్గులు డప్పు సప్పులతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పూజలో పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు.

## అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అధ్యక్షతన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బెల్లంపల్లి పట్టణ సమగ్ర అభివృద్ధిలో భాగంగా చేపట్టిన రోడ్ల విస్తరణ పనులకు సంబంధించి బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్,మందమర్రి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ,ఎజిఎం సంతోష్ కుమార్,బెల్లంపల్లి ఎసిపి కిరణ్ కుమార్ సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రోడ్డు విస్తరణకు సంబంధించిన అడ్డంకులు,చేపట్టవలసిన కార్యాచరణపై సంబంధిత అధికారులకు బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి,మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ లు రోడ్డు విస్తరణ పనులలో భాగంగా రహదారికి ఇరువైపులా ఉన్న సింగరేణి సంస్థకు సంబంధించిన విద్యుత్ స్తంభాలను తొలగించాలని జనరల్ మేనేజర్ ను కోరారు.అనంతరం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం,అదేవిదంగా గోల్ బంగ్లా బస్తి వద్ద సింగరేణికి సంబంధించిన విద్యుత్ స్తంభాలను జిఎం తో కలిసి పరిశీలించారు.బెల్లంపల్లి పట్టణ అభివృద్ధికి సంబంధించి మార్కెట్ ఏరియాలో ఉన్న బంకర్ పక్కన స్థలాన్ని కేటాయించి సహకరించాలని కోరారు.పట్టణ అభివృద్ధికి తాము స్థాయిలో సహకరిస్తామని జిఎం హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ,సింగరేణి అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామకుంట వైకుంఠధామాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దాలి: హరీశ్‌రావు

బయో గ్యాస్ ద్వారా దహన సంస్కారాల ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలి.. లైటింగ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి



సిద్దిపేట ఆగస్ట్ 13(లోకల్ గైడ్):సిద్దిపేట పట్టణంలోని మోడల్‌గా తీర్చిదిద్దిన శ్రీరామకుంట వైకుంఠధామాన్ని మరింత సుందరంగా, ఆహ్లాదకరమైన వాతావరణంతో తీర్చిదిద్దాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. శ్రీరామకుంట వైకుంఠధామంలో జరుగుతున్న అభివృద్ధి, సుందరీకరణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఇప్పటికే పూర్తయిన పనులపై సంతృప్తి వ్యక్తం చేసిన హరీశ్‌రావు.. పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలని అధికారులకు, సంబంధిత సిబ్బందికి సూచించారు. వైకుంఠధామాన్ని ఆత్మకు ఆనందం కలిగించేలా, శోకాన్ని కొంతవరకు మరిపించే విధంగా నందనవనంలా సుందరీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వైకుంఠధామం కేవలం దహన సంస్కారాల ప్రదేశంగా కాకుండా పార్క్‌ను తలపించేలా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.వైకుంఠధామంలో మరిన్ని మొక్కలు నాటాలని, అవసరమైన ప్రాంతాల్లో సీసీ రోడ్డు నిర్మించాలని సూచించారు. భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, రాత్రి వేళల్లో దహన సంస్కారాలకు ఇబ్బందులు లేకుండా వెంటనే తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. టాయిలెట్లకు మరమ్మతులు చేపట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు.అదేవిధంగా బయో గ్యాస్ ద్వారా దహన సంస్కారాలు నిర్వహించే విధంగా చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని హరీశ్‌రావు సూచించారు. పెండింగ్ పనులన్నింటినీ త్వరగా పూర్తి చేసి వైకుంఠధామాన్ని మరింత సుందరంగా, అన్ని వసతులతో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు.

## అమ్మకు ప్రేమతో... బడికి చిరు కానుక..

## చిరుతపల్లి--2 పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కార్యక్రమం".

– ముఖ్య అతిథిగా హాజరైన బర్లగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్.– నల్లబోయిన ఆదిలక్ష్మి..




– ములుగు జిల్లా. వెంకటాపురం లోకల్ గైడ్– ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ఏ జి హెచ్ ఎస్ చిరుతపల్లి--2 పాఠశాలలో గురువారం చిరుతపల్లి గ్రామానికి చెందిన యువకుడు – చేలే నవీన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు..గత విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసి ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఈ సందర్భంగా ఘనంగా సన్మానం చేశారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ వారిని ప్రోత్సహించడం ద్వారా ఉన్నత లక్ష్యాలను సాధించాలని అతిథులు సూచించారు.– అదేవిధంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించి పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల పరిసరాలను పచ్చదనంతో నింపేందుకు ప్రతి విద్యార్థి మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.– "అమ్మకు ప్రేమతో" కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు జ్ఞాపికలు (మెమెంటోలు) అందజేశారు. విద్యార్థులపై ప్రేమాభిమానాలతో నిర్వహించిన ఈ కార్యక్రమం పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులను ఆకట్టుకుంది.– ఈ కార్యక్రమానికి బర్లగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్. నల్లబోయిన ఆదిలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే ఆదివాసి నవనిర్మాణ సేన వ్యవస్థాపకులు – కొర్స నరసింహమూర్తి, ఆదివాసి నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు . వాసం నాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులను అభినందించారు.– ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉష మాట్లాడుతూ, పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు తమ పాఠశాలపై ప్రేమాభిమానాలతో ముందుకు వచ్చి ప్రస్తుత విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.– కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజన్ కుమార్, వినోద, శైలజ, సంధ్యారాణి, నవీన్, వీరన్న, సరస్వతి, సుజాత, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.కార్యక్రమం సందేశం"విద్యతో ఎదగాలి -- పాఠశాలను గుర్తుంచుకోవాలి -- సమాజానికి తిరిగి సేవ చేయాలి" అనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది...

## శేరిలింగంపల్లి జోన్ పటాన్చెరువు సర్కిల్లో జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ ఐఏఎస్ విస్తృత క్షేత్రస్థాయి పరిశీలన

నల్లగండ్ల రోడ్డు, ఊర్జిత్ విల్లాస్ వద్ద నీటి నిల్వ సమస్యలపై తక్షణ చర్యలకు ఆదేశం

రాజపుష్ప రోడ్డులో ప్రమాదాల నివారణకు మౌలిక వసతుల సమీక్ష

టెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్, ఆర్.డబ్ల్యూ.ఏ ప్రతినిధులతో కలిసి పర్యటన



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి (సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్):శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ గురువారం శేరిలింగంపల్లి జోన్, పటాన్‌చెరు సర్కిల్ పరిధిలోని టెల్లాపూర్ వార్డులో విస్తృతంగా క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. స్థానిక పౌర మరియు మౌలిక వసతుల సమస్యలను పరిశీలించి, పెండింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో టెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ ప్రతినిధులు, వివిధ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల సభ్యులు మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

**జోనల్ కమిషనర్ పరిశీలించిన ముఖ్యమైన అంశాలు మరియు ఆదేశాలు:**

1. నల్లగండ్ల రోడ్డు (రాదీ× బ్యాంక్ సమీపంలో): ఇక్కడ రోడ్డుపై నీరు నిలిచే ప్రాంతాన్ని జోనల్ కమిషనర్ పరిశీలించారు. డ్రైనేజీ పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఈ ప్రాంతంలో కొత్త రోడ్డు మంజూరు కోసం తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలన్నారు. 2. ఆర్.ఎమ్.సి ప్లాంట్ మరియు రోడ్ల మరమ్మతులు: ఆర్.ఎమ్.సి ప్లాంట్ సమీపంలో వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణ, సురక్షిత ప్రయాణం కోసం దెబ్బతిన్న రోడ్లకు వెంటనే ప్యాచ్ వర్క్ (మరమ్మతులు) చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 3. ఊర్జిత్ విల్లాస్ పరిసరాలు: ఊర్జిత్ విల్లాస్ సమీపంలోని నీటి నిల్వ పాయింట్‌ను తనిఖీ చేశారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడానికి ఇటీవల చేపట్టిన చర్యలను సమీక్షించి, నీరు నిలవకుండా శాశ్వత పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. 4. రాజపుష్ప రోడ్డు (ప్రమాదాల జోన్): రాజపుష్ప రోడ్డులో ప్రమాదాలు జరిగే అవకాశమున్న (బ్లాక్‌స్పాట్–రాతీశీఅవ్ ్శీఅవ) ప్రాంతాన్ని కమిషనర్ క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడ ఉన్న ప్రస్తుత మౌలిక సదుపాయాల పరిస్థితిని సమీక్షించి, ప్రమాదాల నివారణకు అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజల సౌకర్యార్థం మరియు మెరుగైన రోడ్డు కనెక్టివిటీ కోసం మున్సిపల్ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, పౌర సమస్యలను సకాలంలో పూర్తి చేసి తగిన పరిష్కారం చూపాలని జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ అధికారులను కఠినంగా ఆదేశించారు.

## ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్‌ల సమావేశం



లోకల్ గైడ్ నిజామాబాదు జిల్లా ప్రతినిధి, ఆగష్టు 13: ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నియోజకవర్గాల ఇంచార్జ్‌లు, ముఖ్య నాయకులతో హైదరాబాద్ లోని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి నివాసంలో గురువారం సమావేశం జరిగింది.ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జ్‌లు బాజిరెడ్డి గోవర్ధన్, గంప గోవర్ధన్,జీవన్ రెడ్డి, బిగాల గణేష్ గుప్తా, జాజాల సురేందర్, హన్మంత్ షిండే, మాజీ రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ, జిల్లా ఎస్ ఐ ఆర్ బాధ్యులు వి.జి. గౌడ్, అయేషా ఫాతిమా షకీల్, జిల్లా పార్టీ మాజీ అధ్యక్షులు ముజీబొద్దీన్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, రాజకీయ సమీకరణాలు, పార్టీ పటిష్టత పై చర్చించిన్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.అదేవిధంగా జిల్లాలో భారత్ రాష్ట్ర సమితి పార్టీకి తిరిగి పూర్వ వైభవం తీసుకురావడానికి చేపట్టాల్సిన కార్యాచరణ, పార్టీ శ్రేణులను మరింత సమన్వయంతో ముందుకు తీసుకెళ్లడం, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే విధంగా నాయకులు, కార్యకర్తలను సమాయత్తం చేయడం వంటి అంశాలపై సమావేశంలో కీలకంగా చర్చించిన్నట్లు పేర్కొన్నారు .

## ప్రభుత్వ విద్యాసంస్థను బలోపేతం చేస్తున్నాం... రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తు విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్నామని రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి యోగితారాణా అన్నారు.గురువారం హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జిల్లా విద్యాధికారులు,మండల విద్యాధికారుల ఒక్కరోజు శిక్షణ కార్యక్రమానికి పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్,ఎస్ సి ఆర్ టి సంచాలకులు జి రమేష్,ఎ ఎస్ పి డి శ్రీహరి లతో పాటు విద్యార్థుల నమోదులో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి మాట్లాడుతు రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల గత విద్యా సంవత్సరం కంటే 10శాతం విద్యార్థులను నమోదు చేయాలని లక్ష్యంగా నిర్ణయించామని,మంచిర్యాల జిల్లా 96.16శాతంతో మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు.సమాజం దిశను మార్చే ప్రభావవంతమైన విద్యావ్యవస్థకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వనున్నామని,తద్వారా క్షేత్రస్థాయి ఉపాధ్యాయుడు నుండి జిల్లా విద్యాధికారి వరకు అందరి సమన్వయంతో ప్రణాళికబద్ధంగా విద్య వ్యవస్థను పటిష్టం చేయనున్నట్లు తెలిపారు.అదేవిదంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతు మంచిర్యాల జిల్లాలో విద్యా వ్యవస్థ అభివృద్ధిలో అవలంబించిన విధానాలు,చేపట్టిన కార్యక్రమాలు,పాటించిన ప్రత్యేక వ్యూహాలు,నిర్వహించిన వినూత్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.జిల్లాలోని ప్రజాప్రతినిధులతో విద్యా శాఖలో నిర్వహిస్తున్న కార్యక్రమాలపై ఒక రోజు అవగాహన కార్యక్రమం నిర్వహించడంతో ప్రభుత్వ విద్యా వ్యవస్థపై విద్యార్థుల తల్లిదండ్రులలో నమ్మకం కలిగి మంచిర్యాల జిల్లాలో 4వేల 9మంది ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలో చేరారని తెలిపారు.ప్రీ ప్రైమరీ పాఠశాలలు ప్రారంభించడం,కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు,ఆదర్శ పాఠశాలల బాలికల వసతి గృహాలలో మెరుగైన మౌలిక వసతుల కల్పనతో విద్యార్థుల చేరికలు అధికంగా జరిగాయని తెలిపారు.అంగన్వాడీ సిబ్బందితో సమన్వయం చేసుకోవడం వలన ప్రాథమిక పాఠశాలలు,ప్రీ ప్రైమరీ పాఠశాలలలో నమోదు పెరగడం,ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరిన సందర్భంలో యు డైస్ లో విద్యార్థుల రికార్డు బదిలీ కొరకు చేపట్టిన ప్రత్యేక కార్యాచరణ,పాఠశాల,స్కూల్ కాంప్లెక్స్,మండలాల వారీగా లక్ష్యాన్ని,బాధ్యతలను కేటాయించి పర్యవేక్షించడంతో పాటు లోపాలను సరిదిద్దనున్నట్లు తెలిపారు.ప్రాథమిక పాఠశాలలలో 5వ తరగతిలో ఉన్న విద్యార్థులను సమీప ఉన్నత పాఠశాలలను సందర్శించి అందుతున్న సౌకర్యాలు తెలుసుకునేలా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.ప్రతీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తన పాఠశాలలో 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను స్వయంగా దగ్గరుండి సమీప ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో చేర్పించేలా చర్యలు తీసుకున్నామని,ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తన పాఠశాలలో 7వ,8వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను ఉన్నత పాఠశాలలలో చేర్పించేలా ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.2025–26లో అత్యధిక విద్యార్థుల నమోదు చేసిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులచే ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో చర్చించడం,ప్రభుత్వ పాఠశాలలలో అమలవుతున్న కార్యక్రమాలు,అందుతున్న సౌకర్యాల పట్ల తల్లిదండ్రుల సమావేశంలో అవగాహన కల్పించడం వంటి చర్యల ద్వారా అత్యధిక విద్యార్థుల నమోదు సాధ్యమైందని వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 33జిల్లాల జిల్లా విద్యాధికారులు,630మంది మండల విద్యాధికారులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆస్పైర్ సమ్మిట్ -- 3.0 లో ఎం ఎం ఆర్ డి బ్రాంచ్‌కు ఘన సత్కారం




ఖమ్మం,ఆగస్టు,13: లోకల్ గైడ్:ఖమ్మం : నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని శిల్పారామం కళా వేదికలో నిర్వహించిన ఆస్పైర్ సమ్మిట్ -- 3.0 కార్యక్రమంలో నారాయణ ఈ టెక్నో స్కూల్ ఎం ఎం ఆర్ డి బ్రాంచ్ విద్యా రంగంలో సాధించిన ఘన విజయాలకు ప్రత్యేక పురస్కారాలు అందుకుంది . ఎఫ్2025 -- 26 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణతతో పాటు అత్యధిక శాతం ఫలితాలు సాధించినందుకు ఎం ఎం ఆర్ డి బ్రాంచ్‌కు వెండి నాణేలతో పాటు రూ.40,000 నగదు పురస్కారం అందజేశారు . విద్యార్థుల ఉత్తమ ఫలితాల కోసం కృషి చేసిన ఉపాధ్యాయుల సేవలను ఖమ్మం నారాయణ విద్య సంస్థల ఏ.జీ.ఎం ఎస్. రాంకీ , ఆర్.ఐ క్రాంతి కుమార్ ఈ సందర్భంగా అభినందించారు . అదే విధంగా సబ్జెక్టు వారీగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు కూడా నగదు పురస్కారాలు , వెండి నాణేలతో సత్కారం జరిగింది . ఇంగ్లీష్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో రెండో స్థానాన్ని సాధించిన ఓ. తిరుపతిరావు , హిందీ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్.కె. నజియా పురస్కారాలను అందుకున్నారు . ఈ సందర్భంగా నారాయణ ఈ టెక్నో స్కూల్ ఎం ఎం ఆర్ డి బ్రాంచ్ ప్రిన్సిపాల్ జి. నవీన్ కుమార్ , ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు . విద్యార్థుల విజయమే లక్ష్యంగా ఉపాధ్యాయులు చేస్తున్న నిరంతర కృషికి లభించిన ఈ గుర్తింపు మరింత స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు . భవిష్యత్తులోనూ ఎం ఎం ఆర్ డి బ్రాంచ్ మరిన్ని అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు .

## ప్రజా సంక్షేమం , అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



ఖమ్మం : ఆగస్టు 13: లోకల్ గైడ్:ప్రజా పాలన ఏర్పడిన నాటి నుంచి ప్రభుత్వం ప్రజల సంక్షేమం , అభివృద్ధి , ఆర్థిక స్థిరత్వానికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని అన్నారు . ఏదైనా ప్రభుత్వ పథకాన్ని అమలు చేసే ముందు దానికి చట్టబద్ధత , నిబంధనలు, ఆర్థిక పరిమితులను స్పష్టంగా నిర్ధారించాల్సిన అవసరం ఉందన్నారు . గతంలో కొన్ని ప్రభుత్వ పథకాలు సరైన చట్టపరమైన విధానాలు పాటించకపోవడం , కేవలం జీవోల ఆధారంగా అమలు చేయడం వల్ల న్యాయపరమైన సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు . అందువల్ల ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూర్చే పథకాలకు చట్టబద్ధమైన రక్షణ కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు . ప్రభుత్వానికి ఆర్థిక వృద్ధి , అభివృద్ధి రెండూ సమానంగా ముఖ్యమని తెలిపారు . గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకుంటూనే , ప్రజలకు శాశ్వత ప్రయోజనం చేకూరేలా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందన్నారు . పేద ప్రజల సంక్షేమం , ఆడపిల్లల వివాహాలు , ఆరోగ్య సమస్యలు తదితర అంశాల్లో ప్రభుత్వం అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తోందని అన్నారు . ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు న్యాయపరమైన కారణాలతో నిలిచిపోకుండా వాటికి అవసరమైన చట్టపరమైన విధానాలను ముందుగానే పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు . అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని పేర్కొన్నారు . ఏ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధి అయినా అభివృద్ధి పనుల కోసం ముందుకు వస్తే సమానంగా సహకరిస్తూ , ఖమ్మం జిల్లాలో అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు . రాజకీయాలను కేవలం ఎన్నికలకే పరిమితం చేయకుండా , ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగించే శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడమే తమ లక్ష్యమన్నారు . అభివృద్ధి , సంక్షేమం , ఆర్థిక స్థిరత్వాన్ని సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు . ఈ కార్యక్రమంలో మాజీ సూడా డైరెక్టర్ ముఖ్తార్ షేక్ , 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మండదుపు మనోహర్ , 19వ డివిజన్ మాజీ కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ , 39వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాదూరి ప్రసాద్ , ఖమ్మం డీసీసీ వైస్ ప్రెసిడెంట్ పాలకూర్తి నాగేశ్వరరావు లు పాల్గొన్నారు .

## విద్యార్థులకు నాణ్యమైన విద్య,పౌష్టికాహారం అందజేయాలి.కల్పించాలి

జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రభుత్వ పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు,పౌష్టికాహారం,శుద్ధమైన త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య అన్నారు.గురువారం బెల్లంపల్లి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు కేటాయించిన స్థలాన్ని సందర్శించి పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు,తరగతి గదులు,భోజనశాల,వంటశాల,త్రాగునీటి వసతి,పాఠశాల పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతు పాఠశాలలో విద్యార్థుల స్థాయికి అనుగుణంగా,వారికి సులభంగా అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించాలని,విద్యార్థులలో చదువుపై ఆసక్తిని పెంపొందించే విధంగా బోధనా పద్ధతులను అవలంబించాలని,విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు.విద్యార్థుల ఆరోగ్యం,పోషకాహారంపై ప్రత్యేక దృష్టి సారించాలని,మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం సకాలంలో అందించాలని,విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో శుభ్రత,నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు.వర్షాకాలం దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని,పాఠశాల పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని,పారిశుద్ధ్య చర్యలను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటులో భాగంగా బెల్లంపల్లి నియోజకవర్గానికి కేటాయించిన పాఠశాల నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ పాఠశాల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని తెలిపారు.మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని,పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని,అధికారులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి మండల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు.అనంతరం కన్నెపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు సైకిళ్లు,కుట్టుమిషన్ పంపిణీ చేశారు.పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు మదాసి రమాదేవి బాల్య మిత్రురాలు ఎంటి రాజేశ్వరి సహకారంతో సుమారు 1లక్ష 80వేల రూపాయల విలువ గల సైకిళ్లు,కుట్టుమిషన్ విద్యార్థులకు అందించినట్లు తెలిపారు.బాలికల విద్యాభ్యాసానికి సహకారం అందించడం అభినందనీయమని అన్నారు.విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు,మధ్యాహ్న భోజనం నాణ్యత,పారిశుద్ధ్య నిర్వహణ అంశాలను పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందిస్తు వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు.మండల తహసిల్దార్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను సందర్శించి ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.నెన్నెల మండలం నందులపల్లి గ్రామపంచాయతీని సందర్శించి గ్రామంలోని పారిశుద్ధ్య నిర్వహణ, ఇటీవల కురిసిన వర్షాలతో ఏర్పడిన పరిస్థితులను పరిశీలించారు.ఈ కార్యక్రమాలలో డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్,మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్,జిల్లా డిసిఈబి కార్యదర్శి పి మహేశ్వరరెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫెర్రీ టెర్మినల్‌ను ఢీకొట్టిన కార్గో షిప్.. తప్పిన ప్రమాదం




మలేషియాలోని పోర్ట్ క్లాంగ్ నుండి కోల్‌కతాకు భారీ కంటెయినర్లతో బయల్దేరిన 'ఎంవి నవతా భూమ్' అనే సింగపూర్ కార్గో షిప్ ప్రమాదానికి గురైంది.కోల్‌కతాకు సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న డైమండ్ హార్బర్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. నదీ మార్గంలో ప్రయాణిస్తున్న సమయంలో అదుపుతప్పిన ఈ భారీ నౌక నేరుగా నూర్‌పూర్ ఫెర్రీ టెర్మినల్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు నూర్‌పూర్ ఫెర్రీ టెర్మినల్ వద్ద ఒడ్డు వెంబడి పెద్ద ఎత్తున పగుళ్లు ఏర్పడ్డాయి.: జింబాబ్వేలో ఘోర బోటు ప్రమాదం.. 15 మంది మృతి ప్రమాదం జరిగే సమయానికి ఫెర్రీ టెర్మినల్ వద్ద ఎటువంటి పడవలు, లాంచీలు నిలిపి ఉంచకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లయింది. ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. నౌకలో ఏర్పడిన స్టీరింగ్ గేర్ లోపం (ౕవవతీఱఅస్త్ర +ఝతీ ఖీఱఅశ్రీబతీవ) తో పాటు ఆ సమయంలో నదిలో ఉన్న బలమైన ప్రవాహాల కారణంగానే షిప్ అదుపుతప్పి ఒడ్డు వైపునకు దూసుకెళ్లిందని అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే పోర్ట్, కోస్ట్ గార్డ్ అధికారులు పరిస్థితిని సమీక్షించారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని, నౌకకు అయిన నష్టం, టెర్మినల్ దెబ్బతిన్న తీవ్రతపై అధికారులు తదుపరి దర్యాప్తు జరుపుతున్నారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక గర్భిణి మృతి చెందిన ఘటన పై సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

12 ఏళ్ల తర్వాత గర్భం దాల్చిన అనితను కుటుంబ సభ్యులు ఎంతో ఆశతో ఆస్పత్రికి తీసుకువచ్చారని, కానీ వైద్యుల నిర్లక్ష్యం తో ఆమె ప్రాణాలు కోల్పోయిందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆరోపించారు.ఆసుపత్రికి వచ్చిన సమయంలో అనితకు పెద్దగా ఆరోగ్య సమస్యలు లేవని, ప్రసవ సమయంలో వైద్యులు సకాలంలో స్పందించి అత్యవసర వైద్యం అందించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని ఆయన అన్నారు. ఒక గర్భిణి ప్రాణం కాపాడాల్సిన ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం అందక ప్రాణం పోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రులపై పర్యవేక్షణ పూర్తిగా కొరవడిందని ఎమ్మెల్యే ఘాటుగా విమర్శించారు. మందుల కొరత, వైద్యుల నిర్లక్ష్యం, సిబ్బంది అందుబాటులో లేకపోవడం, అత్యవసర పరిస్థితుల్లో స్పందించకపోవడం వంటి సమస్యలు పేదలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చేది పేద ప్రజలే. ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లే స్తోమత లేని వారు ఇక్కడికే వస్తారు. అలాంటి వారి ప్రాణాల విషయంలోనూ నిర్లక్ష్యం చేస్తే వారు ఎవరిని ఆశ్రయించాలి అని ప్రశ్నించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అర్హతలు లేని వ్యక్తులు వైద్యం అందిస్తున్నారనే ఆరోపణలు వస్తున్న అధికారులు తనిఖీలు చేయడం లేదని ఎమ్మెల్యే ఆరోపించారు. వైద్యంలో చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాలు తీసే ప్రమాదం ఉందని, అలాంటి సున్నితమైన వ్యవస్థను అధికారులు నిర్లక్ష్యంగా నిర్వహిస్తున్నారని మండిపడ్డారు.అనిత మృతి ఘటనపై ప్రభుత్వం వెంటనే సమగ్ర, నిష్పక్షపాత విచారణ చేపట్టాలని చింత ప్రభాకర్ డిమాండ్ చేశారు. వైద్యుల నిర్లక్ష్యం రుజువైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనిత కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు, ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆస్పత్రిలో అత్యవసర సేవలు, మందులు, సిబ్బంది అందుబాటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రి అంటే పేదలకు చివరి ఆశ. ఆ చివరి ఆశనే ప్రభుత్వం దూరం చేస్తే పేదల పరిస్థితి ఏమిటి ఆసుపత్రుల్లో నిర్లక్ష్యానికి ఇకనైనా అడ్డుకట్ట వేయాలి అని ఎమ్మెల్యే కోరారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలి



: జిల్లాలో ఈనెల 16న ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో చేపడుతున్న ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న పైలాన్ నిర్మాణ పనుల పురోగతిని, నూతన కలెక్టరేట్ సముదాయాన్ని జిల్లా కలెక్టర్ బోర్డడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రావమ్‌నాథ్ కేకన్‌లతో కలిసి ఆమె గురువారం పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని, ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. పైలాన్ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పనుల నిర్వహణలో ఎలాంటి జాప్యానికి తావులేకుండా సంబంధిత శాఖల అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. అనంతరం నూతన కలెక్టరేట్ భవన సముదాయాన్ని పరిశీలించిన మంత్రి భవనంలోని వివిధ విభాగాలు, కార్యాలయ గదులు, సమావేశ మందిరాలు, పరిసరాల్లో చేపడుతున్న పనులను పరిశీలించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో పారిశుధ్యం, విద్యుత్, తాగునీరు, రహదారులు, పార్కింగ్‌తోపాటు అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చాలన్నారు. అనంతరం విలేకరులతో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ నెల 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ములుగు నియోజకవర్గంలో పర్యటించనున్నారని తెలిపారు. మధ్యాహ్నం సమయంలో మేడారం చేరుకుని శ్రీ సమ్మక్క-సారలమ్మ వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. వనదేవతల సన్నిధి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వితంతు మహిళలు, ఒంటరి మహిళలకు పింఛన్లు అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఈనెల 31 వరకు దరఖాస్తు చేసుకున్న వారిని గతంలో అమలులో ఉన్న నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులను ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. మేడారం కార్యక్రమాల అనంతరం ముఖ్యమంత్రి జిల్లా కేంద్రానికి చేరుకుని రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ ద్వారా మూడు విడతల్లో సుమారు రూ.16 వేల కోట్లతో చేపట్టనున్న హైబ్రిడ్ యాన్యుటీ మోడల్(హ్యామ్) రోడ్ల పనులకు సంబంధించిన అభివృద్ధి పనుల పైలాన్‌ను గట్టమ్మ సమీపంలో ఆవిష్కరిస్తారన్నారు. తర్వాత ముఖ్యమంత్రి నూతన కలెక్టరేట్‌కు చేరుకుని తొలుత తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని ప్రారంభిస్తారని, కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారని చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు నియోజకవర్గ, జిల్లా ప్రజలు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మంత్రి ఆహ్వానించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్.మహేందర్, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవీందర్ చందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభలో ఖర్గే సంచలనం!



ఉత్తరాఖండ్‌లోని రామ్‌లీలా మైదానంలో ఇటీవల జరిగిన తన బహిరంగ సభ అనంతరం అక్కడి ప్రాంగణాన్ని 'శుద్ధీకరణ' చేశారంటూ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే సంచలన ఆరోపణలు చేశారు.పార్లమెంట్ రాజ్యసభ వేదికగా ఆయన ఈ అంశాన్ని లేవనెత్తుతూ, ప్రజాస్వామ్యంలో ఇలాంటి వివక్షాపూరిత పరిస్థితులు ఎదురవడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఉత్తరాఖండ్ రామ్‌లీలా మైదానంలో తన ప్రసంగం పూర్తయిన రెండు రోజుల తర్వాత కొందరు వ్యక్తులు అక్కడ శుద్ధీకరణ కార్యక్రమం చేపట్టారని ఆయన సభ దృష్టికి తెచ్చారు. ఆ రోజు జరిగిన ర్యాలీకి లక్షలాది మంది ప్రజలు హాజరయ్యారని, తాను ఏ కులాన్ని లేదా మతాన్ని ప్రస్తావించకుండా కేవలం ప్రజా సమస్యలపైనే మాట్లాడానని ఖర్గే స్పష్టం చేశారు.ఈ శుద్ధీకరణ కార్యక్రమం వెనుక బీజేపీ కార్యకర్తల హస్తం ఉందని ఖర్గే నేరుగా ఆరోపించారు. ఖర్గే వ్యాఖ్యలకు మద్దతుగా కాంగ్రెస్ ఎంపీలు సభలో పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ నిరసనను తెలిపారు. ఖర్గే చేసిన ఆరోపణలను బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా తక్షణమే ఖండించారు. ఇటువంటి ఘటనలు చాలా దురదృష్టకరమని, బీజేపీ ఎలాంటి వివక్షతను లేదా ఇటువంటి కార్యక్రమాలను ఎప్పుడూ ప్రోత్సహించదని ఆయన స్పష్టం చేశారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపిస్తామని నడ్డా సభకు హామీ ఇచ్చారు.ఉత్తరాఖండ్‌లోని రామ్‌లీలా మైదానంలో ఇటీవల జరిగిన తన బహిరంగ సభ అనంతరం అక్కడి ప్రాంగణాన్ని 'శుద్ధీకరణ' చేశారంటూ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే సంచలన ఆరోపణలు చేశారు. పార్లమెంట్ రాజ్యసభ వేదికగా ఆయన ఈ అంశాన్ని లేవనెత్తుతూ, ప్రజాస్వామ్యంలో ఇలాంటి వివక్షాపూరిత పరిస్థితులు ఎదురవడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

# వెంకన్న హుండీ బంగారంపై టీటీడీ సంచలన నిర్ణయం..

# బంగారం సరే.. మరి రత్నాల సంగతేంటి?

**తిరుమల: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామివారికి భక్తులు సమర్పించే హుండీ కానుకల విషయంలో తిరుమల తిరుపతి దేవస్థానం కీలక మార్పులకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది.**



ముఖ్యంగా హుండీలో లభించే బంగారు కానుకలను నేరుగా విక్రయించకూడదని నిర్ణయించింది. వాటిని బంగారు బిస్కెట్లుగా మార్చి బ్యాంకుల్లో గోల్డ్ డిపాజిట్‌గా ఉంచే విధానాన్ని అనుసరించాలని భావిస్తోంది. మరోవైపు బంగారు ఆభరణాల్లో ఉన్న రత్నాలు, విలువైన రాళ్లను మాత్రం వేరు చేసి వేలం వేయాలని ప్రతిపాదించింది.భక్తులు మొక్కులు చెల్లించుకునే సమయంలో తమకు తోచిన విధంగా నగలు, బంగారు వస్తువులను హుండీలో సమర్పిస్తుంటారు. సామాన్య భక్తుల నుంచి సంపన్నుల వరకు స్వామివారికి సమర్పించే ఈ కానుకలు టీటీడీ ఆదాయంలో కీలక భాగంగా ఉన్నాయి. అయితే వీటి నిర్వహణ, భద్రత, సద్వినియోగంపై మరింత పారదర్శకత తీసుకురావాలనే ఉద్దేశంతో నిబంధనల్లో మార్పులు చేయాలని టీటీడీ భావిస్తోంది.ప్రతిపాదన ప్రకారం.. హుండీ ద్వారా లభించే మేలిమి బంగారాన్ని విక్రయించకుండా బంగారు బిస్కెట్లుగా మార్చి జాతీయ బ్యాంకుల్లో గోల్డ్ డిపాజిట్ పథకం కింద జమ చేయాలని నిర్ణయించింది. అవసరమైనప్పుడు ఉత్సవమూర్తుల ఆభరణాలు, మంగళసూత్రాలు, ఇతర ఆలయ అవసరాల కోసం ఈ బంగారాన్ని వినియోగించే అవకాశం ఉంటుంది. టీటీడీ వద్ద ఇప్పటికే భారీగా బంగారు నిల్వలు ఉన్నాయని, వాటి ద్వారా వడ్డీ ఆదాయం కూడా వస్తోందని అధికారులు చెబుతున్నారు.అదే సమయంలో రత్నాలు, వజ్రాలు, ఇతర విలువైన రాళ్లు పొదిగిన ఆభరణాలను వేరు చేసి వాటిని వేలం వేయాలని ప్రతిపాదించారు. ఆ వేలం ద్వారా వచ్చే మొత్తాన్ని నగదు రూపంలో టీటీడీ ఖాతాల్లో ఉంచకుండా, తిరిగి బంగారు బిస్కెట్లు కొనుగోలు చేసి బ్యాంకుల్లో డిపాజిట్ చేయాలనే విధానం ప్రతిపాదనలో ఉంది. తద్వారా హుండీ ద్వారా వచ్చిన సంపదను శాశ్వతంగా బంగారు రూపంలోనే నిల్వ చేయాలని టీటీడీ భావిస్తోంది.వేలం వేయాల్సిన ఆభరణాల విలువను టీటీడీ అప్రైజర్లు, గుర్తింపు పొందిన జమాలజిస్టులు, ప్రభుత్వ మింట్‌కు చెందిన నిపుణులు కలిసి అంచనా వేయాలని ప్రతిపాదించారు. టీటీడీ జువెలరీ టెక్నికల్ అడ్వైజరీ కమిటీ ఆమోదం అనంతరం, రిటైర్డ్ సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో కూడిన కమిటీ సమక్షంలో ఏడాదికి ఒకసారి వేలం నిర్వహించేలా నిబంధనలు రూపొందించాలని భావిస్తోంది.ఈ మార్పులకు గతంలో ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ సిఫారసులను కూడా టీటీడీ పరిగణనలోకి తీసుకున్నట్లు చెబుతోంది. హుండీ బంగారం వినియోగం, ఆభరణాల నిర్వహణ, బంగారు నిల్వల పెట్టుబడి వంటి అంశాల్లో నిబంధనలను స్పష్టత చేయాల్సిన అవసరం ఉందని గతంలోనే సూచనలు వచ్చాయి.అయితే టీటీడీ ప్రతిపాదనపై అభ్యంతరాలు కూడా వ్యక్తమవుతున్నాయి. భక్తులు స్వామివారికి మొక్కుగా సమర్పించిన బంగారు కానుకల్లోని రత్నాలు, రాళ్లను వేలం వేసే అధికారం టీటీడీకి ఎంతవరకు ఉందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భక్తుల విశ్వాసంతో సమర్పించిన కానుకలను ఎలా వినియోగించాలన్న విషయంలో మరింత స్పష్టత, చట్టపరమైన పరిశీలన అవసరమని విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా, 2026లో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా ఆలయాల బంగారు నిల్వలను ప్రభుత్వం మానిటైజ్ చేయబోతోందన్న ప్రచారాన్ని ఖండించింది. ఆలయాలు, మత సంస్థల వద్ద ఉన్న బంగారంపై కేంద్రం కొత్త మానిటైజేషన్ పథకం తీసుకురావడం లేదని స్పష్టం చేసింది.ఇప్పటికే టీటీడీ భక్తులు సమర్పించిన ఇతర వస్తువులను నిబంధనల ప్రకారం వేలం వేస్తోంది. ఉదాహరణకు 2026లో భక్తులు సమర్పించిన వస్త్రాలను ఆన్‌లైన్ వేలం ద్వారా విక్రయించనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. మొత్తంగా, వెంకన్న హుండీలోని బంగారు కానుకలను అమ్మకుండా వాటి విలువను భవిష్యత్ ఆలయ అవసరాలకు, బ్యాంకు డిపాజిట్ల ద్వారా ఆదాయానికి ఉపయోగించుకోవాలన్నదే టీటీడీ ప్రతిపాదనలో ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది. అయితే రత్నాలు, విలువైన రాళ్ల వేలం అంశంపై తుది నిర్ణయం ప్రభుత్వం ఆమోదం, నిబంధనల స్పష్టత తర్వాతే అమల్లోకి వచ్చే అవకాశం ఉంది.

# ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు




- 1.19 లక్షల ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీకి శ్రీకారం- సెప్టెంబర్ 15వరకు దరఖాస్తుల స్వీకరణ- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నంహైదరాబాద్, ప్రజాతంత్ర, ఆగస్టు 13 : బీసీ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కుట్టు వృత్తి ద్వారా స్వయం ఉపాధి పొందేలా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు పథకాన్ని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సచివాలయంలో గురువారం లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీసీ మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని తెలిపారు. బీసీ మహిళలకు 100 శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్లు అందించి వారిని కేవలం ప్రభుత్వ పథకాల లబ్దిదారులుగా కాక స్వయం ఉపాధి పొందే మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి వెయ్యి చొప్పున మొత్తం 1.19,లక్షల ఆటోమేటిక్ కుట్టు మిషన్లను పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఒక్కో మిషన్ విలువ రూ.12,000 కాగా 100 శాతం సబ్సిడీపై అందజేస్తామని చెప్పారు. ఈనెల 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు అర్హులైన బీసీ మహిళల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు వెల్లడించారు.పేద, ఒంటరి మహిళలకు ప్రాధాన్యతకుట్టు వృత్తిపై ఆసక్తి ఉన్న నిరుద్యోగ బీసీ మహిళలకు ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి కల్పించడమే ప్రధాన ఉద్దేశమని మంత్రి పొన్నం తెలిపారు. అత్యంత పేదలు, వితంతువులు, ఒంటరి మహిళలు, నిరాశ్రయులు, అనాథలు, వికలాంగులు, అలాగే కుట్టు వృత్తిలో అనుభవం ఉన్న మహిళలకు నిబంధనల మేరకు ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పారు. లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. కుట్టు మిషన్ల వినియోగంపై అవసరమైన శిక్షణను కూడా తప్పనిసరి చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో పథకాన్ని మరింత విస్తరించి ఎక్కువమందికి ప్రయోజనం కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కాగా, బీసీ సంక్షేమ శాఖ ద్వారా ఆత్మగౌరవ భవనాలకు నిధులు కేటాయిస్తూ వాటి నిర్మాణాలను పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ఇటీవల బలహీనవర్గాల ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి బీసీల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని చెప్పారు. కులగణన అనంతరం బీసీల అభివృద్ధికి సంబంధించిన తదుపరి కార్యాచరణను ముందుకు తీసుకెళ్తామని మంత్రి పేర్కొన్నారు.పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణకు భారీగా తరలిరావాలిఈనెల 14న సాయంత్రం 4 గంటలకు హెచఎండీఏ గ్రౌండ్స్ ఎదురుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఆవిష్కరించనున్నట్లు మంత్రి పొన్నం తెలిపారు. అలాగే ఈనెల 18న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని మంత్రి తెలిపారు. ఈ రెండు కార్యక్రమాల్లో బీసీ ప్రజాప్రతినిధులు, బీసీ సంఘాల నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి పొన్నం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి.హనుమంత రావు, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు ఈర్లపల్లి శంకరయ్య, నవీన్ యాదవ్, కాలేరు వెంకటేష్, వివిధ కులాల కార్పొరేషన్ చైర్మన్లు, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాలమయాదేవి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు మల్లయ్య బట్టు, అలోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## 60 రవాణా విమానాలు, 150 శిక్షణ విమానాలు..

## భారత రక్షణ రంగం భారీ కొనుగోళ్లు..

భారతదేశంలో తయారైన విమానాలను కొనుగోలు చేయడానికే ప్రాధాన్యం ఇవ్వడం ఈ ప్రాజెక్టులో కీలకాంశం



వివిధ ప్రయోజనాల కోసం వినియోగించే 60 రవాణా విమానాల కొనుగోలు ప్రాజెక్టు విలువ దాదాపు రూ.1 లక్ష కోట్లు ఉండవచ్చని రక్షణ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ భారీ ప్రాజెక్టులో దేశీయ సంస్థలకు కీలక పాత్ర లభించే అవకాశం ఉంది. టాటా గ్రూప్, మహీంద్రా గ్రూప్, ప్రభుత్వ రంగ సంస్థ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ పోటీలో ముందుండే అవకాశం ఉందని సమాచారం. గుజరాత్‌లో ఎయిర్‌బస్‌తో కలిసి సీ-295 రవాణా విమానాల తయారీలో టాటా ఇప్పటికే కీలక పాత్ర పోషిస్తోంది బాగా పాతబడిన భారత వాయుసేన రవాణా విమానాల స్థానంలో కొత్త విమానాలను ప్రవేశపెట్టడం ఈ కొనుగోలు ప్రధాన ఉద్దేశం.



సైనికులు, ఆయుధ సామగ్రి, ఇతర అవసరమైన సరఫరాలను దేశంలోని సుదూర ప్రాంతాలకు వేగంగా తరలించేందుకు ఈ విమానాలు ఉపయోగపడనున్నాయి ఇక, 150 శిక్షణ విమానాలను కొనుగోలు చేసేందుకు కూడా రక్షణ మంత్రిత్వ శాఖ మరో అభ్యర్థనను జారీ చేసింది. ఈ ప్రాజెక్టు విలువ సుమారు రూ.15,000 కోట్లు ఉండవచ్చని అంచనా. వాయుసేనలో కొత్త తరం పైలట్లను సిద్ధం చేయడానికి శిక్షణ విమానాలు అత్యంత కీలకం. ప్రాథమిక శిక్షణకు ఉపయోగపడే హెచ్‌టీటీ-40 విమానాలను ఇప్పటికే హెచ్‌ఏఎల్ తయారు చేస్తోంది. కాగా, ఈ రెండు కొనుగోలు ప్రక్రియలు ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా దేశీయ విమాన తయారీ సామర్థ్యాన్ని పెంచే కీలక అడుగుగా భావిస్తున్నారు.

## నా మాటకు విలువ లేదు.. అందుకే పార్టీ మారా..!



క్రీడల అభివృద్ధి కోసం పనిచేయాలనే ఉద్దేశంతోనే ఆప్‌లో చేరానని, తన సూచనలు పార్టీ పెద్దలు పట్టించుకోకపోవడంతో బయటకు రావాల్సి వచ్చిందని ఓ పాడ్‌కాస్ట్‌లో చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో హర్భజన్‌తోపాటు మరో ఆరుగురు ఆప్ ఎంపీలు బీజేపీలో చేరారు. ఈ నేపథ్యంలో హర్భజన్ తాజాగా వివరణ ఇచ్చారు.'రాజ్యసభలో ఆప్ తరఫున ప్రాతినిధ్యం వహించేందుకు పంజాబ్ సీఎం భగవంత్ మాన్ నన్ను పార్టీలోకి ఆహ్వానించారు. ఆ సమయంలో క్రీడలకు సంబంధించిన అంశాలను మాత్రమే ప్రస్తావిస్తానని ఆయనతో చెప్పాను. రాజకీయాల గురించి మాట్లాడనని స్పష్టంచేశా' అని చెప్పారు. పంజాబ్‌లోనే కాకుండా దేశవ్యాప్తంగా క్రీడలను ప్రోత్సహించేందుకు అవకాశం రావడంతోనే ఆప్‌లో చేరానని అన్నారు. కానీ నా ఆలోచనలను ఎవరూ పట్టించుకోలేదని, కనీసం ఒక్క సూచననైనా అమలు చేసి ఉంటే పార్టీని వీడేవాడిని కాదని హర్భజన్ చెప్పారు.పార్టీని వీడిన తర్వాత ఆప్ తనను విమర్శించడాన్ని ఆయన తప్పుబట్టారు. తన ఇంటి వద్ద నిరసనలు చేపట్టి దిష్టిబొమ్మను దహనం చేయడంపై స్పందిస్తూ.. 'నేను ఎవరిని మోసం చేశాను..? దేశ ప్రజలు నన్ను క్రికెట్ కారణంగా ప్రేమించారు. పంజాబ్ కోసం మీరు ఏం చేశారో చెప్పాలి. నన్ను ద్రోహి అని పిలిచినంత మాత్రాన నేను ద్రోహిని కాను' అని అన్నారు. పంజాబ్‌లో మాదకద్రవ్యాల సమస్య తీవ్రంగా ఉందని హర్భజన్ ఆందోళన వ్యక్తంచేశారు. మత్తుపదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయన్నారు.ఒకప్పుడు క్రీడల్లో పంజాబ్ అగ్రస్థానంలో ఉండేదని ఈ సందర్భంగా గుర్తుచేశారు. పంజాబ్‌లోని ఓ చిన్న గ్రామం నుంచి ఒకప్పుడు తొమ్మిది మంది హాకీ ఆటగాళ్లు జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించారని తెలిపారు. ప్రస్తుతం మాదకద్రవ్యాలు విపరీతంగా పెరగడంతో యువత తీవ్రంగా నష్టపోతోందన్నారు.

## భీమ్‌గల్ తహశీల్దార్ కార్యాలయంలో సబ్‌కలెక్టర్ తనిఖీలు



లోకల్ గైడ్ నిజామాబాదు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13: భీమ్?గల్? మండల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆర్మూర్ సబ్‌కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో వివిధ సేవల పై సమీక్షించారు. ముఖ్యంగా 'భూభారతి' పోర్టల్‌లోని పెండింగ్ దస్త్రాలను, దరఖాస్తుల స్థితిగతులను సబ్ కలెక్టర్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. భూ సంబంధిత సమస్యల పై ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అదేశించారు. పోర్టల్‌లో దస్త్రాల ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా సేవలు అందించాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో తహశీల్దార్ కిరణ్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ మల్లేష్, స్వాతి, కార్యాలయ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కురుమలను రాజకీయ స్వార్థానికి బలి చేయొద్దు

### యాదవ సమాజాన్ని కురుమలతో కలపాలన్న ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నాం

### అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తీరుపై తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ప్యానెల్--2 ఆగ్రహం

### కులాల ప్రత్యేక గుర్తింపు, హక్కులను కాపాడాలని డిమాండ్

కుత్బుల్లాపూర్ ఆగస్టు 13( లోకల్ గైడ్ ప్రతినిధి)కురుమ కులానికి ఉన్న ప్రత్యేక సామాజిక గుర్తింపు, హక్కులను పరిరక్షించాలని, రాజకీయ ప్రయోజనాల కోసం కులాల మధ్య గందరగోళం సృష్టించే ప్రయత్నాలను అడ్డుకోవాలని తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఎన్నికల ప్యానెల్--2 డిమాండ్ చేసింది. ఈ అంశంపై సోమాజిగూడ హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో ప్యానెల్--2 అధ్యక్షుడు దొడ్డి శ్రీనాథ్ కురుమ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. కురుమ సమాజానికిచెందిననాయకులుమాట్లాడుతూ.. అలేరు కాంగ్రెస్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కురుమ సమాజాన్ని మాయమాటలతో తప్పుదోవ పట్టిస్తూ, తన రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం యాదవ సమాజాన్ని కురుమల సామాజిక వర్గంలో కలిపేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. యాదవ సమాజం ప్రస్తుతం బీసీ--డీ కేటగిరీలో, కురుమ సమాజం బీసీ--బీ కేటగిరీలో ప్రత్యేక సామాజిక గుర్తింపుతో ఉన్నవిషయాన్నివారుప్రస్తావించారు. కులాల ప్రత్యేక గుర్తింపును కాపాడాలిప్రతి సామాజిక వర్గానికి రాజ్యాంగపరంగా, సామాజికంగా లభిస్తున్న హక్కులు, రిజర్వేషన్లు, గుర్తింపు వేర్వేరుగా ఉన్నాయని కురుమ సంఘం నాయకులు పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఒక కులాన్ని మరో కులంలో విలీనం చేయడం లేదా వర్గీకరణలో మార్పులు చేయాలని ప్రయత్నించడం వల్ల ఆయా సమాజాలకు నష్టం కలిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కురుమ సమాజం వెనుకబడిన వర్గాల హక్కుల కోసం ఎన్నో సంవత్సరాలుగా పోరాడుతోందని, తమ సామాజిక హక్కులను కాపాడుకునేందుకు అవసరమైతే ప్రజాస్వామ్య పద్ధతిలో మరింత పెద్ద ఉద్యమాన్ని చేపడతామని వారు స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసం కులాల మధ్య చిచ్చు వద్దుకులాల మధ్య ఐక్యతను దెబ్బతీసేలా లేదా ఒక వర్గం హక్కులను మరో వర్గానికి ముడిపెట్టేలా రాజకీయ ప్రకటనలు చేయడం సరికాదని ప్యానెల్--2 నాయకులు అన్నారు. సమాజాల మధ్య సఖ్యతను కాపాడుతూ, ప్రతి కులానికి ప్రత్యేకంగా ఉన్న హక్కులను ప్రభుత్వం పరిరక్షించాలని కోరారు. యాదవ, కురుమ సమాజాలకు తమదైన ప్రత్యేక చరిత్ర, సామాజిక నేపథ్యం, హక్కులు ఉన్నాయని, వాటినిగౌరవించాల్సినబాధ్యతప్రభుత్వంపై ఉందని తెలిపారు. రాజకీయ అవసరాల కోసం కులాల వర్గీకరణ విషయంలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోరాదని డిమాండ్ చేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కురుమ సంఘంకురుమ సమాజానికి సంబంధించిన ఏ నిర్ణయం తీసుకునే ముందు ఆ సమాజ ప్రతినిధులతో విస్తృతంగా చర్చించాలని, నిపుణులు, సామాజిక సంఘాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని ప్యానెల్--2 నాయకులు కోరారు. కురుమ సమాజ ప్రయోజనాలకు విరుద్ధంగా జరిగే ఏ ప్రయత్నాన్నీ అంగీకరించబోమని వారు స్పష్టం చేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో కురుమ సంఘం రాష్ట్ర నాయకులు, ప్యానెల్--2 ప్రతినిధులు, కురుమ సమాజానికి చెందిన పలువురు నాయకులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. దొడ్డి శ్రీనాథ్ కురుమప్యానెల్--2 అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘంసెల్: 9010691111

## జాతీయ రహదారిపె ఘోర రోడ్డు ప్రమాదం... ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం



లోకల్ గైడ్ నిజామాబాదు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13: నిజామాబాదు జిల్లా 44 వ జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆర్మూర్ మున్సిపల్? పరిధిలో గురువారం జరిగిన ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందారు .ఆర్మూర్? మున్సిపల్? పరిధిలోని మామిడిపల్లి శివారులోని గోవింద్?పేట్? వంతెన వద్ద 44వ జాతీయ రహదారి పై బస్సును వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొంది. కొందరు ప్రయాణికులు మహారాష్ట్ర నాందేడ్ కిన్వట్? నుండి హైదరాబాద్?లోని ముశ్చింతల్? తీర్థయాత్రకు రెండు బస్సులతో బయలుదేరారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని 44 నెంబర్ జాతీయ రహదారిపై బ్రిడ్జి వద్ద బస్సు టైర్ పంచర్ కావడంతో రెండు బస్సులు హైవేపై నిలిచిపోయాయి. అయితే కొందరు ప్రయాణికులు డివైడర్?పై కూర్చుని సేద దీరుతున్నారు. రహదారిపై ఆగి ఉన్న బస్సును వేగంగా వచ్చిన లారీ ఢీకొంది. దీంతో ప్రయాణికులతో నిండి ఉన్న బస్సు ముందుకు కదలి డివైడర్ ప్రాంతంలో కూర్చున్న ప్రయాణికుల మీదికి దూసుకెళ్లింది. దీంతో ఇద్దరు మహిళలు సుజాత, మాధవి అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న నిజామాబాదు పోలీస్ కమీషనర్ సాయిచైతన్య హుటాహుటిన చేరుకొని ఘటనాస్థలాన్ని పరిశీలించారు. రోడ్డు ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. ఏసీపీ వెంకటేశ్వర్? రెడ్డి, ఎస్?హెచ్?వో సత్యనారాయణ గౌడ్? తదితరులు సీపీ వెంట ఉన్నారు."

## ఖరీఫ్ 2026--27 ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ కార్యాచరణ

### గత సీజన్‌లో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలి -- అదనపు కలెక్టర్ చంద్ర రెడ్డి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ):ఖరీఫ్ 2026--27 సీజన్‌లో రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పకడ్బందీగా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని అదనపు కలెక్టర్ చంద్ర రెడ్డి అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ 2026--27 ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి గురువారం నిర్వహించిన కార్యాచరణ ప్రణాళిక సమావేశంలో అదనపు కలెక్టర్ వివిధ శాఖల అధికారులు, సంబంధిత సంస్థల ప్రతినిధులు, రైస్ మిల్లర్లతో ధాన్యం కొనుగోళ్లపై సమగ్రంగా సమీక్షించారు. గత కొనుగోలు సీజన్‌లో ఎదురైన సమస్యలు, ఇబ్బందులను పరిశీలించి, అవి ఈ సీజన్‌లో పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌లో కొనుగోలు కేంద్రాలకు సుమారు 20,000 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ధాన్యం కొనుగోళ్లను సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లాలో 33 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడానికి డి ఆర్ డి ఓ , డి సి ఓ అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేపట్టినట్లు సమావేశంలో వెల్లడించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు, సిబ్బంది, తూకం యంత్రాలు, గన్నీ బ్యాగులు, తాగునీరు, షెడ్లు, విద్యుత్ సౌకర్యం, ధాన్యం తరలింపు వంటి అన్ని అంశాలపై ముందుగానే కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చిన వెంటనే నిబంధనల ప్రకారం నాణ్యత పరిశీలన, తూకం, కొనుగోలు ప్రక్రియను వేగంగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ధాన్యం నాణ్యత పరిశీలన, తూకం, రవాణా, మిల్లులకు తరలింపు తదితర ప్రతి దశలో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు స్పష్టమైన సమాచారం అందించడంతో పాటు, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించేలా అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రైతులకు నిబంధనల ప్రకారం సకాలంలో సేవలు అందేలా చూడాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వారీగా ధాన్యం రాక, కొనుగోలు, రవాణా, మిల్లులకు తరలింపు వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. గత సీజన్‌లో ఎదురైన సమస్యలు, లోపాలు, జాప్యాలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, కొనుగోలు ప్రక్రియ ప్రారంభానికి ముందే అన్ని ఏర్పాట్లను పూర్తిచేసి ప్రతి స్థాయిలో అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని అదనపు కలెక్టర్ చంద్ర రెడ్డి స్పష్టం చేశారు. రైతులకు సకాలంలో, పారదర్శకంగా ధాన్యం కొనుగోలు సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారులు వనజాత, జిల్లా మేనేజర్ హరీష్, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ సమస్యల అభివృద్ధి కి నిరంతరం కృషి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్



గండిపేట్, ఆగస్టు 13 లోకల్ గైడ్: మార్కెట్ కమిటీ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్ అన్నారు. గురువారం బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా నార్సింగి సర్కిల్ కార్పొరేషన్ పరిధిలోని నార్సింగ్ హైట్స్ లోని వరలక్ష్మి టిఫిన్ సెంటర్ మొదలుకొని ముస్లిం స్మశాన వాటిక వరకు ప్రజల సౌకర్యార్థం విద్యుత్ స్తంభాల, అండర్ డ్రైనేజ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజల మౌలిక వసతుల కల్పనకు మొదటి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు, నాణ్యతతో పాటు త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుమార్, ఎ ఈ మణికంఠ, లైన్ ఇన్స్పెక్టర్ రవికుమార్, కాంట్రాక్టర్ శ్రీనాథ్, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవ శకం ఆధ్వర్యంలో నీట్, లో సీటు సాధించిన ,కూరపాటి తేజ కు సన్మాన



ఎర్రుపాలెం ఆగస్టు 13: లోకల్ గైడ్:ఎర్రుపాలెం మండలం తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన కూరపాటి రమేష్ మాదిగ , రత్న,కుమారిల కుమార్తె కూరపాటి తేజ ఎన్ఐటి మెకానికల్ ఇంజనీరింగ్, శ్రీనగర్లో ,సీటు సాధించిన సందర్భంగా ఈరోజు వారి స్వగృహంలో నవ శకం, ఘనంగా, సన్మాన నీచటం జరిగింది , ఈ యొక్క కార్యక్రమంలో నవ శకం ఫౌండర్ మేకల రమేష్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు కూరపాటి ప్రభాకర్, మాదిగ, గట్టి గుండె వెంకట్ మాదిగ, రామారావు మాదిగ, కిషోర్ మాదిగ, గ్రామ ఉపసర్పంచ్ కూరపాటి రమేష్, గట్టిగుండ కిషోర్,జిపిఓ రమేష్, పంచాయతీ సెక్రెటరీ, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కూరపాటి నాగేశ్వరావు, కూరపాటి రామారావు, తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## దేశభక్తిని చాటుతూ జనగామలో ఘనంగా తిరంగా ర్యాలీ




జనగామ టౌన్ ( లోకల్ గైడ్ ):-79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా ఆధ్వర్యంలో, జనగామ పట్టణ అధ్యక్షులు బొమ్మకంటి అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం జనగామ పట్టణంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. నెహ్రూ పార్క్ వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ జాతీయ జెండాలను చేతబూని, దేశభక్తి నినాదాలతో చౌరస్తా వరకు ఉత్సాహంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు సౌడ రమేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం



వెంకటేశ్వర్లు విశిష్ట అతిథిగా హాజరై మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ సమగ్రత, ఐక్యత, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. తిరంగా ర్యాలీ ద్వారా దేశభక్తి, జాతీయ ఐక్యత మరియు 'దేశం ముందు -- పార్టీ తరువాత' అనే స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాలను చేతబూని దేశభక్తి నినాదాలు చేస్తూ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, స్వాతంత్ర్యం అనేది ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమని, వారి త్యాగాలను నేటి యువత ఎప్పటికీ మరువకూడదని అన్నారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం మరియు జాతీయ సమైక్యత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా, పట్టణ నాయకులు, ముఖ్య నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, యువకులు మరియు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని తిరంగా ర్యాలీని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కే వి ఎల్ ఎన్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విద్య సాగర్ రెడ్డి శివరాజ్ యాదవ్ రాష్ట్ర నాయకులు సురేష్ గౌడ్ ఉడుగుల రమేష్ ఎంఎంఎ జిల్లా అధ్యక్షులు హరీష్ యాదవ్‌మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు జీవనజ్యోతి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి అంజిరెడ్డి జిల్లా నాయకులు వారణాసి పవన్ శర్మ దేవరయ ఎల్లయ్య జే ఆర్ వీ ఎన్ రెడ్డి పట్టణ నాయకులు పెద్దోడు జగదీష్ దూసర శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## వెంకయ్య పూటకో రాజకీయ పార్టీ మారేదే నీ రాజకీయ పరిజ్ఞానమా

### పి ఏ సి ఎస్ చైర్మన్ తుమ్మల పల్లి జితేందర్ రెడ్డి గురించి మాట్లాడే ముందు

### మీ అర్హత ఏంటీ తెలుసుకో ఉత్తరాసిపల్లి పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్ట శివ



లోకల్ గైడ్ న్యూస్ 13 కొందుర్గ్. నూతన వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ తుమ్మల పల్లి జితేందర్ రెడ్డి పై విమర్శలు వెంటనే మానుకోవాలని ఉత్తరాసి పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు పొట్ట శివ ప్రతి విమర్శలు చేశారు మీరు నిజమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అయితే వెళ్లి నియోజకవర్గ శాసనసభ్యులు గారితో చర్చించండి అంతేకానీ సోషల్ మీడియాలో గుర్తింపు కోసం అడ్డగోలు విమర్శలు చేయడం మానండి ప్రతిపక్షాలు కూడా శాసనసభ్యుని నిర్ణయాన్ని స్వాగతిస్తుంటే సొంత పార్టీ కార్యకర్త అయ్యుండి మీకు వచ్చిన ఇబ్బంది ఏంటో గతంలో కూడా ఎంపీటీసీ ఎన్నికల టికెట్ విషయంలో దళితుల మధ్య తేడా చూపిన వ్యక్తివి నీవు దళితుల గురించి మాట్లాడతావా కాంగ్రెస్ పార్టీపై విమర్శలు మాని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తే బాగుంటుంది జనరల్ స్థానంలో బలహీన వర్గాల నుండి వచ్చిన ఎమ్మెల్యే గారి నిర్ణయం పట్ల మీ తీరు మంచిది కాదు కాంగ్రెస్ పార్టీకి కొత్త బిచ్చగాడు ఎవరో మండల ప్రజలకు తెలుస్తూనే ఉంది ఒకసారి చార్జ్ తీసుకున్న తర్వాత ప్రమాణ స్వీకారం చేయకపోయినా పని చేయాల్సిన బాధ్యత ఉంటుంది ఆ మాత్రం పరిజ్ఞానం లేకుండా ప్రతి ఒక్కరిని రాజకీయ పరిజ్ఞానం లేదనడం నీకు ఎంతవరకు పరిజ్ఞానంఉందో తెలుస్తుది నీ అని ఆయన మీరేపురం వెంకటయ్య పై ప్రతి విమర్శ చేశారు..

## అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి.

- ఎప్పటికప్పుడు గ్రామాలను సందర్శించి సమస్యలను పరిష్కరించాలి.
- మండల స్థాయి సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.




లోకల్ గైడ్/ తాండూర్: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆదేశించారు. గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన "మండల స్థాయి సమీక్ష సమావేశంలో" జిల్లా కలెక్టర్ దీపక్ తివారితో కలిసి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గ్రామాల్లో ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను సర్పంచ్‌లు ఎప్పటికప్పుడు సందర్శించి, పాఠశాలల్లోని సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకుని, వాటిని నిర్ణీత సమయంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ, విద్య, వైద్యం తదితర మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్ ప్రసాద్, ఎంపీడీవో తిరుమల స్వామి,అధికారులు,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సాధికారతకు ప్రభుత్వం పెద్దపేట వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు13(లోకల్ గైడ్ న్యూస్)లి:హనుమకొండ,మహిళ సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుంది అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు అన్నారు. గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1 వ డివిజన్ లో మెప్మా ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మహిళలకు చీరలు పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వం అందించిన బతుకమ్మ చీరల్లో నాణ్యత లోపం ఉండడంతో ఆడపడుచులు వాటిని ఉపయోగించలేకపోయారనీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మంచి నాణ్యతతో కూడిన, ఉపయోగపడే చీరలను తయారు చేయించి మహిళలకు అందిస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ నాణ్యతతో కూడిన కానుకను అందజేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. మహిళలు అభివృద్ధి చెందితే అభివృద్ధి చెందుతుంది అన్నారు. మధ్యలో చదువు ఆఫీస్ మహిళలు ఓపెన్ టెన్త్ ద్వారా చదువు కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెప్మా టిఎంసి వెంకట్ రెడ్డి, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సదానందం, 1 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాము, 56వ డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, 55వ డివిజన్ అధ్యక్షుడు శివరాం ప్రసాద్, 66వ డివిజన్ అధ్యక్షుడు కిరణ్, సీనియర్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వేదికపై మహిళా ప్రాధాన్యత ఏది..

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటో డివిజన్లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు చీరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ వేదికపై మహిళలకు అవకాశం కల్పించకపోవడం పలు విమర్శలకు తావిస్తున్నది. ఒక్క మహిళను కూడా వేదికపై కూర్చోబెట్టకుండా మహిళా సాధికారత ఎట్లా సాధ్యం అని పలువురు మహిళలు గుసగుసలాడుకున్నారు. అధికారిక కార్యక్రమంలో అనధికార వ్యక్తులైన పార్టీ నాయకులను కూర్చోబెట్టి మహిళలకు ఒక్క సీటు కేటాయించకపోవడం పట్ల పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

## కార్మికుల మారుపేరుల పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి..



బెల్లంపల్లి (లోకల్ గైడ్)కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు మారుపేర్ల పెండింగ్ సమస్య సింగరేణి యజమాన్యం వెంటనే పరిష్కరించాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షకు టి ఎన్ టి యు సి సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆ సంఘం నాయకులు తెలిపారు. బెల్లంపల్లి పట్టణంలోని టిఎన్టియుసి కార్యాలయంలో గురువారం నిర్వహించిన అత్యవసర సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణి కార్మికులు గత 35సంవత్సరాల సర్వీసు చేసి వారి పిల్లలకు ఉద్యోగం కల్పించాలని ఆశతో ఎదురుచూసి అలిసిపోయారని,డిపెండెంట్ కార్మికుల పిల్లలు కూడా గత 12సంవత్సరాల నుండి సింగరేణి యజమాన్యం సమస్యకు పరిష్కారం చూపడడం లేదని అన్నారు. సింగరేణిలో గతంలో గెలిచిన గుర్తింపు ప్రాతినిధ్య కార్మిక సంఘాల చుట్టు,ప్రస్తుతం గెలిచిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు తాము గెలిచిన తర్వాత సమస్య పరిష్కరిస్తామని చెప్పిన కార్మిక సంఘాల,సింగరేణి యాజమాన్యం చుట్టు తిరుగుతు వారు కూడా అలసిపోయేలా యజమాన్యం చేస్తుందని,వారి ఆశలు నీరుగారకుండా తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర కార్మిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ లు తక్షణమే స్పందించి గతంలో మీరు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల పిల్లలు ఒకరిద్దరు కూడా చనిపోయారని,తక్షణమే కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని వారి కుటుంబానికి అన్ని వసతులు కల్పించి వారికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు టి మణిరాం సింగ్,గద్దెల నారాయణ,జీవరత్నం,ఆర్ గంగాధర్ గౌడ్,మల్లయ్య,ఎస్ఎస్ పాండే,ఎ కుమార్,ఎండి అజ్గర్ పాషా,కె వెంకటేశం,పి యాదగిరి,పూల్లురి భూషణ్,మాసాడి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\